ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురు వారం, జూలై 30, 2009
తొమ్మిదవ సమావేశము, సంపుటము IV, నంబరు 5
విరోధినామ సంవత్సర శ్రావణ శు. 9.

**THURSDAY, THE 30th JULY, 2009**

**NINTH SESSION, VOLUME IV, NO.5**

**8 SRAVAN, 1931 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వి. భూపాల్‌రెడ్డి<br>శ్రీ వాసిరెడ్డి వరద రామారావు<br>డా. రాయపాటి శ్రీనివాస్<br>డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ జి.ఎల్. నరసింహారావు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **మార్షల్** | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## **గురు వారం, జూలై 30, 2009**

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము ః
విషయము : వాయిదా తీర్మానము అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు ః

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు ః

4. అర్జీల సమర్పణ ః

5. అనధికార తీర్మానం ః
విషయము : ప్రత్యామ్నాయ పంటలకోసం విత్త నాలు, ఎరువుల ఉచిత పంపిణీ గురించి.

6. 2009-2010 సంవత్సరము వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్ ) పై సాధారణ చర్చ (కొనసాగింపు) ః


*****

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2009, జూలై 30వ తేదీ, గురు వారము**

**తొమ్మిదవ సమావేశపు ఐదవరోజు**

**(సభ ఉదయం గం.10.00 లకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ ఛైర్మన్ ఉన్నారు.)**

## సభాకార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

మిస్టర్ ఛైర్మన్ : క్వశ్చన్ నంబరు.....

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : అధ్యక్షా, మాదొక అడ్జర్న్‌మెంట్ మోషన్ ఉంది...

మిస్టర్ ఛైర్మన్ : షరా మామూలు. The Adjournment Motion given notice of by Sri Dadi Veerabhadra Rao Garu and others regarding the loss sustained by the farmers due to adverse seasonal conditions and steps to be taken for raising alternative crops to mitigate the drought situation in the state has been disallowed.

The Adjournment Motion given notice of by Sri Puvvada Nageswara Rao Garu and others regarding the price rise of essential commodities in the state has been disallowed.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, రాష్ట్రంలో వర్షాభావం చాలా ఎక్కువగా ఉంది. పడవలసిన వర్షపాతంలో 36శాతం తక్కువగా ఈ సంవత్సరం వర్షాలు పడ్డాయి. భూగర్భ జలాలు ఇంకిపోయే పరిస్థితులేర్పడ్డాయి. వేసిన పంటలకు దిక్కు లేని పరిస్థితులేర్పడ్డాయి. రైతులు అయోమయ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే రైతులు ప్రయివేట్ మనీ లెండర్స్ దగ్గర నుండి నూటికి మూడు నుండి ఆరు రూపాయల చొప్పున వడ్డీకి అప్పులు తెచ్చుకున్నారు. గవర్నమెంట్ తరఫున రుణాల మాఫీ చేసినా, ప్రయివేట్ మనీ లెండర్స్ దగ్గర నుండి తెచ్చిన అప్పుల్ని తీర్చలేక రైతులు ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు. పశువులకు గ్రాసం లేదు, మేత లేదు. ఆఖరుకు పశువులకు తాగేందుకు నీళ్లు కూడా దొరకని పరిస్థితి ఉంది. కాబట్టి రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసే విధంగా ఏదైనా విధానాన్ని తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందా? దాని గురించి ఏమైనా ఆలోచన చేస్తున్నారా? ఎమర్జెన్సీగా దీని మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవలసి ఉంది. ముఖ్యమంత్రిగారు కూడా హౌజ్‌లో ఉన్నారు. రైతులకు ఏదైనా రిలీఫ్ మెజర్స్ ప్రకటించి, కరవు రక్కసి నుండి రైతల్ని రక్షించేందుకు ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించే విధంగా విధాన ప్రకటన చేయవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు తినడానికి తిండి కూడా లేక , ఆహార కొరత ఏర్పడి, ఆహార భద్రత కరవయ్యే పరిస్థితి రాష్ట్రంలో నెలకొని ఉంది.

MR. CHAIRMAN: I have received your short notice question and admitted it. I think that it may come up for discussion tomorrow or Monday. We will take it up for discussion and discuss threadbare.

శ్రీ దాడి వీరభద్రరావు : ఓ.కే. థ్యాంక్యూ యు. కాని దీని మీద ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పితే బాగుంటుంది. ఒక స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది.

MR. CHAIRMAN: Now, leave it here. I have allowed discussion on this subject.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లి) : అధ్యక్షా, కృష్ణా, గోదావరి నదుల మీద ఎగువ రాష్ట్రాలు అనాథరైజ్డ్‌గా బాబ్లీ ప్రాజక్టు వంటి ప్రాజక్టులు కట్టడం వల్ల దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు నీళ్లు రాకుండా పోతున్నాయి. దాని వల్ల మన రాష్ట్రంలోని కృష్ణా, గోదావరి నదుల కింద ఉన్న ఆయకట్టు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం పొంచి ఉంది. కాబట్టి అట్టి అనాథరైజ్డ్ నీటిపారుదల ప్రాజక్టుల నిర్మాణాన్ని ఆపించేందుకు అందరం నడుం కట్టవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో మా ఆవేదన వ్యక్తం చేస్తూ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం. సరే మీ ప్రొసీజర్ ఏదో మీకు ఉంటుంది.

MR. CHAIRMAN: I remember that the Business Advisory Committee has decided to take it up for discussion in the first week of August, 2009. I will allow you when the subject comes up for discussion.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు

## పాలేరు నది నుండి ఇసుకను తీయుట

ప్రశ్న నంబరు 31 (2616)

సర్వశ్రీ దాచూరి రామిరెడ్డి, విటపు బాలసుబ్రమణ్యం, కె.ఎస్. లక్ష్మణరావు;

గౌ.గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(అ) పాలేరు నది నుండి తీసిన ఇసుక పరిమాణం ఎంత;
(ఆ) 2008-09 సంవత్సరంలో వసూలు చేసిన సీనరేజ్ సెస్ మొత్తం ఎంత;
(ఇ) సెస్ వాటా మొత్తాన్ని జిల్లా పరిషత్తు, గ్రామ పంచాయితీలకు బదిలీ చేయడం జరిగిందా?

గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీ బి. శ్రీనివాస రెడ్డి):

(అ) 33,600 ఘనపు మీటర్ల ఇసుక ప్రకాశం జిల్లాలోని పాలేరు నుండి 2008-09 సంవత్సరంలో తీయడమయింది.
(ఆ) రూ. 19,50,000.
(ఇ) అవునండి. ఈ సొమ్ము జిల్లా పరిషత్ పద్దుకు జమ చేయడమైనది.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో పాలేరు నది చాలా కీలకమైనది. దాని మీద పాలేరు-బిట్రగుంట అనే ప్రాజక్టును 1960 సంవత్సరంలో కట్టారు. అది ఇప్పుడు పూర్తిగా మేట వేసింది. అదంతా ఇసుకతో నిండి ఉంది. ఆ ఇసుక కాకుండా వేరే పాయింట్‌లో ఇసుక తీయడానికి

ఎందుకు అనుమతి ఇచ్చారు? ఆ ఇసుక తీసినందు వల్ల గ్రౌండ్ వాటర్ పడిపోయి, రక్షిత మంచి నీటి పథకాలు దెబ్బతినే విషయం వాస్తవమేనా? ఇప్పుడైనా సరే, అక్కడ నుండి ఆ ఇసుక తీయకుండా, కేవలం పోలేరు--బిట్రగుంట ప్రాజక్టు కింద మేట వేసిన ఇసుకను మాత్రమే తీయడానికి ప్రభుత్వం అంగీకరిస్తుందా?

శ్రీ బి. శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన ప్రకారం, ఏదైతే ఇసుక ఇప్పుడు తీస్తున్నారో, దానికి గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్ నుండి పర్మిషన్ తీసుకున్నందు వల్ల అక్కడ నుండి ఇసుక తీసుకున్నారు. సభ్యులు చెప్పిన రీచ్‌కు ఈ సంవత్సరం సంబంధిత బిడ్డర్ ఇంకా డబ్బులు కట్టలేదు. ప్రస్తుతానికి ఆపడమయింది. సభ్యులు చెప్పిన ఆ రీచ్‌కు గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్ పర్మిషన్ ఇస్తే, దాన్ని పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : అధ్యక్షా, మీకు తెలుసు మన రాష్ట్రంలో చాలా చోట్ల అక్రమంగా ఇసుక త్రవ్వకాలు జరుగుతున్నాయి. దాన్ని నియంత్రించేందుకు సరిపోయే అధికారులు మైనింగ్ డిపార్టుమెంట్‌లో ఉన్నారా? గతంలో ఇదే హౌజ్‌లో మేము చెప్పాము మీరు అడిషనల్ స్టాఫ్‌ను రిక్రూట్ చేసుకొమని. అప్పుడు ఫైనాన్స్ డిపార్టుమెంట్‌కు ప్రపోజల్ పంపించామన్నారు. మరి పోస్టులు శాంక్షన్ అయ్యాయా? అక్రమ త్రవ్వకాలు జరగకుండా ఇప్పుడు ఉన్న సిబ్బందితో చూడగల్గుతున్నారా? గతంలో ఈ సబ్జెక్టు పంచాయితీరాజ్ శాఖ పరిధిలో ఉండేది. ఇప్పుడు మైన్స్ డిపార్టుమెంట్‌కు ఇచ్చారు. దాని వల్ల ఇల్లీగల్ మైనింగ్ అనేది ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ కాదు. ఇల్లీగల్ మైనింగ్‌ను అడ్డుకునే శక్తి ఆ డిపార్టుమెంట్‌కు లేదు. కాబట్టి మీరు ఎప్పటిలోగా కొత్త పోస్టుల్ని క్రియేట్ చేసుకుంటారు, వాటిని ఎప్పటిలోగా భర్తీ చేసుకుంటారో తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, మా డిపార్టుమెంట్‌లో సరిపడ అధికారులున్నారు. కొత్త వారిని కూడా రిక్రూట్ చేయడం జరిగింది. విజిలెన్స్ వాళ్లను కూడా కొంత మందిని పెట్టడమయింది. 300 మంది అదనపు స్టాఫ్‌ను కూడా డిపార్టుమెంట్‌కు ఇవ్వడమయింది. ఇల్లీగల్ మైనింగ్‌కు సంబంధించి ఈ సంవత్సరం దాదాపు రూ.5 కోట్ల మేరకు పెనాల్టీ విధించడమయింది. అయితే ఎక్కడెక్కడ ఇల్లీగల్ మైనింగ్ జరుగుతున్నదో గౌ.సభ్యులు స్పెసిఫిక్‌గా మా దృష్టికి తీసుకుని వచ్చినట్లయితే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

## తూర్పు గోదావరి జిల్లాలో మురుగు కాలువల అభివృద్ధి

ప్రశ్న నంబరు 32 (2590)

శ్రీ గిడుగు రుద్రరాజు, శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్;

గౌ. భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(అ) తూర్పు గోదావరి జిల్లాలో భారీ, చిన్న తరహా డ్రెయిన్లను అభివృద్ధి పరిచే ప్రతిపాదన ఏదైనా ఉందా;
(ఆ) అయితే, ప్రస్తుత సంవత్సరంలో డ్రెయిన్ల అభివృద్ధికి ఎంత మొత్తం మంజూరు చేశారు;
(ఇ) త్రవ్వడానికి, హైపోమైకేమియాను తొలగించడానికి గుర్తించిన డ్రెయిన్ల సంఖ్య ఎంత;
(ఈ)ఇందుకు చేసిన వ్యయంతోపాటు పూర్తయిన పనుల సంఖ్య ఎంత;

(ఉ) మిగతా పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):

(అ) అవునండీ. గోదావరి డెల్టా డ్రయినేజ్ వ్యవస్థ ఆధునీకరణ క్రింద తూర్పు గోదావరి జిల్లాలోని అన్ని భారీ, మధ్య తరహా, చిన్న తరహా డ్రెయిన్లను అభివృద్ధి పరచాలని ప్రతిపాదించడమయింది.
(ఆ) ప్రస్తుత సంవత్సరంలో ఆధునీకరణ కింద వాటి అభివృద్ధి కోసం రూ. 150.00 కోట్లను మంజూరు చేయడమయింది.
(ఇ)ఓ అండ్ ఎం తూర్పు గోదావరి జిల్లాలో ఆధునీకరణ క్రింద త్రవ్వకం పనులు చేపట్టడానికి రూ. 527.35 కోట్ల అంచనా వ్యయంతో 323 డ్రెయిన్లను గుర్తించడమయింది. కలుపు, పూడిక తొలగింపు కోసం కేటగిరి(ఎ)కింద రూ. 328.841 లక్షల మొత్తం వ్యయం కాగల 310 పనులను గుర్తించడమైనది. కేటగిరి (బి) కింద రూ. 99.27 లక్షల వ్యయం కాగల 31 పనులను గుర్తించడమయింది.
(ఈ) ఓ అండ్ ఎమ్. పనులు జరుగుతున్నాయి. అనేకమార్లు టెండర్లను పిలిచినప్పటికీ స్పందన లేనందున డ్రెయిన్ల ఆధునీకరణ క్రింద గుర్తించిన పనులను ఇంకా ప్రారంభించలేదు.
(ఉ) అన్ని ఓఅండ్ఎమ్ పనులను 7/2009 నాటికి పూర్తి చేయాలని యోచించడమైనది. ఆధునీకరణ పనులను 7/2013 నాటికి పూర్తి చేయాలని యోచించడమైనది.

శ్రీ గిడుగు రుద్రరాజు (తూర్పుగోదావరి) : అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో అంటే గోదావరి డెల్టా కింద సుమారు రెండు వేల కి.మీ. మేరకు పంట కాలువలు ఉన్నాయి. వీటి మీద సుమారు 60 నుండి 65 వరకు లాకులు కాని, అక్విడక్ట్సు కాని ఉన్నాయి. రైతాంగానికి పంట కాలువలు ఎంత ముఖ్యమో, డ్రైయిన్స్ కూడా అంతే ప్రాధాన్యత సంతరించుకున్నాయి. వరదలు, తుఫాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినపుడు, పంట కాలువల మీద ఉన్న లాకులు, అక్విడక్ట్సు యొక్క సిస్టమ్స్ సరిగా సకాలంలో పనిచేయకపోవడం వల్ల బ్యాక్‌వాటర్ అంతా తిరిగి డ్రెయిన్స్ ద్వారా వచ్చి గ్రామాల్లోకి ప్రవేశించి, పంట కాలువలకు నష్టం జరుగుతోంది.

ఉ. 10.10

గౌరవ మంత్రిగారిని మీద్వారా అడిగేది, టెండర్లు పిలిచామని అన్నారు. సిబ్బంది కూడా లేదని అన్నారు. ఈ టెండర్లు ఎప్పటివరకు ఫైనలైజ్ చేస్తారు, ఎప్పటివరకు పనులు చేపడతారు? 2008లో సంభవించిన వర్షాల వలన చాలాపంట నష్టం జరిగింది. వచ్చే సంవత్సరంలో ఇటువంటి సంఘటన జరిగి, పంటనష్టం, ఆస్థినష్టం రైతాంగానికి తిరిగి జరిగే పరిస్థితి ఉంటుంది కాబట్టి దీనిని నివారించడానికి టెండర్లను వెంటనే ఫైనలైజ్ చేయాలి, ప్యాకేజెస్ ఫైనలైజ్ చేయాలి అన్నారు. ఎప్పటివరకు వీటిని ఫైనలైజ్ చేస్తారు? ఈనెలాఖరు వరకు అవుతుందని చెప్పారు. మరల పైన చెప్పిన సమాధానంలో టెండర్లు ఫైనలైజ్ కాలేదని చెప్పారు. దీనిపై మంత్రిగారు చొరవ తీసుకుని డిపార్ట్‌మెంట్‌ను యాక్టివ్ చేసి టెండర్లు ఫైనలైజ్ చేసి ప్రజలకు మేలైన సౌకర్యం కలిగించాలని కోరుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లి) : అధ్యక్షా, ఇది ఆగస్టు నెల వరదల సమయం. ఈ లోపల డ్రయిన్లు బాగుచేసుకుంటే వరదనీటివలన మురుగుకాలువల నీళ్లు బయటకు వెళ్లి పొలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం తప్పుతుంది. చెన్నారెడ్డిగారి కాలంలో 1989-1990 లో సిఇఆర్ఆర్ ద్వారా చేసిన డ్రయిన్ పనులు తప్ప

వేరేలేవు. దశాబ్దకాలం నిర్లక్ష్యానికి గురై తిరిగి మన ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత మోడరనైజేషన్ గురించి ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని టైమ్ బౌండ్‌గా చేయకపోతే ఆగస్టులో వరదలు, అక్టోబరు, నవంబరు నెలల్లో తుఫానులు వచ్చే హిస్టరీ ఉంది కాబట్టి ఈ రెండు ప్రమాదాలు పొంచి ఉన్నందున మంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప (తూర్పుగోదావరి) : అధ్యక్షా, ఇటీవల వాటర్ సమస్య వచ్చినపుడు డ్రయిన్లకు క్రాస్ బండ్స్ వేశారు. వాటిని ఎప్పటిరకు తొలగిస్తారు? రేపు వరదలు వస్తే వాటర్ పైకివచ్చే పరిస్థితి ఉంది కనుక వెంటనే బండ్స్ తొలగించాలని కోరుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, టెండర్లు రాకపోతే నామినేషన్ ద్వారా పనులు పూర్తిచేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవసభ్యులు రుద్రరాజుగారు మాట్లాడుతూ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎక్విడక్ట్‌లు చాలాకాలం నుండి శిధిలావస్థలో ఉన్నాయని చెప్పారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పెద్దఎత్తున ఆధునీకరణ చేసే కార్యక్రమం దాదాపు మూడు వేల కోట్ల పై చిలుకు వ్యయంతో ప్రారంభించింది. దురదృష్టం ఏమిటంటే, ఈ ప్రాజెక్టుల ద్వారా ఈ జిల్లాలో కార్యక్రమం ప్రారంభించిన తరువాత మొదట మార్చి 2008న 5 డ్రయినేజ్ సెక్టారులకు సంబంధించి టెండర్లు పిలిస్తే ఒక్కదానికి రెస్పాన్స్ రాలేదు. వాటిని చిన్నవిగా విభజించి 14 ప్యాకేజ్‌లు చేసి జూలై 2008న పిలిస్తే ఈ చిన్నవాటికి కూడా రెస్పాన్స్ రాలేదు. ఇప్పుడు దీనిని మరొకసారి టెండర్లు పిలవాలి. ఆధునికీకరణలో భాగంగా చేపట్టిన కార్యక్రమం. దానికి అత్యవసరంగా మరమ్మతుల దృష్ట్యా ఇప్పుడు మొదటి చెప్పినట్లుగా రూ. 328 లక్షలు క్యాటగరీ ఏలోను, రూ. 99 లక్షలు అత్యవసర పనుల నిమిత్తం, ప్రమాదం లేకుండా వెసులుబాటు కలిగించే విధంగా ఈ సంవత్సరం చేపట్టాము రేపటితో ఐపోవాలని నిర్ణయించాము. దీనిపై వివరాలు సభ్యులకు అందజేస్తాను. అత్యవసర పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేవిధంగా ప్రభుత్వం ప్రతి సంవత్సరం చేస్తుంది. అది ఆధునీకరణలో భాగం కాదు. ఒకవైపు పనులు జూలై వరకు చేస్తామని అన్నారు, పనులు ఇంతవరకు చేపట్టలేదుఅన్నారు. There are two categories; one is modernization and the other one is emergency repairs, which we do every year. అందులో భాగంగా 2004-05 లో సుమారు రూ. 5 కోట్లు గోదావరి డెల్టాకు ఖర్చుచేశాము. 2005 06 లో రూ.2 కోట్ల 24 లక్షలు, 2006-07 లో రూ. 5 కోట్ల 29 లక్షలు................ 2007-08లో రూ.15 కోట్లు, 1008-09 లో దాదాపు రూ.11 కోట్లు ఖర్చు చేయగా ఆ మేరకు ఈ అత్యవసర మరమ్మతులకు ఖర్చుచేశాము. ఈ సంవత్సరం పనులు జరుగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా దుర్గేష్ ప్రసాద్‌గారు అత్యవసర పనులు ప్రారంభం చేయలేదని అన్నారు. నామినేషన్ అన్నారు. ప్రారంభించిన టెండర్ల ప్రక్రియ పూర్తయిన తరువాత ప్రభుత్వం ఈ విషయం ఆలోచిస్తుంది. చినరాజప్పగారు గోదావరి డెల్టాలో క్రాస్‌బండ్స్ తొలగించాలని అన్నారు. దానికి ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. వాటిని రిమూవ్ చేసేవిధంగా చర్యలు తీసుకుని వారికి తెలియజేస్తాను.

## విశ్వ విద్యాలయాల పాలక మండళ్లలో ఎం.ఎల్.సిలు

ప్రశ్న నెం. 33 (2470)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి;

గౌరవనీయులైన ఉన్నత విదన్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రభుత్వం గత అయిదు సంవత్సరాలలో అనేక విశ్వ విద్యాలయాలను ఏర్పాటుచేసిన విషయం వాస్తవమా;
ఆ) ప్రతి జిల్లాలో ఒక విశ్వవిద్యాలయం వుండేలా మరికొన్ని విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న విషయం కూడా వాస్తవమేనా;
ఇ) విశ్వవిద్యాలయాలు సమర్థవంతంగా పనిచేసేందుకోసం కార్యనిర్వాహక మండలిలో శాసనపరిషత్తు సభ్యులను చేర్చాలనే ప్రతిపాదన ఏదైనా వుందా?

ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ డి. శ్రీధరబాబు):

అ) అవునండీ. విద్యాయజ్ఞం కార్యక్రమంలో భాగంగా 18 విశ్వవిద్యాలయాలు ఏర్పాటుచేయడమయింది.
ఆ) అవునండీ.
ఇ) లేదండీ.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూరు, కర్నూలు) : అధ్యక్షా, ప్రభుత్వం తీసుకున్న చర్యను నేను సమర్థిస్తున్నాను. కానీ మేము ఏదయితే కావాలని అనుకున్నామో దానికి లేదండీ అని గౌరవమంత్రిగారు చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే వున్నారు టీచరు ఎంఎల్సిలు రెండు, మూడు, నాలుగు జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ నేపధ్యంలో ఆ జిల్లాలకు చెందిన మండలి సభ్యులలో మంచి విద్యావేత్తలను వేశారని మాకు తెలిసింది. ఇందులో ఎంఎల్సిలను తప్పకుండా జిల్లా మండలిలో సభ్యులుగా తీసుకునేవిధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలి. అలాంటి ఆలోచన లేనపుడు కనీసం జిల్లాకు మండల సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా పిలిచే అవకాశం ప్రభుత్వం ఆలోచన చేయాలని మా ఉద్దేశ్యం. ఆ విధంగా జరగనందున ఖచ్చితంగా మండలి సభ్యులలో చాలామంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిని ఆలోచన చేసి ఎక్కడయితే కాన్సెంట్ ఇచ్చిన జిల్లాల్లో ఉన్న యూనివర్సిటీలలో మమ్ములను సభ్యులుగా తీసుకునేదానికి ప్రభుత్వం ఆలోచనచేస్తుందా అని మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, మేము అడుగుతున్న ఈ సౌకర్యం కొత్తది కాదు. 1983 నుండి ఇది అన్ని యూనివర్సిటీలలో ఉండేది. మధ్యలో ఎందుకో తొలగించారు. ఇది చాలా కీలకమైనది, ఎకడమిక్ సమస్యలతో పాటు, పరిపాలనా సంబంధమైన సమస్యలు కూడా చర్చించడానికి దీనిద్వారా అవకాశం ఉంటుంది. అందుకని సుబ్బారెడ్డిగారు చేసిన ప్రతిపాదనను బలపరుస్తున్నాను. మంత్రిగారు దీనిని పాజిటివ్‌గా తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారు ఇక్కడే వున్నారు కాబట్టి రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో దీనిని అమలుజరపాలని కోరుతున్నాను.

SRI TIRUMALA SRINIVASULU (KURNOOL) : While the Universities Bill was being passed, I had requested that there should be some representation from the MLCs / MLAs., in the Executive Council of the University. It was noted down by the then Minister for Higher Education. I had even said in which portion it has to be added. The then Minister for Higher Education had agreed to it. I do not know whether it was included in the Bill or not. I am not aware of it. Now, I want to bring it to the notice of the House that there was an assurance given by the Hon'ble Minister that he would include it in the Bill.

MR. CHAIRMAN: I hope that the Minister will respond to you.

ఉ.10.20

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ పి. సుధాకర రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : సర్, మాకు నిన్ననే ట్రైనింగ్ ఇచ్చారు. తమరి అటెన్షన్ డ్రా చేయాలంటే లేచి నిలుచోమని చెప్పారు.

(సభలో నవ్వులు)

శ్రీ దాడి వీరభద్రరావు : అదే మాట వారు చెప్పి వుంటే, అది కరెక్ట్ కాదు. చెయిర్ అటెన్షన్ డ్రా చేయడానికి చేతులు ఎత్తాలే తప్ప లేచి నిలుచోకూడదు.

శ్రీ పి. సుధాకర రెడ్డి : మేము అడిగిన తరువాత మంత్రి గారు సమాధానం ఇస్తే బాగుంటుంది.

(తిరిగి అంతరాయం)

మేము మా వాదనను సమర్ధవంతంగా వినిపిస్తేనే మంత్రి గారి సమాధానం సంతృప్తికరంగా వుంటుంది.

SRI D. SRIDHAR BABU: I have clarified the stand of the Government. గౌరవ శాసన మండలి సభ్యులందరూ కూడా చాలా మేధా శక్తి కలిగిన వారు, పెద్దల సభలో వున్న వారు, సీనియర్ సభ్యులు. వారు ఇచ్చే ప్రతి సలహా సూచన కూడా ప్రభుత్వాన్ని ప్రభావితం చేసే విధంగా వుంటుంది. అయితే మొట్టమొదటగా గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన కార్యక్రమాలలో, విశ్వవిద్యాలయాల విషయంలో మెదక్‌లో కాని, ఖమ్మంలో కాని, ఆదిలాబాదు, వెస్ట్ గోదావరి, విజయనగరం, ప్రకాశం జిల్లాల్లోకాని కూడా విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసే క్రమంలో ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

ఈ రోజు గౌరవ శాసన మండలి సభ్యులు చెప్పిన సలహాలను, అంశాలను పరిలించడం జరుగుతుంది. అంతకు ముందున్న గౌరవ మంత్రి గారు కూడా ఈ ప్రస్తావనను తీసుకొచ్చినపుడు, స్పెషల్ ఇన్‌వైటీలుగా తీసుకోవచ్చా లేదా అనే అంశాన్ని వైస్ ఛాన్సలర్ల మీటింగ్‌లోను, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన అనేక మీటింగులలో చర్చించడం జరిగింది.

ప్రత్యేకించి ఇప్పుడు వున్న పరిస్థితులనుబట్టి, యూనివర్సిటీలకు సంబంధించిన ఏవైనా గైడ్‌లైన్స్, రూల్స్, రెగ్యులేషన్లు, మార్పు చేయాలంటే అందుకు స్పెసిఫిక్ అమెండ్‌మెంట్స్ అవసరమవుతాయి. ఈ చట్ట పరిధిలో వున్న ప్రతి అంశాన్నీ పరిశీలన చేయడానికి అనేక సందర్భాలలో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్ ఈ విషయాన్ని గురించి చర్చించడం జరిగింది.

మనకందరికీ తెలుసు, ఈ సభలో వున్న సభ్యులందరూ కూడా ఎమినెంట్ పర్సన్స్. ఎమినెంట్ పర్సన్స్ విభాగంలో మీకు కూడా అవకాశం వుంటుంది. అదే విధంగా శాసన సభ సభ్యులకు, కూడా తప్పకుండా అవకాశం వుంటుంది. ఎమినెంట్ పర్సన్స్ విభాగంలో ఉభయ సభ సభ్యులనూ వుంచడం జరుగుతుంది. Eminent persons from the industry, agriculture, trade, commerce and eduction. పబ్లిక్ లైఫ్ విషయంలో కూడా శాసన సభ సభ్యులు, శాసన మండలి సభ్యులు ఇందులో వచ్చే అవకాశం వుంటుంది. లీగల్ ప్రొఫెషన్ అండ్ సోషల్ వర్క్ క్రింద వుంటుంది. ప్రత్యేకించి ఈ అవకాశం వున్న తరుణంలో కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ది కమిటీ ఈ విధంగా వుంటుంది. వి.సి. కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. మీరు చెప్పిన ప్రతి విషయాన్ని విశ్వవిద్యాలయానికి సంబంధించిన ప్రధానమైన మీటింగ్స్‌లో కూడా చర్చించి ఎగ్జామిన్ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ పి. సుధాకర రెడ్డి : మంత్రి గారుచెప్పిన సమాధానంతో మేము సంతృప్తి చెందలేదు. మా అభిప్రాయం చెప్పేందుకు మాకు ఒక అవకాశం ఇవ్వండి.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : సర్, మా ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించి, ఒక్క విషయం చెబుతాను.

మిస్టర్ చైర్మన్ : చాలా ప్రశ్నలు వున్నాయి, దయచేసి కూర్చోండి నాగేశ్వర్ గారూ. The decision cannot be taken here. The Minister has said that he will examine it. పరిశీలిస్తామని అన్నారు. So there is wider scope for you. I am going to the next question.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి (గుంటూరు) : సర్, ఒక రిక్వస్ట్ ...

మిస్టర్ చైర్మన్ : ఇందులో రిక్వస్ట్ ఏముంది? మినిస్టర్ గారు మాట్లాడతానని అన్నారు కదా.

డా. కె. నాగేశ్వర్ : మంత్రి గారు చెప్పిన దాంట్లో ఒక చిన్న పొరపాటు వుంది. నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ చైర్మన్ : పరిశీలిస్తామని అన్నారు కదా. మంత్రి గారు ఆ మాట చెప్పిన తరువాత కూడా ఏమిటి? Do you want the file to be called for and signed here in this House?

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాదు, ఆదిలాబాదు, కరీంనగర్) : పరిశీలించడం ఆన్సర్ అవుతుందా?

మిస్టర్ చైర్మన్ ః లేకపోతే ఫైల్ తెప్పించి వ్రాయించమంటారా?

శ్రీ బి. మోహన్ రెడ్డి ః పెద్దల సభంటే ఏమిటి సర్? మమ్మల్ని చిన్న చూపు చూస్తారా?

MR. CHAIRMAN: You cannot defy the rules here. You cannot argue with the Chair like this. Please take your seat. మినిస్టర్ గారు పరిశీలిస్తామని అన్నారు, మాట్లాడతామని అన్నారు. You are wasting the time of the House. క్వశ్చన్ వేసి, అన్నీ ఇక్కడే డిసైడ్ చేయాలంటే చాలా కష్టం.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి ః యూనివర్సిటీ కౌన్సిల్ గొప్పదా లేక మన కౌన్సిల్ గొప్పదా?

మిస్టర్ చైర్మన్ ః ఏదైనా కాని, వారు పరిశీలిస్తామని అన్నారు. అన్న తరువాత కూడా ఇది పెద్దల సభా అంటే, మరి దీనినేమంటారు?

ఉ. 10.30

మంత్రిగారు చెప్పారు. వారితో మాట్లాడారు. పరిశీలిస్తామన్నారు. అందరూ మాట్లాడతామంటే నాకు అర్థం కాలేదు. Can't you restrain at this stage? I cannot function like this. Please, take your seat. ఈ విధంగా ఉంటే ఏమయినా అర్థం ఉందా? దేనినయినా అర్థం చేసుకోవాలా, లేదా? అందరూ మాట్లాడ తామంటే ఎలా? ఫైల్ తెచ్చి వ్రాస్తారా?

<u>ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు</u>

ప్రశ్న నెం ః 34 (2407)

సర్వశ్రీ తేలుకుట్ల వెంకట కృష్ణారెడ్డి, పోచింరెడ్డి సుబ్బారెడ్డి, పాటూరి సుధాకర్ రెడ్డి;

గౌ. సెకండరీ విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) ప్రయివేట్ పాఠశాలలు, విద్యా సంస్థలు ఏటేటా ఫీజులను విపరీతంగా పెంచుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసా;
ఆ) ప్రయివేట్ యాజమాన్యాలకు స్వేచ్ఛనిస్తూ ఇచ్చిన 1994లోని 1వ, 2007లోని 2వ జి.ఓ.ల ప్రకారం చర్యను తీసుకొనకపోతున్న విషయం కూడా వాస్తవమేనా;
ఇ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి, దానిపై తీసుకుంటున్న చర్య ఏమిటి?

సెకండరీ విద్యాశాఖ మంత్రి (శ్రీ డి. మాణిక్యవరప్రసాదరావు):

అ) అనేక ప్రయివేట్ పాఠశాలలు ఏటేటా ఫీజులను పెంచుతున్నాయి.
ఆ) లేదండి
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి (గుంటూరు) : నేను ఇంతకు ముందు ప్రశ్నలో తెలుగు భాషకి నవ్యతని, నూతనత్వాన్ని కలిగించిన కవి కోకిల గుర్రం జాషువా పేరున ఒక విశ్వవిద్యాలయం స్థాపించవలసిందిగా కోరాలని అనుకున్నాను. కానీ గందరగోళంలో నాకు ఛాన్స్ రాలేదు. అది పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

పాఠశాలల్లో ప్రతి సంవత్సరం అసాధారణంగా ఫీజులు పెంచకుండా ఉండే నియంత్రణ మనం ఏమయినా చేయలేమా? ప్రైవేట్ యాజమాన్యాలకు స్వేచ్ఛ ఇచ్చామంటున్నారు. వీటి మీద ఏమయినా చర్యలు తీసుకుంటు న్నారా అనేది మంత్రిగారు చెప్పాలి. ఆ స్వేచ్ఛ ఇచ్చిన దానిలో కొన్ని విషయాల్లో నిబంధనలను అతిక్రమించి చాలా పాఠశాలలు రికగ్నైజ్ అయ్యాయి. వాటి మీద ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? ఉదాహరణకి సెలెక్షన్ ప్రొసీజర్స్ ఆఫ్ టీచర్స్ చాలా వేగ్‌గా ఉంది. దాని వల్ల కొన్ని ఇబ్బందులు కలుగుతున్నాయి. అలాగే స్పేస్‌కి సంబంధించి చూస్తే, రికగ్నైజ్డ్ స్కూల్స్‌లో ఫిజికల్ కండీషన్స్ ఉన్నాయా, ఎంత మంది విద్యార్థులు ఉండాలి, లెట్రిన్స్, బాత్‌రూమ్స్, ప్లే గ్రౌండ్స్ ఎలా ఉండాలనే నిబంధనలను అతిక్రమించి పోతున్నారు. దానికి గల కారణాలు ఏమిటో మంత్రిగారు చెప్పాలి.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, ఈ రోజు పేపర్లో చూసాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఫీజుల నియంత్రణ ఇచ్చే కమిటి మీద సంతకం పెట్టినట్లు పేపర్లో రావడం జరిగింది. కమిటి రిపోర్ట్ ఏమిటి? దానిని సభ ముందు ఉంచే ఆలోచన చేయాలి. గుర్తింపులేని పాఠశాలలు ఎన్ని ఉన్నాయో విద్యా మంత్రిగారి దృష్టికి వచ్చిందా? జి.ఓ. నెం: 1, 2, 134 ప్రకారంగా వీటి మీద నియంత్రించే పర్యవేక్షణ కొరకు సరిపడ అధికారుల సంఖ్య ఉందా? ఇలా లేకపోవడం వల్ల కేవలం వసూళ్లతో ఆ పాఠశాలలు ప్రతి వీధికి, వాడకి నడుస్తున్నాయి. ఆ స్కూల్స్‌లో కూడా ఇప్పుడు నియంత్రించిన పద్ధతిలో ఫీజులు వసూలు చేస్తారా అనేది మా ప్రశ్న ప్రాంతాలవారీగా హైదరాబాదులో ఒక విధంగా ఫీజు, కడపలో ఒక విధంగా ఫీజు, సందేపల్లి మండలంలో ఒక ఫీజు ఉంటోంది. ఆ విధంగా కమిటి సూచ నలు ఇచ్చిందాఅనేది దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మనకు సబ్జక్ట్ ఉంది. అప్పుడు అలౌ చేస్తాను. రెండు రోజులు హయ్యర్ ఎడ్యుకేషన్, సెకండరీ ఎడ్యుకేషన్ మీద ఉంది. ఇప్పుడు సప్లిమెంటరీ మాత్రమే అడగండి.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : విద్యా రంగంలో ప్రైవేట్ పాఠశాలల్లో ప్రతి సంవత్సరం ఫీజులు పెరుగుతూ ఉన్నాయి. ఫీజ్ కన్నా ఎక్కువగా బిల్డింగ్ ఫండ్ పెరుగుతోంది. కమిటి వేస్తా ఉంటే, టీచర్ ఎంఎల్‌సిలు., టీచర్ సంఘాలు మొద లైన వారిని కమిటీలో వేయాలి. అలావేయలేదు. తెలిసిన వారిని వేయాలి. తెలిసిన వారిని ఒకరినీ వేయలేదు. టీచర్ ఎంఎల్‌సిలు గొడ్డుపోయారా? ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపాల్, హెడ్‌మాస్టర్‌లను వేసారు. ఇది ఏమి పద్ధతి?

మిస్టర్ ఛైర్మన్: వర్క్ లోడ్ ఎక్కువ అవుతుందనేమో

శ్రీ బి. మోహన్‌రెడ్డి: అటువంటప్పుడు కమిటిని ఎందుకు వేసారు? గుజరాత్‌లో ఒక సామెత ఉంది. బిజి నెస్‌లో నష్టం వచ్చిందంటే స్కూల్ పెట్టుకోఅన్నట్లు ఇక్కడ ఉంది. స్కూల్‌ని మంచిగా నడపాలి. ప్రతి సంవత్సరం తల్లిదండ్రులను దోచుకుంటున్నారు. కడుపులో బిడ్డ ఉన్నప్పుడే అప్లికేషన్ కోసం క్యూలో నిలబడుతున్నారు. ఈ విషయాన్ని సభాపూర్వకంగా చెప్పదలచుకున్నాను. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు సమస్యను పరిష్కారం చేయవలసిందిగా కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ : సుప్రీంకోర్ట్ జడ్జ్‌మెంట్ Ms. Mohini Vs. State of Karnataka లో చాలా స్పష్టంగా చెప్పింది. 'Education cannot be a class preserver' అని. అందువల్ల ప్రభుత్వానికి నియంత్రించే హక్కు ఉంది. Education is a fundamental right అని జడ్జ్‌మెంట్ ఉంది. రాజ్యాంగాన్ని సవరించారు. మేము అడిగే దేమంటే, సెట్ ఆఫ్ స్టాండర్డ్‌కి ఫీజ్ స్ట్రక్చర్‌కి కోరిలేషన్ ఉందా అని. ఏ ప్రమాణాలు, సదుపాయాలు కల్పిస్తున్నామో చూడాలి. ఈ రోజు స్కూల్‌లో చేరినప్పుడు, మళ్లీ 10 సంవత్సరాల తరువాత ఇష్టం వచ్చినట్లు ఫీజు పెంచుతున్నారు. అసలు ఎంత పెంచవచ్చు. దీనికి నియంత్రణ ఉందా? ఈ స్కూల్ ఫీజులకు సంబంధించి చట్టాలు, కమిటీలు ఉన్నాయి. ఎప్పుడయినా ఎక్కడయినా ఆచట్టాలు అమలు అవుతున్నాయా ప్రయత్నం చేస్తున్నాయా? నేను ఎప్పుడూ పేరెంట్‌గా చూడలేదు. ఆ కమిటీలు పని చేస్తున్నాయా?

శ్రీ పి. సుధాకర్‌రెడ్డి : జీ.ఓ.నెం.1 ప్రకారంగా ప్రైవేట్ యాజమాన్యంలో ఉండే పాఠశాలలు ఎంత ఫీజు వసూలు చేయాలనే నిబంధన ఉంది? దానికి స్పెషలైజ్డ్ ఉత్తర్వులు జారీ చేశారా? భారత రాజ్యాంగంలో పొందుపరచినట్లుగా ప్రభుత్వ పాఠశాలలలో, ప్రైమరీ పాఠశాలల్లో చేరడానికి 5 సంవత్సరాల వయస్సు ఉండాలి. మన రాష్ట్రంలో ప్రీ ప్రైమరీ, ప్లే స్కూల్స్ ఏ అధికారం ప్రకారంగా నిర్వహిస్తున్నారు? వాటికి ఫీజు ఎంత వసూలు చేస్తున్నారు? మన ప్రభుత్వం నియంత్రణ నిర్ణయించిందా? ఇక మూడవ ప్రశ్న, మొన్న వీటిని నియంత్రణ చేయడానికి ఒక కమిటి వేశారు. Neither parents nor teachers are not members. కాబట్టి ఈ ఇద్దరూ లేకుండా కమిటి ఏ విధమైన సిఫారసు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం భావించింది? ఎంఎల్‌సిలుఅని అనడం లేదు. పేరెంట్స్, టీచర్స్ సభ్యులుగా ఉండాలి. నిన్న ముఖ్యమంత్రిగారు సంతకం పెట్టిన ఫైల్‌లో పేరెంట్స్‌తో కమిటి ఉండాలని ఇచ్చారు. ఇప్పుడయినా పేరెంట్స్‌తో కమిటి వేస్తారా, లేదా?

(అంతరాయం)

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, సందర్భం వచ్చింది కాబట్టి చెబుతున్నాను. పేరెంట్స్ మేనేజ్‌మెంట్‌ని బ్రతిమిలాడి పిల్లలను పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఆ పేరెంట్స్‌తో ఉన్న కమిటి ఫీజులను నిర్ణయించమంటే మేనేజ్‌మెంట్ చెప్పినదానికి తలఊపడం తప్ప వేరే మార్గం లేదు. కాబట్టి స్కూల్స్‌ని గ్రేడ్ చేసి ఏ గ్రేడ్ స్కూల్‌లో ఎంత ఫీజు ఉండాలనేది ప్రభుత్వమే నిర్ణయించాలి. ఈ విషయం ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్యవరప్రసాదరావు: గౌరవసభ్యులు, కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నాగేశ్వర్, రామిరెడ్డిగార్ల సూచనలు తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాము. ఈ మధ్యకాలంలో గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో రెండవ సారి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తల్లిదండ్రుల నుండి, మీడియా నుండి, పత్రికల నుండి, ప్రైవేట్ యాజమాన్య స్కూల్స్ విపరీతంగా ఫీజులు పెంచుతున్నాయన్న విషయం ప్రభుత్వం దృష్టికి తేవడం జరిగింది. అందుకుగాను వెంటనే ముఖ్యమంత్రి నాయకత్వాన నిర్ణయం తీసుకున్నాము. ఒక కమిటిని నియమించాము. కొన్ని ప్రతిపాదనలు చేయడం జరిగింది.

ఉ. 10.40

కమిటీ అన్ని స్థాయిలలో అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను, తల్లిదండ్రుల అభిప్రాయాలను, స్కూలు యాజమాన్య అభిప్రాయాలను సేకరించి, ఓపెన్ హౌస్ కండక్ట్ చేసి చాలా చక్కగా రిపోర్టు తయారుచేసింది. ఆ రిపోర్టు యొక్క ఫైనల్ ఫలితాలు త్వరలో రాబోతున్నాయి. దాని మీద చట్ట పరంగా తీసుకోవాల్సిన విధానపరమైన

నిర్ణయాల గురించి కూడా చర్చిస్తున్నాం. ముఖ్యంగా నాగేశ్వర్ గారు చెప్పినట్లు సుప్రీం కోర్టు చెప్పిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. T.M.A. Pai Vs. Government of Karnataka అనే కేసులోను, Islamic Academy of Education Vs. State of Karnataka అనే కేసులోను ప్రయివేట్ యాజమాన్యంలో ఉన్న విద్యా సంస్థలు ఎలా పని చేయాలి, ఏ విధంగా ఫీజులు పెంచుకోవాలి మొదలైన విషయాల గురించి సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్‌లైన్స్‌లో నిర్దేశించడం జరిగింది. అలాగే, Modern School Vs. Union of India కేసులో కూడా సుప్రీం కోర్టు కొన్ని గైడ్‌లైన్స్‌ను ఇవ్వడం జరిగింది. ఆలాగే, ఢిల్లీ హైకోర్టు నియమించిన దుగ్గల్ కమిటి ప్రయివేట్ స్కూల్స్ యాజమాన్యం ఏ విధంగా పనిచేయాలి, ఏ విధంగా ఫీజులు వసూలు చేయాలనే అంశాల మీద కొన్ని గైడ్‌లైన్స్ ఇవ్వడం జరిగింది. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకొని ఏ విధంగా చేస్తే ప్రయివేటు స్కూల్ యాజమాన్యాలు అత్యధిక ఫీజుల వసూళ్లను నియంత్రించవచ్చనేది చర్చ జరుగుతోంది. ప్రయివేట్ స్కూలు యాజమాన్యాలు కోర్టులకు వెళ్లి ఈ పరిణామాలను నియంత్రించకుండా ఉండేందుకు ఏ విధంగా చర్యలు తీసుకోవాలనే దానిని పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళ్లుతున్నాం. గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను ముఖ్యమంత్రి గారి పరిగణనలోకి, ప్రభుత్వ పరిగణనలోకి తప్పకుండా తీసుకుంటాము. అదే విధంగా తల్లిదండ్రులు ఫీజులు చెల్లించడానికి ఏ విధంగా బాధ పడుతున్నారు, ప్రయివేట్ యాజమాన్య సంస్థలు ఇన్‌ఫ్లేషన్ రేటు చూడకుండా ఏకపక్షంగా ఏవిధంగా ఫీజులు అసాధారణంగా పెంచుతున్నారనే విషయాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం త్వరలో ఒక మంచి ఆలోచనతో ముందుకు వస్తుందని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను.

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, ఇది ప్రశ్నోత్తరాల సమయం కాబట్టి ప్రశ్నకు అనుబంధ ప్రశ్నలు వేశాము. మా ప్రశ్నలకు సమాధానం కావాలి. మేము సూచనలు ఇవ్వలేదు. మేము అడిగింది జీ.వో.ఎం.ఎస్.నం. 1 కు ఏమైనా మినహాయింపులు ఇచ్చారా? రెండవది, ప్రాథమిక పాఠశాలల కన్నా ముందు ప్రీ-ప్రైమరీ క్లాసులు పెడుతున్నారు. వాటికి ప్రభుత్వ పరంగా అనుమతి ఉన్నదా, వాటికి ఏ విధంగా ఫీజుల నియంత్రణ చట్టం ఉందనే దాని గురించి అడిగాము. వాటికి జవాబు కావాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఈ సబ్జక్ట్ మీద చర్చకు రెండు రోజులు కేటాయించాము. అందరూ ఒకేసారి అడిగితే సమాధానం చెప్పడం కూడా కష్టమౌతుంది. ప్రశ్నలు అడిగేవారికి సులభమే కాని చెప్పే వాళ్లకు చాలా కష్టం. సుబ్బారెడ్డి గారూ, సుధాకర రెడ్డి గారూ దీని మీద చర్చకు 5, 6 తేదీలు రెండు రోజులు కేటాయించాం. ఆ రోజు అన్ని విషయాల మీద మాట్లాడండి. I am not able to follow all the questions. You have loaded your supplementary with long speach. నా మాట విన్నప్పుడే సుఖం ఉంటుంది.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, జడ్జిమెంట్లన్నింటినీ కోట్ చేస్తూ మంత్రి గారు సమాధానం చెప్పారు. రిపోర్ట్ మీద ముఖ్యమంత్రి గారు కూడా సంతకం చేశారని తెలిసింది. 5, 6 వ తేదీలలో చర్చ పెడతామంటున్నారు కాబట్టి చర్చకు ముందు రిపోర్ట్ కాపీ ఇస్తే మేము కూడా దానికి కావలసిన మెటీరియల్‌ను తయారుచేసుకోవడానికి వీలవుతుంది.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు సుధాకర రెడ్డి గారు జీ.వో.ఎం.ఎస్.నెం. 1 లో ఏమైనా మినహాయింపులు ఇచ్చారా అని అడిగారు. జీ.వో.ఎం.ఎస్.నెం.1 ప్రకారమే ప్రయివేట్ పాఠశాలలకు అనుమతి ఇవ్వడం జరుగుతోంది. జీ.వో.ఎం.ఎస్.నం. 1 లో ఉన్నటువంటి ఫీజు హెచ్చింపు అంశాలను పరిగణనలోకి

తీసుకొని జీవోకు సవరణ చేయాలనే ఒక ప్రతిపాదన వచ్చింది. తప్పకుండా దానిని చేస్తామని తెలియచేస్తున్నాను. అదేవిధంగా, ప్రీ స్కూల్స్, ప్లే స్కూల్స్ గురించి పరిశీలించి తగు సమాధానం తెలియచేస్తాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : కమిటీ ఇచ్చినటువంటి రిపోర్టు కాపీ ముందుగా సభ్యులకు ఇస్తే చర్చించడానికి ఉపయోగపడుతుంది.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు కనుక మా ఆఫీసుకు వస్తే అన్ని విషయాలను వివరిస్తాను.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

MR.CHAIRMAN: Minister said that he will call for a meeting and supply the material. Let the meeting be over. Then he will decide. Mr. Nageshwar, you only raised the point for discussion. మినిస్టర్ గారు మీటింగ్ ఏర్పాటు చేసి మెటీరియల్ ఇస్తామంటున్నారు.

(Interruption)

Mr. Nageshwar, you cannot demand. You are dictating me terms. You are irritating me. That is enough. Mr. Seetharama Rao put Question No. 2935.

## రాజీవ్ యువశక్తి పథకం క్రింద రుణాల పంపిణీ

ప్రశ్న నం. 35 (2935)

శ్రీ చేరుపల్లి సీతారాములు;

గౌరవనీయులైన సమాచార, సాంకేతిక, యువజన సర్వీసుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) రాజీవ్ యువశక్తి పథకం క్రింద రుణాల పంపిణీని నిధుల కొరత మూలంగా ఈ సంవత్సరం నిలిపివేసిన విషయం వాస్తవమేనా;

ఆ) నల్గొండ జిల్లాలో రుణాల పంపిణీ కోసం నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను నిలిపివేయాలని ఉత్తర్వు జారీ చేసిన విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, ఆ రుణాలను ఎప్పటిలోగా పంపిణీ చేస్తారు?

సమాచార, సాంకేతిక, కమ్యూనికేషన్లు, యువజన సర్వీసులు శాఖ మంత్రి : (శ్రీ కోమటి రెడ్డి వెంకటరెడ్డి):

అ) లేదండి.

ఆ) లేదండి. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాల క్రింద ఏకరూప సబ్సిడీ విధానానికి సంబంధించిన మార్గదర్శకాలలో మార్పులు జరిగే అవకాశం ఉన్న దృష్ట్యా ఇంటర్వ్యూలను రీషెడ్యూలు చేయడానికి మాత్రమే సాధారణ ఆదేశాలు జారీ చేయడమయింది.

ఇ) నిర్వహణ షెడ్యూలు ప్రకారం, 2009 సెప్టెంబరు నెల నుండి రుణాలను పంపిణీ చేయాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లి) : అధ్యక్షా, మంత్రి గారి సమాధానం వాస్తవ విరుద్ధంగా ఉంది. 2008-09 సంవత్సరంలో నల్గొండ జిల్లాలో ఎన్ని రాజీవ్ యువశక్తి యూనిట్లు మంజూరయ్యాయి, ఎంత మందికి అమలు చేశారు? రెండవది, రాజీవ్ యువశక్తి ఫథకం అమలు జరపకపోవడానికి కారణాలు ఏమిటి? మూడవది, 2009-10 సంవత్సరానికి యూనిట్స్ సంఖ్య తగ్గించారు. 2008-09 వ సంవత్సరంలో 1670 ఉంటే 2009-10 సంవత్సరంలో 1282 మాత్రమే మంజూరు అయ్యాయి. ఇది వాస్తవమా కాదా? అదే విధంగా, గతంలో రాజీవ్ యువశక్తి స్కీమ్ క్రింద 30 శాతం సబ్సిడీ ఉంటే ఇప్పుడు 20 శాతానికి తగ్గించనట్లు వచ్చిన వార్తలు వాస్తవమా కాదా? తగ్గించడానికి కారణాలు ఏమిటి? 2008-09 సంవత్సరానికి రాజీవ్ యువశక్తి పథకానికి రూ.89.14 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే ఈసారి రూ.19 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే, రాజీవ్ యువశక్తి పథకాన్ని క్రమేపి తొలగించే అవకాశముందా? లేదా యధావిధిగా నిర్వహించి తగిన విధంగా యువకులకు రాజీవ్ యువశక్తి పేరుతో మంజూరు చేయడానికి అవకాశముందా? ఈ విషయాలను తమ ద్వారా మంత్రి గారిని అడుగుచున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు గారూ, ఈ విషయాలను బడ్జెట్ జనరల్ డిస్కషన్‌లో కూడా డీటెయిల్డ్‌గా చెప్పవచ్చు.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : రాజీవ్ యువశక్తి మీద ప్రభుత్వానికి ఆసక్తి తగ్గుతుందనడానికి ఉదాహరణగా బడ్జెట్‌లో 2006-07 వ సంవత్సరానికి రూ. 140 కోట్లు, 2007-08 సంవత్సరానికి రూ. 70 కోట్లు కేటాయిస్తే తరువాత సంవత్సరం అంటే 2008-09 సంవత్సరానికి రూ. 50 కోట్లు మాత్రమే కేటాయించారు. మొత్తం ఈ స్కీమ్ క్రింద ఖర్చు పెట్టింది కేవలం రూ. 12.5 కోట్లు మాత్రమే. ఇది వాస్తవమా కాదా? ప్రభుత్వానికి రాజీవ్ యువశక్తి మీద ఆసక్తి పోయిందనేది వాస్తవమా కాదా? చెప్పాల్సిందిగా మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

ఉ. 10.50

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి : అధ్యక్షా, మొట్టమొదటిసారిగా గౌరవ ముఖ్యమంత్రిగారు నవంబరు 19, 2004వ సంవత్సరంలో రాజీవ్ యువశక్తి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పథకం క్రింద ఇప్పటివరకూ రాష్ట్ర వ్యాప్తంగా 1,50,000 యూనిట్లు శాంక్షన్ చేయించడం జరిగింది. గత 5 సంవత్సరములలో చూస్తే సుమారు ఒక వెయ్యి, 51 కోట్ల 20 లక్షల రూపాయలతో యువకులందరికీ ఉపాధి కల్పనలో అవకాశం కల్పించడం జరిగింది. నల్గొండ జిల్లాకు సంబంధించి గౌరవ సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు అడిగినట్లు ఇప్పటివరకూ దాదాపు 41 కోట్ల 46 లక్షల రూపాయలతో 6,926మంది లబ్ధిదారులకు ఈ పథకం క్రింద ఉపాధి కల్పించడం జరిగింది. రాజీవ్ యువ శక్తి పథకంతోబాటు 2004వ సంవత్సరంలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంని కూడా చేపట్టి దాదాపు 27కోట్ల 91 లక్షల రూపాయలతో 1,71,000 మంది యువకులకు శిక్షణ ఇప్పించారు. అందులో 90 వేలమందికి గాను, గత నాలుగు సంవత్సరములలో సుమారుగా 70,000 మందికి ఉపాధి కల్పించడం జరిగింది. గౌరవ సభ్యులు

అడిగినట్లు దీనికి సంబంధించిన సబ్సిడీ విధానం మొట్టమొదట నిర్ణయించినప్పుడే 20 శాతం ఉంది. 10 శాతం కాంట్రిబ్యూషనరీ షేర్, 70 శాతం బ్యాంకుల షేరు. గౌరవ సభ్యులు అన్నట్లు 30 శాతం షేర్ ఎప్పుడూ లేదు. గైడ్‌లైన్స్ ప్రకారం 20 శాతం షేరే ఉంది. ఇప్పటికీ దానినే అమలు చేస్తున్నాం. ముందు ముందు అన్ని ప్రభుత్వ పథకాలకు సంబంధించి సిమిలర్ సబ్సిడీస్ అన్నీ రూపొందించిన తరువాత రాష్ట్రంలో ఈ పథకాన్ని ఇంకా ముందుకు తీసుకువెళ్ళి యువకులందరికీ ఉపాధి కల్పించే ప్రయత్నాలు చేస్తాము.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : బడ్జెట్ కేటాయింపులు సంవత్సర సంవత్సరానికి తగ్గుతున్నాయా లేదా, రూ. 140 కోట్లను రూ. 70 కోట్లు చేశారా లేదా, రూ. 70 కోట్లను రూ. 50 కోట్లు చేశారా లేదా, ఖర్చు పెట్టింది కేవలం రూ. 12.5 కోట్లు అవునా కాదా? ఈ ప్రశ్నలకు స్పెసిఫిక్ రిప్లై ఇవ్వండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి : మీకు ఇయర్ వైజ్ రిప్లై కావాలన్నా ఇస్తాము. ఫైనాన్షియల్ ఇయర్‌కి సంబంధించి రూ.57 కోట్ల మాట వాస్తవం. గత సంవత్సరం లింక్డ్ టు బ్యాంకర్స్ దానిలో డిలే అయిన మాట వాస్తవం. ఓవరాల్‌గా చెప్పడం చూస్తే గత 5 సంవత్సరములలో ఒక వెయ్యి, 51 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. 2004-05లో రూ. 83 కోట్లు, 2005-06లో రూ. 163 కోట్లు, 2006-07లో రూ. 73 కోట్లు, 2007-08లో రూ. 33 కోట్లు, 2009లో రూ. 57 కోట్లు.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, ఈ ఫిగర్స్ తప్పండి. వాస్తవమైన ఫిగర్స్ తెప్పించి మాకు ఇవ్వమనండి. మొదట 140 కోట్ల రూపాయలు, తరువాత 70 కోట్ల రూపాయలు, 50 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామంటే ఎలాగండి? లింక్డ్ టు బ్యాంకర్స్ అంటున్నారు, ఈ రోజు ఏ బ్యాంకు కూడా ముందుకు రావడం లేదు. పేపర్స్ మీద అలాట్‌మెంట్స్ చేస్తున్నారు. బ్యాంకర్ల మీద మీకు నియంత్రణ లేదు. యువకులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఇది కేవలం పేపరుకు అంకితమైనటువంటి స్కీం మాత్రమే. మీ దగ్గర సమాచారం లేకపోతే మాకు తెప్పించి ఇవ్వండి. Please, do not quote incorrect statements.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు టెండర్లకు సంబంధించిన తేదీని చెప్పగలుగుతారా?

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మా ప్రశ్నలకు సమాధానం రాలేదు.

మిస్టర్ ఛైర్మన్ : నల్గొండ జిల్లా గురించి అడిగారు. రెవ్యూ మీటింగ్‌లో ఆదేశాలు వచ్చాయో లేదో... రెవ్యూ మీటింగ్‌లో ఏం చేస్తున్నారు?

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, జిల్లాలో రెవ్యూ మీటింగ్‌లో ఏమీ అమలు జరగడం లేదు. బ్యాంకు మేనేజర్లు డబ్బులు ఇవ్వడం లేదు. ప్రభుత్వానికి సంబంధించిన అంశం – సబ్సిడీ 30 శాతం నుంచి 20 శాతానికి తగ్గించేశారు. ఈ స్కీముకి రాజీవ్ యువశక్తి అని పేరు పెట్టారు. సాధారణంగా యువకులకు ఈ స్కీం వస్తే లాభపడదామని ఆలోచన. కానీ క్రమేపీ స్కీం యొక్క ప్రాధాన్యత తగ్గిపోతున్నది. అసలు గ్రౌండ్ కావడం లేదు. దీనికి సంబధించి మంత్రిగారు సమాధానం చెప్పలేదు. ఆయన రాష్ట్రానికి మినిస్టర్ కాబట్టి అడుగుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి : అధ్యక్షా, సీతారాములుగారు, దిలీప్ కుమార్‌గారు అడిగినట్లు గ్రౌండ్ అనే విషయాన్ని చెప్పడం జరిగింది. పేపర్లో చెప్పింది కాదు ఒక వెయ్యి యాభై ఒక్క కోట్లు గ్రౌండ్‌వే. సబ్సిడీ విషయంలో సభ్యులు మరోసారి అడిగారు. గైడ్‌లైన్‌లో ఉన్నది 20 శాతం ఫిక్స్‌డ్. 10 శాతం కాంట్రిబ్యూషన్, 20 శాతం మాత్ర మే సబ్సిడీ. దీనిలో ఎటువంటి మార్పు చెయ్యలేదు.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, మేము రిక్వెస్ట్ చేస్తున్నాము రాజీవ్ యువశక్తికి సంబంధించి మీరు ఒక హౌస్ కమిటీ వెయ్యాలి.

<u>విజయనగర జిల్లాలో వృద్ధాప్య, వితంతు ఫించన్లు</u>

ప్రశ్న నెం. 36 (2416)

సర్వశ్రీ వాసిరెడ్డి వరదరామారావు;

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) విజయనగరం జిల్లాలో ముఖ్యంగా బదంగి మండలంలో వృద్ధుల, వితంతువుల పింఛన్లను సక్రమంగా చెల్లించడం లేదన్న విషయం వాస్తవమేనా;
ఆ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్నచర్య ఏమిటి;
ఇ) జిల్లాలో సదరు పథకం ద్వారా ఎంతమంది ప్రజలు లబ్ధి పొందారు?

గ్రామీణాభివృద్ధి, ఎన్‌ఆర్‌ఇజిఎస్–ఎపి అండ్ ఎస్ హెచ్ జి ఎస్ శాఖ (శ్రీ వి. వసంత్ కుమార్) :

అ) లేదండీ. విజయనగరం జిల్లాలో ముఖ్యంగా బదంగి మండలంలో ప్రతి నెలా వృద్ధుల, వితంతువుల పింఛన్లను సక్రమంగా చెల్లించడం జరుగుతున్నది.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) విజయనగరం జిల్లాలో 1,76,865 మందికి వృద్ధుల పింఛన్లు, 3,303 మందికి వీవర్ల పింఛన్లు, 68,651 మందికి వితంతువుల పింఛన్లు, 32,689 మందికి వికలాంగుల పింఛన్లను వర్తింపచేస్తూ ప్రతినెలా మొత్తం 2,81,508 మందికి పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతున్నది.

శ్రీ వాసిరెడ్డి వరద రామారావు (విజయనగరం) : అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. బదంగి మండలంలో ఆకుల కట్ట అనే గ్రామంలో III ఫేస్‌లో అక్టోబర్ నెలలో 136 పెన్షన్లు శాంక్షన్ అయ్యాయి. డిసెంబర్‌లో 49 శాంక్షన్ అయితే ఆ గ్రామంలో ఉన్న సెక్రటరీలు, సర్పంచులు కలిసి వెంటనే వాటిని డిస్బర్స్ చెయ్యకుండా 10 రోజులు వాళ్ళ దగ్గరే ఉంచి, ఆ డబ్బుని తిరిగి బ్యాంకుకి కట్టడం జరిగింది. అలా మూడు నెలలు వరుసగా చేశారు. నాలుగవ నెలలో మేము హయ్యర్ అథారిటీస్‌కి కంప్లైంట్ చేసిన తరువాత ఆ 49 కూడా జెన్యూన్ అని తేలిన తరువాత ముగ్గురు దేశాంతరం వెళ్ళారు. 3 నెలల కాలం పాటు బెనిఫిషరీస్ నష్టపోయారు. పై

అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా వాళ్ళమీద ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు. సర్పంచ్ మీద కానీ, ఇప్పుడున్నటువంటి సెక్రటరీ మీద కాని ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సదరు విషయమై పరిశీలించి తగు చర్యలు తీసుకోవడానికి ఏమైనా ప్రయత్నాలు చేస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : విజయనగరం జిల్లా ఓల్డేజ్ పెన్షన్, రెవ్యూ మీటింగ్స్‌లో ఇటువంటివి తీసుకువస్తే బాగుంటుంది. అన్నీ ఇక్కడ చెయ్యాలంటే కష్టం .... ఏమంటారు మీరు... I will agree with you. We are more concerned to Vizianagaram.

SRI V.VASANT KUMAR: They have every right to approach us. We will enquire and got it done. We will take necessary action in that matter.

**CONSTRUCTION OF BRIDGE ACROSS GODAVARI IN ALLAVARAM MANDAL**

Q.No. 37 (2749)

MR.CHAIRMAN: Question No.37 postponed.

ఉ. 11.00

మిస్టర్ ఛైర్మన్ : ఇలాంటివన్నీ జిల్లా రెవ్యూ మీటింగులలో అడిగితే బాగుంటుంది. I agree with you, we are more concerned to Viziayanagaram.

శ్రీ వి. వసంతకుమార్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన మూడు ప్రశ్నలకు సక్రమంగా సమాధానం ఇవ్వడం జరిగింది. ఇకపై ఈ రకమైన సమస్య ఉత్పన్నం కాదు. గౌరవ సభ్యులు నాకు వ్రాత పూర్వకంగా నాకు పంపించండి. We will take immediate action, we will take corrective measures. ~~ఈ~~ సంవత్సరం కొత్తగా ప్రభుత్వం చొరవ తీసుకొని దాదాపు లక్షమందికి కల్లు గీత కార్మికులకు నెలకు రెండువందల రూపాయలు పెన్షన్ ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. దీని నిమిత్తం ఇప్పటివరకు రు. 2,400 లక్షలు కేటాయించడం జరిగింది. ఇదే కాకుండా మన రాష్ట్రంలో ఉన్నటువంటి నలభైవేల మంది హెచ్ఐవి బాధితులకు నెలకు రెండవందల రూపాయలు ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడమైంది. మరొక ముఖ్యవిషయమేమంటే వికలాంగులైన దాదాపు ఎనిమిదిన్నర లక్షలమందికి నెలకు రు. 500 చొప్పున పెన్షన్ ఇవ్వడం జరుగుతోంది. అయినా కూడా చాలామంది మేము అర్హులము, మాకు పెన్షన్ అందడం లేదని అంటున్నారు. ఇతర డిజేబుల్డ్ వెల్ఫేర్ శాఖలతో సంప్రదించి మేము ఒక సాఫ్ట్‌వేర్‌ను తయారు చేయడం జరిగింది. దీనివల్ల భవిష్యత్తులో వాళ్లకు ఒక శాశ్వతమైన గుర్తింపుకార్డును ఇవ్వడం జరుగుతుంది. This is not only providing with pensions, but, also the other amenities related to the disabled people, as per the schemes of the Government of India and the State Government as well. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కేంద్రప్రభుత్వ పథకాలు వాటియొక్క లబ్ధి అర్హులైన వికలాంగులందరికీ అందేలా చర్యలు తీసుకోడానికి స్క్రీనింగ్ ప్రోగ్రామును మొదలు పెడుతున్నాము.

MR. CHAIRMAN: LCQ No. 2652 (38): Member is not present. Hence, the question is deemed to have been answered.

## FINANCIAL POSITION OF TEMPLES

LCQ.NO. 38 (2652)

SRI PALADUGU VENKATA RAO (ASSEMBLY) :

Will the Minister for Endowments be pleased to state:-

a) Whether it is a fact that the temples are getting very low income eventhough they are having lands;
b) If so, the reasons therefor;
c) Whether there is any proposal to increase the lease amounts to improve the financial position of temples;
d) If so, the reasons therefor and

e) Whether there is any proposal to appoint another Commission to examine the unsettled issues subsequent to Challa Kondaiah Commission Report?

MINISTER FOR ENDOWMENTS (SRI GADE VENKATA REDDY):

a) No, Sir.
b) Does not arise Sir,
c) Yes. Sir. The Government have issued orders in G.O.Ms. No.379, Revenue (Endts.I) Department, dated 11-3-2003 wherein the procedure was prescribed regarding leases of agricultural lands which leads to increase the lease amount to improve financial position of the Institution. In order to rationalize the lease amounts the existing leases which were not put to auction were extended for a further period of one year, by enhancing existing lease amount by 10%. In addition to this, rationalization of lease amounts pertaining to shops and establishments available in the Temples is going on which will be operationalized from October 1st, 2009.
d) Does not arise
e) No such proposal, Sir.

## లోకాయుక్తలో నమోదయిన కేసులు

ప్రశ్న నెం.39 (2728)

సర్వశ్రీ బొమ్మిడి నారాయణ రావు, డా. మసాల పద్మజ, శ్రీమతి నన్నపనేని రాజకుమారి;

గౌరవనీయులైన ముఖ్య మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గత అయిదు సంవత్సరాలలో లోకాయుక్త కోర్టులో నమోదైన కేసుల వివరాలు సంవత్సరం వారీగా ఏమిటి;

ఆ) వాటిలో వెలువరించిన తీర్పుల సంఖ్య ఎంత; ఇప్పటి వరకు ప్రభుత్వం వాటిపై తీసుకున్న చర్య ఏమిటి;

ముఖ్యమంత్రి తరపున ఉన్నత విద్యాశాఖా మంత్రి (శ్రీ డి. శ్రీధర్ బాబు):

అ) సంవత్సరం వారీగా వివరాలు దిగువ తెలుపడమయింది. 31-12-2003 నాటికి లోకాయుక్తకు సంబంధించి పెండింగ్‌లో ఉన్నవి 641

| | | |
|---|---|---|
| 2004 | 1511 | ఫిర్యాదులు అందినవి |
| 2005 | 1607 | " |
| 2006 | 1515 | " |
| 2007 | 1155 | " |
| 2008 | 1392 | " |
| 30-06-2009 వరకు | 710 | " |
| | -------- | |
| మొత్తం | 8,537 | " |
| | -------- | |

ఆ) నమోదైన 8,531 కేసులలో, పరిష్కరించిన ఫిర్యాదులు 6,875,1,656 కేసులు పరిష్కారం కోసం పెండింగులో వున్నాయి. ప్రస్తుత సంవత్సరంలో ప్రభుత్వం ద్వారా అవసరమయిన చర్యలు చేపట్టెందుకు గాను గౌరవ లోకాయుక్త ద్వారా పరిష్కరించిన ముఖ్యమైన కేసుల గురించి తెలియచేస్తూ, లోకాయుక్త చట్టం క్రింద జరిగిన పని తీరుపై వార్షికంగా ఒక ఏకీకృత నివేదికను గవర్నరు గారికి సమర్పిస్తుంది.

2003 సంవత్సరము వరకు శాసన సభలో, శాసన మండలిలో లోకాయుక్తకు సంబంధించిన వారు ఇచ్చిన రికమండేషన్స్, సజెషన్స్, యాక్షన్ టేకెన్ రిపోర్టులు సమర్పించబడినవి. 2004-05 లకు సంబంధించి కొద్ది రోజులలో పూర్తి స్థాయిలో సభ్యులముందర ఉంచడం జరుగుతుంది. ఇంకేదైనా ఉప ప్రశ్నలుంటే వాటికి సమాధానమివ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ బొమ్మిడి నారాయణరావు (అసెంబ్లి) : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో పెరిగిపోతున్న అవినీతిని అదుపు చెయ్యడానికి లోకాయుక్త వ్యవస్థను ఆనాడు స్వర్గీయ నందమూరి తారకరామారావుగారి నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ లోకాయుక్త నివేదిక మీద 2008 జనవరిలో కాబినెట్‌లో చర్చించి అప్రూవ్ చేసినట్లు విన్నాము. ఇది వాస్తవమా, గౌరవ గవర్నరు గారికి లోకాయుక్త నివేదిక సమర్పించే ప్రక్రియ పూర్తయినట్లా అలా అయితే లోకాయుక్త యొక్క ఆవశ్యకత, ప్రాముఖ్యత నిర్వీర్యం కాదా, లోకాయుక్త పరిధిలోకి ఐఏఎస్, ఐపిఎస్ మున్నగు ఉన్నతాధికారులను తీసుకువచ్చే ఆలోచన ఏమైనా ఉన్నదా, ఎవరిమీదనైనా చర్య తీసుకోమని లోకాయుక్త సూచిస్తే వారిపై చర్యలు తీసుకున్నారా? వీటికి సమాధానమివ్వవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, గతంలో వచ్చిన సూచనల మేరకు లోకాయుక్తకు సంబంధించి 1983 నుండి సవరణలు చేస్తున్న ప్పటికీ ఇంకా ట్రాన్స్‌పరెన్సీ తీసుకురావాలనే ప్రస్తావన వచ్చింది. గవర్నరు గారికి పంపే విషయంలో ఇంకా పరిశీలన చేస్తున్నాము పూర్తి స్థాయి నివేదిక ద్వారా ఇంకా ముందుకు తీసుకువెళ్లలేదు. మరో ప్రశ్నకు సమాధానంగా the officers who have put in 13 years of service, they come under the perview of Lokayukta. ఈ నాడు వైస్ ఛాన్సలర్స్, రిజిస్ట్రార్‌లను కూడా కొత్తగా లోకాయుక్త పరిధిలోకి తీసుకురావడం జరిగింది. IAS, IPS, IFS అధికారులకంటే అదనంగా కలెక్టర్లు కూడా లోకాయుక్త పరిధిలో ఉండడం యాక్టు లోనే ఉన్నది. ఒక స్థాయి అధికారుల వరకు లోకాయుక్త , క్రింది స్థాయి ఉద్యోగులకు ఉపలోకాయుక్త పరిధిలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

## జడ్‌పి కార్యాలయాలలో డెప్యూడీ సిఇఒ ల నియామాకం

ప్రశ్న నెం. 40 (2815)

సర్వశ్రీ వి. భూపాల్ రెడ్డి, టి. భానుప్రసాద్;

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని జిల్లా పరిషత్తు కార్యాలయాలలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారిగా ఐ.ఏ.ఎస్. అధికారిని నియమించే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ) పంచాయతీ పనులను, పరిపాలనను వేర్వేరుగా నిర్వహించడానికి సంబంధించి జిల్లా పరిషత్తు కార్యాలయాలలో ముగ్గురు డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారులను నియమించే ప్రతిపాదన ఏదైనా ఉందా;

సి) అయితే, ఈ విషయంలో ఎప్పటిలోగా చర్యను తీసుకోవడమవుతుంది?

పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ బొత్సా సత్యనారాయణ)ః

అ) లేదండీ.

ఆ)లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వి. భూపాల్‌రెడ్డి (మెదక్) ః అధ్యక్షా, మేము ఐఏఎస్ అధికారులను వేయమని కోరినది ఎందుకంటే పనులు తొందరగా జరుగుతాయని, అదే విధంగా డిప్యూటీ సిఈఓలు కూడా ఉంటే పనులు అతి త్వరలో జరుగుతాయి. కానీ, మంత్రిగారేమో లేదని చెప్పారు. ప్రభుత్వం మరోసారి ఆలోచిస్తే బాగుంటుందని మరో చిన్న సప్లిమెంటరీని అడుగుతున్నాను.

నేను రెండోసారి ఎన్నికైన తరువాత జడ్‌పిటిసిలతో, ఎమ్‌పిటిసిలు, మునిసిపల్ కౌన్సిలర్లతో అనుభవజ్ఞులైన పెద్దలతో ఒక అవగాహనా సదస్సును పెట్టడం జరిగింది. గత ప్రభుత్వం వారు తొమ్మిది సంవత్సరాలలో వారికున్న హక్కులలో 7 మాత్రమే ఇచ్చారు. ఇప్పటి ప్రభుత్వంలో 5 సంవత్సరాలలో పది హక్కులను ఇవ్వడం జరిగిందని, జీవోలు ఇచ్చిన మాట వాస్తవమే గానీ వాటిని పూర్తిగా అమలు చెయ్యడం లేదని అభిప్రాయపడ్డారు. ఇకపోతే అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు సంబంధించినవాళ్లు జనరల్ బాడీ మీటింగ్‌కు వచ్చి వెడుతున్నారు గానీ, వాళ్లమీద అజమాయిషీ చెయ్యడానికి ఎటువంటి అధికారాలు లేవని కాబట్టి వారి పరిధిలోకి వస్తే బాగుంటుందనే అభిప్రాయం వారు వెలిబుచ్చారు. నేను మంత్రిగారిని కోరేదేమంటే జడ్‌పిటిసి మున్నగు వారికి హక్కులను చేకూరిస్తే బాగుంటుంది.

ఉ. 11.10

అధ్యక్షా, ఒక్క నిమిషం, నేను మంత్రి గారిని కోరేదేమిటంటే, రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీరాజ్ డిపార్టుమెంటులో ముగ్గురు రీజినల్ కమీషనర్స్‌ను నియమించినట్లైతే, ప్రజా సమస్యలు మరియు యం.పి.టి.సి.ల

కోర్కెలు ఏమైతే ఉత్పన్నమౌతాయో సత్వరంగా సాల్వ్ అవుతాయని, అందువలన పంచాయితీరాజ్ డిపార్టుమెంటులో ముగ్గురు రీజినల్ కమీషనర్లను నియమించే ఆలోచన, అభిప్రాయం ప్రభుత్వానికి ఏమైనా వున్నదా తెలియజేయాల్సిందిగా గౌరవ మంత్రిగారిని నేను మీద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: Mr. T. Bhanu Prasad, he is another signatory.

శ్రీ టి. భాను ప్రసాద్ రావు (కరీంనగర్) : అధ్యక్షా, నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమిటంటే, ఈరోజున పంచాయితీరాజ్ డిపార్టుమెంటు ద్వారా రాష్ట్రంలోని జిల్లా ప్రజా పరిషత్తుల్లో పనిచేస్తున్నటువంటి ముఖ్య కార్యనిర్వాహణాధికారులు (Chief Executive Officers) ప్రభుత్వం ద్వారా చేస్తున్నటువంటి వివిధ ప్రజోపయోగ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం మరియు చేపట్టడం జరుగుతోంది. జిల్లాకు ఒకే ఒక అధికారి చొప్పున జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వాహణాధికారిచే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా కొంత ఆలస్యం జరుగుతుంది. అందువల్ల, ముఖ్యకార్యనిర్వాహణాధికారి క్రింద ముగ్గురు డిప్యూటి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను కూడా నియమించి ఒకరికి అడ్మినిస్ట్రేషన్, ఇంకొకరికి ప్లానింగ్ మరొకరికి ఇతర విభాగాలను పంచాయితీ లెవెల్‌లో జరిగేటటువంటి విభాగం పనులను సమీక్షించేందుకు అధికారం ఇచ్చినట్లైతే, మూడింటిపై చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కో ఆర్డినేషన్ చేసే విధంగా ప్రభుత్వం చేసినట్లైతే, ప్రభుత్వం పంచాయితీ రాజ్ డిపార్టుమెంటు ద్వారా చేపట్టేటటువంటి కార్యక్రమాలు అట్టడుగు స్థాయి వరకు చేరేందుకు వీలు కల్గుతుందని, అవకాశం వుంటుందని నేను గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ఈ విషయాన్ని ఆలోచించవలసిందిగా మరొకసారి కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మంత్రి గారు సమాధానం తెలియజేయండి.

శ్రీ బొత్సా సత్యనారాయణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు ముఖ్యంగా జిల్లా పరిషత్తుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారులు ఐ.ఏ.యస్. అధికారులు వుండాలని వారి తాలూకు ప్రశ్నలో ప్రతిపాదించారు. ఇప్పటికైతే, రాష్ట్ర వ్యాప్తంగా వున్నటువంటి మొత్తం జిల్లాలకు సంబంధించి, 11 జిల్లాల్లో ఐ.ఏ.యస్. అధికారులు సి.ఇ.ఓ.లుగా వుండాలనేది ఇంతకు ముందే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే, అంత మంది ఐ.ఏ.యస్. అధికారులు మన రాష్ట్రానికి సంబంధించి ప్రస్తుతం లేరు కాబట్టి ఎవరైతే అనుభవజ్ఞులు వున్నారో, క్యాడర్ ఎవరైతే లభ్యంగా వున్నారో, వారిని జిల్లా పరిషత్ సి.ఇ.ఓ.లుగా నియామకం చేయడం జరిగిందనే విషయాన్ని నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రస్తుతం గౌరవ సభ్యులు వారి ప్రశ్నలో అడిగిన విధంగా రాష్ట్రంలోని జిల్లా పరిషత్తుల్లో ఒకరు కూడ ఐ.ఏ.యస్. అధికారి సి.ఇ.ఓ.గా లేడనే విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను. అలాగే సి.ఇ.ఓ.లకు సంబంధించి, మా క్యాడర్‌లో నుండి వచ్చిన పంచాయితీరాజ్ డిపార్టుమెంటు అధికారులనే గాకుండా స్పెషల్ డిప్యూటి కలెక్టర్లను కూడా నియమించడ మనేది జరుగుతుందనే విషయాన్ని కూడా తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఇప్పటికే ఆ విధంగా ఇద్దరు స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు మన రాష్ట్రంలోని రెండు జిల్లా పరిషత్తులో పనిచేస్తున్నారు. తరువాత డిప్యూటి సి.ఇ.ఓ.లను నియమించాలని గౌరవ సభ్యులు కోరారు. ఎక్కడైతే సి.ఇ.ఓ.లు లేరో, అటువంటి చోట డిప్యూటి సి.ఇ.ఓకు ఇంఛార్జ్ సి.ఇ.ఓ.గా నియమించి వారికి పరిపాలనా బాధ్యతను అప్పగించడం జరుగుతుంది గానీ డిప్యూటి సి.ఇ.ఓ. అనే క్యాడర్ క్యాటగారికల్‌గా సి.ఇ.ఓ. క్రింది క్యాడర్‌గా వుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, దానితో పాటు వారు అడిగినటువంటి మరో రెండు, మూడు అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా, ఒక గౌరవ సభ్యుడైతే రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా పరిషత్తులో ముగ్గురు డిప్యూటి సి.ఇ.ఓ.లను నియమించినట్లైతే బాగుంటుందని కోరారు, ఆ విషయాన్ని ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా చూసినట్లైతే ప్రభుత్వానికి కూడా అవసరమని అనిపిస్తోంది కాబట్టి ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని

నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దానితో పాటు గౌరవ సభ్యులు స్థానిక సంస్థల విషయంలో తెలియజేసినటువంటి అనుబంధ ప్రశ్నకు సంబంధించి పది అంశాలకు అధికారం బదలాయింపు గురించి అడిగారు. అందు విషయమై, గత ప్రభుత్వంలో అంటే, 2008వ సంవత్సరం నవంబర్ మాసంలో పది అధికారాలను బదలాయిస్తూ ప్రభుత్వం పంచాయితీరాజ్ డిపార్టుమెంటు ప్రభుత్వ ఉత్తర్వులను (జి.ఓ.) విడుదల చేసింది. అయితే, ప్రభుత్వం జి.ఓ. నైతే విడుదల చేసింది గానీ, జి.ఓ. ప్రకారం క్షేత్ర స్థాయిలో అధికారాలను బదలాయింపు జరగలేదనే విషయం నేను మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత నా దృష్టికి వచ్చింది. నా దృష్టికి వచ్చిన వెంటనే గత మాసంలో శాఖాధికారులతో ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ.లకు సంబంధించి ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని హైదరాబాదులో నిర్వహించాం. సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వం విడుదల చేసిన పది జి.ఓ.లను, అలాగే వ్యవసాయానికి సంబంధించిగానీ, రూరల్ డెవెలప్‌మెంట్ డిపార్టుమెంటుకు సంబంధించిగానీ, అలాగే స్త్రీ, శిశు సంక్షేమానికి సంబంధించి గానీ, విద్య, వైద్య రంగాలకు సంబంధించిగాని ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడిన తరువాత దానిపై సమగ్రమైన వివరణను కూడా వారికి ఇచ్చి, భవిష్యత్తులో ఆ జి.ఓ.ల అమలుకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు క్షేత్ర స్థాయిలో లేకుండా చూడడం జరిగిందనే విషయాన్ని, జి.ఓ.ల ప్రకారం అధికారం బదలాయింపుకు సంబంధించిన ఆదేశాలు అధికారులకు ఇవ్వడం జరిగిందనే విషయాన్ని నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఒకవేళ జి.ఓ.లో చెప్పినట్టుగా, ఆదేశాలు అమలుకాని విషయం క్షేత్ర స్థాయిలో గౌరవ సభ్యుల దృష్టికి వచ్చినట్లైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తెచ్చినట్లైతే, అమలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందనే విషయాన్ని కూడా వారికి తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

గౌరవ సభ్యులు తెలియజేసినట్టుగా పంచాయితీరాజ్ డిపార్టుమెంటులో ముగ్గురు రీజనల్ కమీషనర్లను నియమించినట్లైతే పరిపాలనా సౌలభ్యం ప్రకారం బాగుంటుందనే విషయాన్ని వారు ప్రభుత్వానికి ఒక సలహాగా, సూచనగా చేశారు. దానికి సంబంధించి, అటువంటి ప్రతిపాదన మన రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో లేదు గానీ, దేశంలోని మిగితా రాష్ట్రాలైన కర్ణాటక మరియు గుజరాత్ రాష్ట్రంలో ఇటువంటి ప్రతిపాదన వుంది. దాని మీద కూడా ఆలోచన చేసి ప్రభుత్వం తరుపున అధికారుల మరియు అనధికారుల బృందం ద్వారా ఒక స్టడీ టూర్‌ను ఏర్పాటు చేసి, వారి ద్వారా మన రాష్ట్రంలో పంచాయితీరాజ్ వ్యవస్థ యొక్క పనితీరు, దేశంలోని వేరే రాష్ట్రాల్లో పనిచేస్తున్నటువంటి పంచాయితీ రాజ్ వ్యవస్థ పనితీరు బేరీజు వేసుకుని, అధ్యయనం చేసిన తరువాత దీనిపై సమగ్రమైన నిర్ణయం తీసుకోవడం కూడా జరుగుతుందని నేను మీద్వారా గౌరవ సభ్యులకు మరియు గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

MR. CHAIRMAN: Now, we go to Short Notice Question. Mr. S.Indrasain Reddy put your question.

## ఎఫ్.ఐ.ఆర్‌ను ఫైలు చేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 21-ఇ (40-ఎ)

సర్వశ్రీ ఎస్. ఇంద్రసేన్‌రెడ్డి, కొంపల్లి యాదవ రెడ్డి ;

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) కోర్టు కేసులలో ఎఫ్ఐఆర్ ను దాఖలు చేయడం కోసం షరతులు ఏవైనా ఉన్నాయా;

ఆ) రాష్ట్రంలో, ముఖ్యంగా మాదాపూర్ పోలీస్ స్టేషనులోని పోలీసులు చాలా కేసులలో ఎఫ్ఐఆర్‌ను దాఖాలు చేయడం లేదన్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

హోం శాఖ మంత్రి గారి సమాధానం (శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి):

అ) అవునండి. కాగ్నిజబుల్ నేరం చేయడానికి సంబంధించి అందిన ఏదేని సమాచారాన్ని స్టేషన్ హౌస్ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) గా నమోదు చేయవలసి ఉంటుంది. సంబంధిత కోర్టు అనుమతి/ఆదేశం తరువాత ఎఫ్ఐఆర్‌ను కూడా నమోదు చేయవచ్చును.

ఆ) లేదండి.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ ఛైర్మన్: యాదవ రెడ్డి గారు, మీ సప్లిమెంటరీ ఏమిటి? ఈ ప్రశ్నను మీరు వేసారా? ఇంద్రసేన్ రెడ్డి గారికి ఇంత సమయం ఎక్కడిదా అని ఆలోచిస్తున్నాను.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి: అధ్యక్షా, వాస్తవానికి ఈ ప్రశ్న ఇంద్రసేన్ రెడ్డి గారిదే. ఈ ప్రశ్నలో ఎఫ్ఐఆర్‌కు బదులుగా ఛార్జ్ షీట్ అని వుండవలసింది. కానీ, ఈ ప్రశ్నలో ఒక రియల్ ఎస్టేట్ సంస్థ వారి ప్రాపర్టీ విషయంలో పెద్ద ఫ్రాడ్ చేసినట్టు, ప్రాపర్టీ కొన్న ఒక వ్యక్తి హైదరాబాద్ నగరంలోని మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ప్రశ్నకు రిలేటెడ్ కాబట్టి గౌరవనీయులైన హోం శాఖామాత్యులు దీనిపై చర్య తీసుకుంటారని నేను మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎఫ్ఐఆర్ ప్రక్రియ కంప్లీట్ చేయడానికి, ఛార్జ్‌షీట్ తయారు చేసి కోర్టులో కేసు ఫైల్ చేయడానికి ఒక నియమితమైన కాలం (stipulated time period) వుంటుందనేది నాకు గుర్తు వున్నది. కానీ, ఫిర్యాది దారుడు ఇచ్చిన ఫిర్యాదుకు సంబంధించి ఇప్పటికి ఏడు మాసాలు గడచినప్పటికికూడా, ఇంతవరకు కోర్టులో కేసుకు సంబంధించి ఛార్జ్‌షీట్ ఫైల్ చేయలేదు. ఆ విషయమై సంబంధిత పోలీస్ అధికారులపైన, అటువంటి ఎర్రింగ్ ఆఫీసర్స్‌పైన ఎటువంటి చర్య తీసుకుంటారో తెలియజేయవలసిందిగా గౌరవనీయులైన హోం శాఖా మంత్రివర్యులను నేను మీద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: Mr. S. Indrasain Reddy, what is your last supplementary? You have asked the guidelines for filing, for not filing. Guidelines were given by the Hon'ble Minister for Home. Anyway, what is your supplementary?

శ్రీ ఎస్. ఇంద్రసేన్‌రెడ్డి (అసెంబ్లి) : అధ్యక్షా, నా ప్రశ్న క్లియర్‌గా వున్నది. ఏమనంటే, ''a) whether there are any conditions stipulated for filing F.I.R. in Court cases''. ఎఫ్ఐఆర్ ప్రక్రియ తరువాత రెండు మూడు చర్యలుంటాయి. ఏమిటంటే, ఛార్జ్ షీట్ వుంటుంది, ఇన్వెస్టిగేషన్ వుంటుది, ప్రొసీజర్ ప్రకారం ఛార్జ్ షీట్ అనంతరం కేర్టులో కేసు ఫైల్ చేయాల్సి వుంటుంది. ఒక కేసులో, జయభేరి సిలికాన్ కౌంటి, కొండాపూర్ నందు అనే రియల్ ఎస్టేట్ సంస్థ ద్వారా శ్రీ మదుసూదన్ రెడ్డి అనే వ్యక్తి ఒక ప్రాపర్టి కొన్నాడు. అందులో ప్రాపర్టి ఓనర్స్ అందరికి కలిపి 18,521 sq.yds. వారికి వచ్చింది. అందులో నుంచి 2,000 sq.yds. వీళ్లు తీసుకుని రూ. 8.00కోట్లకు అమ్ముకున్నారు. హైకోర్టు కూడా అందులో డైరెక్షన్ ఇచ్చింది. అందుకు సంబంధించిన కేసు సంఖ్య:

క్రిమినల్ పిటిషన్ నెంబర్: 8556 of 2008గా నమోదైంది. కానీ, ఇంతవరకు కూడా మాదాపూర్ పోలీస్ స్టేషన్ అధికారులు కేసుపై ఇన్వెస్టిగేషన్ చేయలేదు. కోర్టులో ఛార్జ్ షీట్ కూడా ఫైల్ చేయలేదు. కాబట్టి నేను గౌరవ మంత్రి గారిని కోరేదేమిటంటే, మంత్రిగారు వారి సమాధానాన్ని కరెక్టుగానే ఇచ్చారు, నేను తెలియపరచినటువంటి కేసు నందు జరుగుతున్న జాప్యంపై విచారించి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని నేను మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మినిస్టర్ ఫర్ హోం,

ఉ. 11.20

శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ః అధ్యక్షా, సాధారణంగా ఎఫ్ఐఆర్‌ని ఎలా బుక్ చేస్తారు? ఇది కోర్టుల ద్వారా వచ్చిన కేసులకి సంబంధించిన ప్రొసీజర్. కానీ ఇక్కడ ప్రత్యేకించి ఒక కేసు గురించి గౌరవ సభ్యులు అడుగుతున్నారు. ఏదన్నా కంప్లైంట్ ఇచ్చినప్పుడు ఎఫ్ఐఆర్‌ను బుక్ చేస్తారు. కానీ ఎక్కడన్నా ఆ విధంగా చేయనప్పుడు ఇమీడియట్ యాక్షన్ తీసుకోవడానికి అవకాశం ఉంది. ఆ విధంగా సంబంధిత సి.పి లకు తగు చర్యలు తీసుకునే అవకాశం ఉంది. కానీ పర్టిక్యులర్ కేస్ విషయమై మాదాపూర్ పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన కేసు విషయంలో కేసు నమోదు చేసి, తరువాత ఇన్విస్టిగేషన్ చేయడం కూడా జరిగింది. దానికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ చేస్తున్నప్పుడే, జయభేరికి సంబంధించిన ఫిర్యాదుదారులు కోర్టుకి వెళ్లి ఒక ఆర్డర్ తీసుకురావడం జరిగింది. కోర్టు ఆర్డర్ ఇచ్చింది. ఇన్వెస్టిగేషన్ చేయమన్నారు గానీ, ఛార్జి షీట్ దాఖలు చేసేంతవరకూ సంబంధిత వ్యక్తి మీద, అందుకు సంబంధించిన వాళ్ళ మీద యాక్షన్ తీసుకోవద్దని చెప్పారు. ఇన్వెస్టిగేషన్ చేస్తూ, ఆ రిపోర్టు జి.పి.కి ఇవ్వడం జరిగింది. కోర్టులో సబ్మిట్ చేసి, పర్మిషన్ తీసుకోవలసినవసరం ఉంది.

మన రాష్ట్రంలో మంచి అవకాశాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు కల్పించడం జరిగింది. దేశంలోనే మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణకు దాదాపుగా1,693 పోలీస్ స్టేషన్లు, 417 సర్కిల్స్, 156 డివిజన్స్ 22 జిల్లాలలో 4 కమీషనరేట్లు, 3 రైల్వే పోలీస్ స్టేషన్లు జిల్లాలకి అనుసంధానం చేయడం జరిగింది. మన రాష్ట్రంలో ఇంటర్నెట్ ద్వారా ఫిర్యాదులు స్వీకరిస్తున్నందున కేసులు నమోదు కాకుండా ఉండే అవకాశమే లేదు. ఇది చాలా మంచి అవకాశం. ఈ రాష్ట్రంలో, ఈ దేశంలోనే మొట్టమొదటిసారిగా కల్పించడం జరిగింది.

(ట్రెజరీ సభ్యుల చప్పట్లు)

Concerned case ఏదైతే ఉందో దానికి సంబంధించి లీగల్‌గా ఒపీనియన్ రావలసి ఉంది. లీగల్ ఒపీనియన్ వచ్చిన తరువాత డిపార్టుమెంట్ తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎస్. ఇంద్రశయన్ రెడ్డి ః- హైకోర్టు జడ్జిగారు దీనికి సంబంధించి "In the circumstances, it is directed that the investigation and consequential steps on the basis of result of investigation shall go on. But, the Petitioners shall not be arrested till filing of the Charge Sheet, if any" అన్నారు. 8 నెలలు అయ్యింది. ఎప్పటి వరకూ ఛార్జి షీట్ ఫైల్ చేస్తారు? That is what I want from the Hon'ble Minister. Because it's very important subject concerning a big issue, అధ్యక్షా, ఎఫ్ఐఆర్ గురించి మాట్లాడుతున్నాను. ఎఫ్ఐఆర్ అనేది ఎవరిమీదనయినా ఇవ్వవచ్చు.

శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

## PROBLEMS IN TEACHERS' TRANSFERS

SNQ.No. 21-T (40 B)

SRI K.S.LAXMANA RAO, SRI CHUKKA RAMAIAH, SRI DACHURI RAMI REDDY;

Will the Minister for Secondary Education be pleased to state:-

a) Whether there are any problems in the matter relating to transfer of teachers; and

b) If so, the action thereon?

MINISTER FOR SECONDARY EDUCATION (SRI D. MANIKYA VARA PRASAD RAO):

a) Yes, Sir.
b) Remedial steps are being taken.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, డిపార్టుమెంట్ వారు ఈ సంవత్సరం బదిలీల మీద చాలా కసరత్తులు చేశారు. ఈ బదిలీలకు సంబంధించిన సమస్యలు వచ్చాయంటే సాధారణంగా అవునండీ అన్నారు. ఏఏ సమస్యలు వచ్చినాయి, ఎందువల్ల షెడ్యూల్ ప్రకారం బదిలీలు చేయలేకపోయారు, ఏఏ సమస్యలకు ఏఏ రకమైనటువంటి పరిష్కారాలు చేస్తున్నారు? 15వ నెం. జీవోలో రకరకాల పాయింట్లు ఉన్నాయి, ఆ జిల్లాలలో డీఇవోలు చేయలేకపోవడం, ఆన్ లైన్ పనిచేయకపోవడం వలన మేజర్ విధులను కోర్టు తాత్కాలికంగా ఆపింది. కోర్టు పర్మిషన్ వస్తే మళ్ళీ చేయవలసి వస్తుంది. అందువల్ల ఏ ఏ సమస్యలు వచ్చాయి, దానికి సంబంధించి ఏమేమి చర్యలు తీసుకున్నారో వివరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో రెండు లక్షల మంది ఉపాధ్యాయులు బదిలీలు కోరుతూ అభ్యర్థన పత్రాలు సమర్పించారు. అవకతవకలుగా ఇచ్చినటువంటి ఉత్తర్వులను సక్రమంగా అమలుపరచకపోవడం వలన అధికారుల యొక్క అలసత్వం వల్ల ఈ బదిలీలపై ఎన్నో అభ్యంతరాలు రావడం జరిగింది. కోర్టు కూడా జోక్యం చేసుకుని మీరు చేస్తున్నటువంటి కార్యక్రమాలు సక్రమంగా లేవు, దానిని నిలుపుదల చేయమని ఆదేశాలు జారీచేయడం జరిగింది. ఇందుకు సంబంధించి వ్యూహాత్మకమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు, అవి ఏమిటో వివరించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాము. కోర్టు అభ్యంతరం వలన ఆగాయా, డైరెక్షన్ ఏమన్నా ఇవ్వడం జరిగిందా, దీనిమీద ప్రభుత్వం ఎటువంటిచర్యలు తీసుకొంటున్నదో స్పష్టం చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ బదిలీల విషయం గురించి నేను ముఖ్యమంత్రిగారిని కోరగానే అనుమతించారు. చాలామంది ఉద్యోగులు కంపల్సరీ బదిలీలు కోరుతున్నారనగానే తప్పకుండా చేయవలసిందేనని వారు ఆదేశించడం జరిగింది. లక్షలాదిమంది ఉద్యోగులు బదిలీలు పెట్టుకున్నారు. వీటిని కోర్టులలో వేయడం వల్ల ఆగిపోయింది. గత డైరెక్టర్ పూటకొక్క ఆర్డర్ ఇవ్వడం వలన సరిగ్గా ఒకదానికొకటి పొంతన లేకపోవడం వల్ల దానిపై కోర్టులో ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఇవి కనుక జాప్యమయితే 52,000 మంది నిరుద్యోగులకు ఆలశ్యమయ్యే

ప్రమాదం ఉందనే విషయాన్ని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. త్వరగా కోర్టు ఉత్తర్వులను తెప్పించి బదిలీలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారె డ్డి : అధ్యక్షా, మంత్రిగారు Remedial steps are being taken అన్నారు. తెలుగులో వచ్చేటప్పటికి 'పరిహారాత్మక చర్యలు తీసుకోవడం జరుగుతుంది ' అన్నారు. పరిహారం ఏమిటో నాకు అర్థం కాలేదు.

MR. CHAIRMAN :- Remedical measures.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : నివారణా చర్యలు అని ఉన్నట్లయితే బాగుండేదని నా అభిప్రాయం.

MR. CHAIRMAN : Language correction. I agree.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ దాచూరి రామిరెడ్డి, శ్రీ పి. సుధాకర్ రెడ్డి, శ్రీ మోహన్ రెడ్డి, శ్రీ సుబ్బారెడ్డి గార్లు టీచర్ల బదిలీల గురించి వారు కొన్ని అంశాలు లేవనెత్తారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎం.ఎల్.సి. లు అందరూ కలసి ప్రభుత్వం వెంటనే బదిలీల ప్రక్రియ చేపట్టాలని చెప్పడం జరిగింది. ఎప్పుడో నాలుగు సంవత్సరాల క్రితం టీచర్ల బదిలీలు ఆగిపోయాయని, చాలా మంది ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడుతున్నందువల్ల అందరూ కలిసి ముఖ్యమంత్రిగారి దగ్గరకి వచ్చి విజ్ఞప్తి చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు చాలా సహృదయంతో కొంత ఆలశ్యమైనా వెంటనే బదిలీల ప్రక్రియ చేపట్టండని ఆదేశించారు. గతంలో జారీచేసిన జీ.వో. ఎం.ఎస్.నెం. 15, తేదీ 26.01.2009 ఆధారంగా గైడ్‌లైన్స్ తయారుచేసి వాటి మేరకు ట్రాన్స్‌ఫర్ ప్రక్రియ 15.07.09న ప్రారంభించడం జరిగింది. ఆ ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో 24.07.09 నాడు ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఒక డైరెక్షన్ ఇవ్వడం వలన, ట్రాన్స్‌ఫర్ ప్రక్రియ ఆగిపోయింది. ఆ తరువాత దానిపై హైకోర్టులో అప్పీల్ చేయడం జరిగింది. ఆ అప్పీల్ బహుశా రేపో, ఈ రోజో వస్తుందని ఆశిస్తున్నాం. తప్పకుండా హైకోర్టు ఆదేశాలు వచ్చిన తరువాత వెంటనే బదిలీ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా 15 నుంచి 24వ తారీకు వరకు జరిగాయి. 24న కోర్టు ఒక ఆదేశం ఇవ్వడం వలన ఆ ఆదేశం మేరకు ఆగిపోయాయి. హైకోర్టు నుంచి క్లారిఫికేషన్స్ తీసుకుని వారి ఆదేశం మేరకు మళ్ళీ బదిలీ ప్రక్రియ వెంటనే ప్రారంభించడం జరుగుతుందని గౌరవ సభ్యులందరికీ తమ ద్వారా తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: We have completed all the questions. After the tea break, I will take up the general discussion on budget. Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 11.29 a.m., for fifteen minutes tea break)

ఉ. 11.50

(టీ విరామనంతరం సభ తిరిగి ఉదయం 11 గంటల 58 ని.లకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ ఛైర్మన్ ఉన్నారు)

<u>అర్జీల సమర్పణ</u>

శ్రీ గాదె శ్రీనివాసుల నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఏయిడెడ్ మరియు అన్‌ఏయిడెడ్ కాలేజీల్లో లెక్చరర్ల పోస్టుల భర్తీ కోసం గతంలో అనేకసార్లు రిప్రజెంట్ చేయడమయింది. దాన్ని మరొకసారి పరిశీలన చేయమంటూ ఉద్యోగార్థులు ఇచ్చిన పిటీషన్‌ను తమరికి

పంపిస్తున్నాను. దీనియొక్క పర్టిక్యులర్స్‌ను మీ ద్వారా పంపుతున్నాను. దయచేసి దీన్ని పిటీషన్స్ కమిటీకి రిఫర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా, రాష్ట్రంలో నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ గతంలో ఉండేది. గతంలో ముఖ్యమంత్రిగారు పాదయాత్ర చేసిన సందర్భంగా ఇచ్చిన హామి మేరకు జి.ఓ.నం. 92, Govt.Memo No.8290 ప్రకారం, రాజీవ్ విద్యా మిషన్‌కు సంబంధించి కాంప్లెక్స్ కోఆర్డినేటర్స్ నియామకం జరగవలసి ఉంది. కాని ఆ జి.ఓ.ను ఇప్పటి వరకు ఇంప్లిమెంట్ చేయలేదు. నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్స్ అప్పీలు చేసుకుంటున్నారు. దాన్ని పరిశీలించి, న్యాయం చేసేందుకు ఈ పిటీషన్‌ను కూడా కమిటీకి రిఫర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

(పై రెండు అర్జీలు సమర్పించడమయింది)

మ. 12.00

## అనధికార తీర్మానము

## ప్రత్యామ్నాయ పంటలకోసం విత్తనాలు, ఎరువుల ఉచిత పంపిణీ గురించి

శ్రీ చేరుపల్లి సీతారాములు : సార్, రుతుపవనాలు ఆలస్యం అయినదృష్ట్యా ప్రత్యామ్నాయ పంటలకోసం అవసరమైన విత్తనాలను, ఎరువులను ఉచితంగా పంపిణీ చేయడానికి ప్రభుత్వం సత్వరచర్యలు తీసుకోవాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది. జూన్ 1 నుండి జూలై 22 వరకు వర్షపాతం తెలంగాణాలో 293 ఎంఎంకు గాను కేవలం 171.6 శాతం మాత్రమే నమోదయింది. అదేవిధంగా రాయలసీమలో 117.9 ఎంఎంకు గాను 78.6 శాతం మాత్రమే నమోదయింది. కోస్తా ఆంధ్రలో 207 ఎంఎంకు గాను కేవలం 143 ఎంఎం మాత్రమే నమోదయింది. చాలా ఆందోళనకరంగా రైతాంగం, వ్యవసాయ కూలీలు ఉన్నారు. దీనిని తీవ్రమైన విషయంగా భావిస్తున్నాము. ఈ సభ దీనిని చర్చించి, దీనిపై తగుచర్యలు ప్రభుత్వం తీసుకోవాలని ఆదేశించవలసిందిగా కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను.

Chairman Sir, I beg to move:

"That this House recommends to the Government to take urgent steps for free supply of seeds and fertilizers for alternative crops in the State in view of the delayed monsoon."

MR.CHAIRMAN: Non-Official resolution moved.

## 2009 -2010 సంవత్సరమునకు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్ ) పై సాధారణ చర్చ (కొనసాగింపు)

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ బడ్జెటు సందర్భంగా మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ బడ్జెట్ కేటాయింపులను పరిశీలించితే మనకు రోశయ్యగారు ప్రవేశపెట్టిన దాంట్లో దాదాపు 6, 7 పేజీలు ఆర్థికమాంద్యం, వనరుల సమీకరణలో ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆవిధంగా ఆందోళన వ్యక్తంచేస్తూనే రూ.1,03,485.33 కోట్ల బడ్జెటును ప్రవేశపెట్టారు. 2008-09లో రూ. 1,00,570 కోట్ల బడ్జెటును ప్రవేశపెట్టారు. రివైజ్డ్‌లో రూ.90,936 కోట్లకు ఆదాయాన్ని త గ్గించారు. పోయిన సంవత్సరం వర్షాలు బాగుండి, అన్నిరంగాలలో ప్రగతి సాధించిన సంవత్సరంలోనే సుమారు రూ.

10 వేల కోట్లు బడ్జెటు నుండి తగ్గించడం అనేది జరిగింది. అన్నీ మంచిగా ఉన్నపుడే అలాంటి పరిస్థితి ఉంటే, వర్షాలు లేవు, రైతాంగం, వ్యవసాయ కూలీలు తీవ్రమైన ఆందోళనతో వున్నారు. ఆర్థికమాంద్యం చాలా తీవ్రంగా ఉంది. ఈ పరిస్థితిలో బడ్జెటు రూ.1,03,485.33 కోట్లని చెప్పారు. ఇది ఎట్లా సాధ్యం అనేది మేధావులు అనేకరకాలుగా అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు, పేపర్లలో వస్తున్నది. ఆచరణకు, ఈ అంకెలకు చాలా వ్యత్యాసం ఉంది. అదేవిధంగా రోశయ్యగారు చెప్పిన అంశాల్లో మనకున్న ఆదాయం, కేంద్రప్రభుత్వం మీద వచ్చే ఆదాయం, పన్నులేని (పన్నేతర) ఆదాయం ప్రపంచబ్యాంకు నుండి అప్పులు తెచ్చే ఆదాయం, మద్యం మీద ఆదాయం, కేంద్రప్రభుత్వం మీద ఆధారపడే విధంగా, అప్పులమీద ఆధారపడేవిధంగా ఈ బడ్జెటును రూపొందించడం జరిగింది. ఈ బడ్జెటు వాస్తవాలకు దూరంగా ఉందని నాకున్న అభిప్రాయం. ఈ కేటాయింపులు మనం పరిశీలించితే ఎక్కువగా పెద్దవాళ్లకు ఉపయోగపడేవిధంగా ఉంది. సంక్షేమానికి, పేదలకు ఉపయోగపడే పద్దులలో కోత విధించడం జరిగింది. ఏ రకంగా ఎనలైజ్ చేసినా కూడా ఈ బడ్జెటు పెద్దలకు ఉపయోగపడుతుంది కానీ పేదలకు ఇది వ్యతిరేకంగా ఉందని నేను అభిప్రాయపడుతున్నాను. బడ్జెటులో ప్రస్తావించిన అనేక అంశాల వివరాలకు వెళ్లడంలేదు. సారాంశం మాత్రమే తమదృష్టికి తెస్తున్నాను. ముఖ్యంగా గత సంవత్సరం ఈ మద్యం మీద రూ.4800 కోట్ల ఆదాయం చూపించారు. ఈ బడ్జెటులో రూ. 6260 కోట్లు పెంచాము అనేది జరిగింది. రూ.1460 కోట్లు అదనంగా / ఎక్కువగా మద్యంపైన ఆదాయం ఈ ప్రభుత్వం ఆశిస్తున్నది. ప్రభుత్వం ఒకవైపు నుండి మద్యపాన నిషేధాన్ని అంచెలంచెలుగా చేస్తామని చెబుతున్నారు. కాని ఆచరణలో ఈ సంవత్సరం రూ.1400 కోట్లు అదనంగా మద్యం మీద ఆదాయాన్ని రాబట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. బెల్టుషాపులు మరింతగా పెంచడం, మద్యం మీద అదనపు సుంకాలు వేయడం ద్వారా సాధ్యం అవుతుంది. ఇది పేదలకు వ్యతిరేకం, మద్యాన్ని ఎంకరేజ్ చేయడం తప్ప మరొకటి కాదు. ఇందులో ప్రధానంగా వ్యవసాయానికి సంబంధించి చూస్తే ఈ సంవత్సరం కరువు ఇప్పటికే తీవ్రంగా ఉంది. ఇప్పుడే అనధికార తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టడం జరిగింది. వర్షపాతం చాలా తక్కువగా ఉండడం వలన రైతాంగం తీవ్రమైన ఆందోళనతో వున్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వ కేటాయింపులు పరిశీలించితే చాలా తక్కువగా ఉన్నాయి. పోయిన సంవత్సరం రూ.2925 కోట్లు కేటాయించితే, ఈసారి రూ.1440 కోట్లు మాత్రమే కేటాయించారు. వ్యవసాయ రంగానికి సుమారు రూ.1400 కోట్లు బడ్జెటులో తక్కువ కేటాయించారు. ఒకవైపు కరువు, మరొకవైపు బడ్జటులో కోత. వ్యవసాయాభివద్ధి ఏవిధంగా సాధ్యమవుతుంది? 2008-09 లో 2.27 శాతానికి వ్యవసాయ వృద్ధిరేటు పడిపోయింది. క్రమంగా పడిపోతున్నది. ఈ స్థితిలో మనం వ్యవసాయరంగానికి తక్కువ బడ్జెటు కేటాయించితే ఉపయోగకరంగా ఉంటుందా? దురదృష్టవశాత్తు తగ్గించడం జరిగింది. ఇది నష్టమని నేను అభిప్రాయపడుతున్నాను. అసలు వ్యవసాయరంగాన్ని అన్నిరకాలుగా ఆదుకోడానికి బదులు కంపెనీ వ్యవసాయం అనేది ప్రభుత్వం వ్యూహాత్మకంగా ప్రజలముందుకు తెచ్చింది. చెప్పడం చాలా మృదువుగా ఉంది. రైతులందరూ అంగీకరించితే ఉంటుందని గౌరవ ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. రైతులకు ఇది స్లోపాయిజన్‌లాగా ఉంటుంది. చిన్నకమతాలకు క్రమక్రమంగా అవకాశం లేకుండా పోయే పరిస్థితి ఉంటుందని అభిప్రాయపడుతున్నాను. కంపెని వ్యవసాయం, సహకార రంగానికి సంబంధించిన వ్యవసాయం, ఇది క్రమంగా చిన్న రైతులను లేకుండా చేసేవిధంగా ఈ పద్ధతి ఉంది.

మ. 12.10

ఉదాహరణకు 2005-06 సంవత్సరానికి లెక్క తీసుకుంటే, 5 ఎకరాల లోపు భూమి వుండే రైతులు 85 శాతం మంది వున్నారు. వారి చేతులలో 48 శాతం భూమి వుంది. అలాగే 10 ఎకరాల కంటే ఎక్కువగా భూమి వున్న వారు 5 శాతం మంది వుంటే, వారి చేతులలో 26 శాతం భూమి వుంది. ఈ స్థితిలో సహకార రంగంలో

వ్యవసాయం వుంటుందా ? చిన్న రైతుల పరిస్థితి ఏమిటి ? చిన్న రైతులకు సంబంధించిన భూమి ఒకసారి సహకార రంగానికి పోతే ఇక ఆ భూమి అతనికి రాదు. భూమి ధర కట్టి షేర్లు పెడతారు కాబట్టి వద్దని అనుకుంటే పైసలు వస్తాయి కాని, భూమి రాదు. అందుకని మన రైతాంగం ఈ విధానాన్ని అంగీకరించరు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : భూమి ఇవ్వడానికి అంగీకరించకపోతే సమస్యే లేదు కదా. ఇది కేవలం వాలంటరీ . వారు అంగీకరిస్తేనే ఈ ఇనీషియేటివ్ వుంటుంది. రాష్ట్రంలో ఇరవై వేల గ్రామాలు వున్నాయి. ఏ గ్రామస్తులూ ముందుకు రాకపోతే ఈ ఇనీషియేటివ్ వుండదు. ఇది పూర్తిగా వాలంటరీ. ఇది పూర్తిగా ఎకానమీస్ ఆఫ్ స్కేల్. చిన్న చిన్న కమతాల వల్ల ప్రొడక్టివిటీ పెరగడం లేదు, ప్రొడక్షన్ పెరగడం లేదు. చాలా దేశాల కంటే, మన దేశంలో ప్రొడక్షన్, ప్రొడక్టివిటీ తక్కువ వుంది, ఖర్చులు ఎక్కువ అవుతున్నాయి.

వ్యవసాయమంటే కేవలం వ్యవసాయం ఒక్కటే కాదు. వ్యవసాయంతోపాటు పాడి పంటలు, పశువులు, ఇవే కాకుండా కోళ్లు, గొర్రెలు పెంపకం వంటి అనుబంధ రంగాలు వున్నాయి. వాల్యూ యాడిషన్స్ వంటి ప్యాకేజింగ్, వేర్‌హౌజింగ్, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ అన్నీ కలిపి వుంటాయి. దీని ఉద్దేశ్యం ఏమిటంటే, ఉదాహరణకు ఒక గ్రామంలో సుమారు ఒక 1000 ఎకరాల పొలం వుందనుకోండి. నేను పేపర్ యాడ్‌లో కూడా ఈ ఉదాహరణ చెప్పాను. ఆ భూమిని వారు వాలంటరీగా కోపరేటివ్ సొసైటీకి ఇవ్వడానికి సిద్ధపడితేనే ఆ భూమి యొక్క విలువను లెక్కలోకి తీసుకుంటాము.

ఉదాహరణకు యావరేజ్‌న భూమి విలువ ఎకరం రూ.2 లక్షలు వుందని అనుకుందాం. కొంచెం ఎక్కువ వుండవచ్చు, తక్కువ వుండవచ్చు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన ల్యాండ్ అక్విజిషన్‌లో కన్‌సెంట్ అవార్డ్స్ వున్నాయి కదా. అటువంటి లెక్క దామాషా ప్రకారం సొసైటీలో షేర్లు తీసుకుంటారు. ఆ గ్రామంలో 1000 ఎకరాల ల్యాండ్ వుంటే, ఎకరం రూ.2 లక్షల చొప్పున మొత్తం విలువ 20 కోట్ల రూపాయలు వుంటే, ఆ 20 కోట్ల రూపాయలు రైతులకు సంబంధించిన షేర్ క్యాపిటల్ అవుతుంది. దానికి ఈక్వలెంట్‌గా రూ.20 కోట్ల షేర్ క్యాపిటల్ గవర్నమెంట్ ఇస్తుంది. ఈ విధంగా సీడ్ క్యాపిటల్ కాని, షేర్ క్యాపిటల్ కాని గవర్నమెంటు ఇస్తే, దానికి మూడింతలు బ్యాంకుల నుంచి తీసుకురావచ్చు.

ఈ రూ.40 కోట్లకు మూడింతలు అంటే రూ.120 కోట్లను బ్యాంకుల నుంచి తీసుకుని రావచ్చు. మొత్తం రూ.160 కోట్లతో మొత్తం గ్రామంలో ఎన్ని కార్యక్రమాలు చేయవచ్చునో ఆలోచించండి. పౌల్ట్రీస్, ఫిషరీస్ వంటివి అనేకం చేయవచ్చును. నా ఉద్దేశ్యం ఏమిటంటే, ఈవాళ 500 మంది ఆ గ్రామంలో పని చేస్తూ వుంటే, ఆ గ్రామంలో 1000 ఎకరాలు వుంటే, ఎకరానికి రూ.20000 ఆదాయం వస్తూంటే, ఆ గ్రామం మొత్తానికి రూ.2 కోట్ల మొత్తం ఆదాయం వస్తుంది. ఇవన్నీ ఓవర్‌నైట్ వర్కవుట్ కావు, 4, 5 సంవత్సరాలు పడుతుంది. రేపు ఈ సిస్టమ్స్ అన్నీ వర్కవుట్ అయితే, వాల్యూ యాడిషన్స్ జరిగితే, ఇప్పుడు ఒక్క వ్యవసాయం మీద 500 మంది పని చేస్తున్న వారు రేపు 100 మంది మాత్రమే వ్యవసాయం మీద పని చేస్తారు, మిగిలిన 400 మంది అలైడ్ యాక్టివిటీస్‌లోకి పోతారు.

వ్యవసాయం అంటే ఏదో పంట వేసి పండించడమొక్కటే కాదు. మనం ఇందాక అనుకున్నట్లుగా ఎకరానికి రూ.20000 చొప్పున ఆదాయం వచ్చినపుడు, దాని విలువ రూ.2 లక్షలు సుమారుగా వున్నపుడు, 1000 ఎకరాల విలువ సుమారు రూ.20 కోట్లు వున్నపుడు, ప్రభుత్వం రూ.20 కోట్లు ఇచ్చినపుడు, బ్యాంకులు మరొక మూడు

రెట్లు చొప్పున రూ.120 కోట్లు ఇచ్చినపుడు, దాని మీద 10, 15 శాతం చొప్పున కనీసం రిటర్న్ వస్తుంది కదా ? ఆ గ్రామంలో ఈ రోజు వచ్చే రూ.2 కోట్ల ఆదాయం ఆ రోజున రూ.15, 20 కోట్లకు చేరుకుంటే, ప్రతి సంవత్సరం ఆ విధంగా ఆదాయం వస్తుంటే, దానిని పంచుకునేది ఆ గ్రామస్తులే కదా.

ఇది టోటల్‌గా వాలంటరీ కాన్‌సెప్ట్, బలవంతం ఇందులో లేనే లేదు. వరంగల్ జిల్లాకు చెందిన రఘునాథపల్లి మండలంలో ఎవరో ఈ పద్ధతిలో వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారని నేను పేపర్లో చూసాను. మేము ఎక్కువ ఇనీషియేటివ్ తీసుకుని, మీ గ్రామం వారు రండి, మీ గ్రామం వారు రండని చెప్పడం లేదు. మేము పైలట్ స్కేల్ బేస్ మీద చేస్తున్నాము.

ఒక్కొక్క జిల్లాకు రెండు గ్రామాలు చొప్పున తీసుకోవాలని అనుకుంటున్నారు. ఆ విధంగా జిల్లాకు రెండు గ్రామాలైనా కాని, ఈ 5 సంవత్సరాలకూ గవర్నమెంటు నుంచి రూ.1000 కోట్లు పెట్టాల్సి వస్తుంది. బ్యాంకుల నుంచి మరొక 5, 6 వేల కోట్ల రూపాయలు తీసుకుంటారు. పెద్దఎత్తున గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి చేస్తున్నాము. ఇదంతా టోటల్‌గా ట్రాన్స్‌పరెంట్‌గా జరుగుతుంది, ఏ విధమైన వత్తిళ్లు లేవు. అల్టిమేట్‌గా ఆ గ్రామస్తులకు సంబంధించిన సొసైటీయే ఇది. ఆ గ్రామస్తులు తప్ప వేరే వారు రావడానికి అవకాశమే లేదు. ఆ గ్రామస్తులు వారి షేర్ క్యాపిటల్స్ ప్రకారం మేనేజ్‌మెంట్ కమిటీలను ఎలక్ట్ చేసుకుంటారు.

(ప్రతిపక్షాల నుంచి అంతారాయం)

కుప్పం ప్రాజక్టు కొంత ఏరియాలో ఇజ్రాయిల్ కల్టివేషన్, ఇజ్రాయిల్ డ్రిప్ ఇరిగేషన్ వరకు మాత్రమే చేసారు. ఇంత ఎకానమీస్ ఆఫ్ స్కేల్ జరగలేదు. ఇది కంప్లీట్ స్కేల్. రైట్ ఫ్రమ్ సీడ్ టు మార్కెటింగ్. బోలెడన్ని అదర్ యాక్టివిటీస్ కూడా ఇందులో వున్నాయి.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు (అసెంబ్లి) : ఒక చిన్న సబ్మిషన్ సర్. ముఖ్యమంత్రి గారి కాన్‌సెప్ట్ బాగానే వుంది కాని, స్కూల్ ఆఫ్ థాట్‌లో ఫిలాసఫీని అర్ధం చేసుకుంటే, పిక్చర్ మాకు కనిపిస్తోంది. ఇంట్రడక్షన్ పార్ట్‌లోనే చెప్పారు, టాటా బిర్లాలను కాదు మనం చూడాల్సింది, పేద ప్రజలు, కష్టజీవులను చూడాలని చెప్పారు. అది మంచిది. మా అభిప్రాయం ఏమిటంటే, మా అభిప్రాయమే కాదు, మీరు కూడా రైతుల ప్రయోజనాలను కాపాడాలి కాబట్టి, చిన్న కమతాల వల్ల ప్రొడక్టివిటీ లేదనే కాన్‌సెప్ట్‌తో బయలుదేరుతున్నారు.

ఒక పేదవాడు ఇది నాది అనే భావనతో కష్టపడి పనిచేస్తాడు. తెల్లవారు జామున లేచి పశువులకు మేత వేస్తాడు. నాదీ అనే భావన లేకపోతే అది వేరుగా వుంటుంది. సోవియట్ యూనియన్ కొలాప్స్ అయిపోయిన తరువాత అక్కడ ఏమి జరిగింది? మనకంటే వారు సైంటిఫిక్‌గా, టెక్నలాజికల్‌గా చాలా అడ్వాన్స్‌గా వున్నారు. మరి అటువంటప్పుడు వారు ఎందుకు ఫెయిల్ అయ్యారు? తెల్లవారు జామున లేచి మేత వేసే వారు లేరు. ఎడ్లు అన్నీ తొక్కేస్తే దాని మీదే మేత వేయవలసి వస్తుంది. డ్యూటీకి ఉదయం 8, 9 గంటలకు వస్తాడు. అల్టిమేట్‌గా ప్రొడక్టివిటీ తగ్గిపోతుంది.

మన దేశంలో అంత మెట్యూర్డ్ వ్యవస్థ ఇంకా రాలేదు. చీఫ్ మినిస్టర్ గారు ప్రొడక్టివిటీ పెంచడానికి, తన బాధ్యతలను చక్కగా నిర్వర్తించడానికి ప్రయత్నిస్తున్నారు. మన దేశంలో వున్న పరిస్థితులు, మన రాజకీయాలు,

ఇతర అంశాలు అందుకు అనుకూలంగా వున్నాయా అనేది మనం ఆలోచించాలి. చిన్న రైతుకు అల్టిమేట్‌గా యాజమాన్యపు హక్కు తీసివేసిన తరువాత వారికి కావాలనుకుంటే అటాచ్‌మెంట్ లేకుండా పోతోంది. దయచేసి ఆ క్లాజ్ లేకుండా ఏమైనా పరిశీలన చేయండి.

మ. 12.20

మేము నిజంగా హృదయపూర్వకంగా హర్షిస్తున్నాము. పరిస్థితిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేద్దాము. Let us have a full fledged discussion. దాని తరువాత నిర్ధారణకి రావచ్చు. త్వరపడి మేము పెట్టము అంటే కాదు. తేడా ఉంటుందని మా విజ్ఞప్తి.

(అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములుః ముఖ్యమంత్రిగారి ఇష్టం . మన అనుభవాన్ని బట్టి సాధ్యం కాదని మా అభిప్రాయము. (గొంతును సవరించుకుంటూ ఉండగా)

మిస్టర్ ఛైర్మన్ః సెషన్ టైమ్‌లో కొంచెం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలి. సెషన్‌కి ముందు రెస్ట్ తీసుకొని వస్తే, బాగా మాట్లాడడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములుః ఇంతకు ముందు చెప్పిన విషయం, మన అనుభవాన్నిబట్టి సాధ్యం కాదు. మాకు ఉన్న అభిప్రాయాన్నిబట్టి చెబుతున్నాము. అన్ని విధాలుగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. విద్యుత్‌కి సంబంధించిన అంశం. విద్యుత్‌కి రూ.6,040 కోట్లు కేటాయించారు. ఇది ఏ మూలకూ సరిపోదు. లెక్కలు వేసినట్లయితే రూ.10,936 కోట్లు విద్యుత్ రంగానికి అవసరం. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నికల సందర్భంగా 7 గంటల నుండి 9 గంటల వరకూ విద్యుత్‌ని ఇస్తామన్నారు. ఆ రెండు గంటలకు సంబంధించి రూ.1,000 కోట్లు పెంచారు. ఇప్పటికే విద్యుత్ పంపిణీ సంస్థలు అప్పుల్లో ఉన్నాయనే సమాచారం ఉంది. ఈ కేటాయింపులు పెంచకపోతే 9 గంటల కరెంట్ ఇవ్వడంఅన్నా డిమాండ్‌కి అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని చేయడం సాధ్యం కాదు. ఇది భవిష్యత్తులో విద్యుత్ రంగం మీద విపరీతమైన ప్రభావం పడే అవకాశం ఉంది. కాబట్టి ఈ కేటాయింపులు సరిగ్గా లేవు. వ్యవసాయ పంపుసెట్లు పెరుగుతున్నాయి. డిమాండ్ కూడా సగానికి సగం పెరిగింది. ఈ స్థితిలో ఈ రంగానికి తగిన కేటాయింపులు లేవు.

పంటల భీమా పథకానికి సంబంధించి చెప్పాలంటే, రైతులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలి. పంటల భీమా పథకం చాలా ముఖ్యమైనది. బడ్జెట్‌లో మాత్రం తగ్గించడం జరిగింది. దీని వల్ల రైతాంగానికి నష్టం. భీమా అమలు సాధ్యం కాదు. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఇందిర ప్రభ పథకం పెట్టింది, బీడు భూములను సాగు తేవడానికి. మన బీడుభూములు మరింత పెరుగుతున్నాయి. 13వ ఫైనాన్స్ కమీషన్ చెప్పింది ఏమిటంటే, 1 కోటి ఎకరాల బీడు భూములు పెరిగాయని నివేదిక ఉందన్నారు. బీడు భూములు లేకుండా చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తూ ఉంటే, ఇవి పెరుగుతూ ఉన్నాయి. దీనికి గల కారణాలేమిటి? ఈ విషయంలో తగిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. భూ పంపిణీకి సంబంధించిన అంశాలు గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాలలో చెప్పారు. ఇప్పటికి 6 లక్షల ఎకరాలు 4 విడతలుగా పంపిణీ చేశారు. 6 లక్షల ఎకరాలు పంచడం మంచిదే. కానీ కోనేరు రంగారావుగారు చెప్పిన దానిలో రెండున్నర లక్షల ఎకరాల

భూములు ఈ రోజు భూస్వామి ఆధీనంలో ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకొని పంచాలని కోనేరు రంగారావుగారి కమీషన్ రిపోర్ట్‌లో ఉంది. పంచిన దాని వరకూ సంతోషం. మిగతా పంపిణీ కార్య క్రమం కొనసాగించాలి. గిరిజను లకు సంబంధించిన భూములు పంపిణీ చేస్తున్నారు. ఈ భూములు పంపిణీ చేయడానికి తగిన చర్యలు తీసుకోవా లని తమరి ద్వారా కోరుతున్నాను. దేవాలయాల భూములకు సంబంధించిన అంశం ఉంది. దేవాలయ భూములు ఈ రోజుకూ భూస్వాముల స్వాధీనంలో ఉన్నాయి. పేదల చేతుల్లోకన్నా భూస్వాముల చేతుల్లో ఉన్నాయని కోనేరు రంగారావుగారి కమీషన్ చెప్పింది. ఈ పేదలకు సంబంధించిన భూములు మార్కెట్ రేటుకన్నా తక్కువ రేటుకు వారికే ఇవ్వడం మంచిది. కానీ ప్రభుత్వం వేలం వేస్తున్న పరిస్థితి ఉంది. 40,50 సంవత్సరాల నుండి కౌలుకు ఉన్న రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ సందర్భంగా కౌలుదారులకు న్యాయం జరిగే చర్యలు తీసుకోవాలని కోరు తున్నాను.

ఇక జలయజ్ఞానికి సంబంధించిన అంశం చెప్పదలచుకున్నాను. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట దీనికి వేసింది. ఇబ్బంది ఏమిటంటే, ప్రాధాన్యతాక్రమాన్ని మెయిన్‌టైన్ చేయడం లేదని మాకు మొదటి నుండి ఉన్న అభిప్రాయం. ఇదివరకూ చెప్పాము. ఇప్పుడూ చెబుతున్నాము. ఈసారయినా, ఉన్న రూ.17,8000 కోట్లయినా, ప్రాధాన్యతాక్ర మంలో కేటాయించి అమలుచేస్తే మనకు సత్వరమే ప్రాజెక్ట్‌లు పూర్తి అవుతాయి. నీటిపారుదలకి ఉపయోగపడే పరిస్థితి ఉంది. కానీ బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం అందుకు అనుగుణంగా లేదు. తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన ప్రాజెక్టులు ఎన్నికల ముందు శంఖుస్థాపన చేశారు. కేటాయింపులు చూస్తే, ఉదాహరణకి ప్రాణహిత చేవెళ్లకి రూ.38,500 కోట్లు కావాలి. అయితే, రూ.580 కోట్లు ఇచ్చారు. పత్రికలలో చూసింది చెప్పాను. అవునో, కాదో తెలియదు. పత్రికలు ఏమి చెబుతున్నాయంటే, ఉన్నటువంటి ప్లాన్, పర్యవేక్షణ చూడమంటున్నాయి. అసలు పనులకు పోవద్దని మౌఖికంగా ప్రభుత్వం ఆదేశించడం జరిగింది. ఈ విధంగా రూ.40,000 కోట్ల ప్రాజెక్ట్‌కి రూ.600 కోట్లు కేటాయిస్తే ఎన్ని సంవత్సరాలకు తెలంగాణా ప్రాజెక్టులు పూర్తి అవుతాయి? ఇప్పటికయినా ప్రాధా న్యతాక్రమాన్ని అమలుచేయండి. తగిన విధంగా ప్రాజెక్టులు పూర్తి చేస్తారని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

ఇక పరిశ్రమల విషయంలో ఎస్ఇజడ్.,ల పేరుతో భూములు ఇచ్చాము. కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చాము. ఎన్నో వసతులు ఇచ్చాము. ఎన్ని కంపెనీలు వచ్చాయి, ఎంత మందికి ఉద్యోగావకాశాలు వచ్చాయి? బడ్జెట్‌లో ఆ ప్రస్తావన లేదు. ఈ అంశం అంటే ప్రాజక్టులకు సంబంధించిన భూమి ఫ్యాక్టరీ యాజమాన్యాలు తీసుకొన్నప్పుడు సకాలంలో ఫ్యాక్టరీలు వస్తున్నాయా లేదా, ఎంత మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాము? ఈ విషయాన్ని పరిగ ణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

ఎస్‌సి.,ఎస్‌టి., బిసి, మైనారిటీలకు సంబంధించి కోతలు పెట్టారు. గత బడ్జెట్‌కన్నా ఈ బడ్జెట్‌లో తక్కువ కేటాయించారు. ముఖ్యమైన మరొక విషయం. నేను అంకెలవరకూ పోవడం లేదు. బడ్జెట్‌లో అన్నీ ఉన్నాయి. సమయాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నాను. వీటికి సంబంధించి కేటాయింపులు అన్యాయంగా ఉన్నాయి. నిన్న చెంగల్‌రాయుడుగారు చెప్పారు. రజకుల ఫెడరేషన్‌కి గత సంవత్సరం రూ. 1.00 కోటి ఇచ్చారు. ఈ సంవత్సరం రూ.12.50 లక్షలుమాత్రమే ఎలా ఇచ్చారు? వారు ఉద్యోగాలు అడగడం లేదు. ఇస్త్రీ పెట్టెలు, దోభీ ఘాట్స్ మాత్రమే అడిగారు.

మ. 12.30

రజకులు ఉద్యోగాలేమీ అడగటం లేదు. మరే వరాలు అడగటం లేదు. ఒక్కొక్క ధోబీ ఘాట్ నిర్మాణానికి దాదాపు రూ.4.5 లక్షలు ఖర్చు అవుతుంటే బడ్జెట్‌లో రూ.12.50 లక్షలు మాత్రమే కేటాయించడమేమిటి అధ్యక్షా ? నాయీబ్రాహ్మణ ఫెడరేషన్‌కు గత సంవత్సరం బడ్జెట్‌లో రూ.50 లక్షలు కేటాయిస్తే ఈ సంవత్సరం రూ.12.50 లక్షలు మాత్రమే కేటాయించారు. తిరుమలలో భక్తులిచ్చిన వెంట్రుకలను అమ్మడం ద్వారా దేవస్థానానికి సంవత్సరానికి దాదాపు రూ.200 నుండి 300 కోట్లు వరకు ఆదాయం వస్తుంటే మాకు కేటాయించేది రూ.12 లక్షల నుండి 15 లక్షలు మాత్రమే, ఇదేమి ధర్మమని, ఆ సొమ్ములో సగం అన్నా ఇవ్వండని నాయీబ్రాహ్మణుల ఫెడరేషన్ అడుగుతుంది. నాయిబ్రాహ్మణుల విషయంలో ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదని ఈ సందర్భంగా అడుగుచున్నాను. వడ్డెర ఫెడరేషన్‌కు గత సంవత్సరం బడ్జెట్‌లో రూ. 50 లక్షలు కేటాయిస్తే ఈ సంవత్సరం రూ. 12.50 మాత్రమే కే టాయించారు. చేనేత కార్మికులకు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో రూ.312 కోట్లు కేటాయించడం జరిగింది. చాలా సంతోషించదగ్గ విషయమే కాని ఇప్పటి వరకు దీని గురించి విధివిధానాలు జారీచేయలేదు. జీ.వో. రాలేదు. దీని మీద స్పష్టత లేకపోవడం వల్ల చేనేత కార్మికులు తీవ్రమైన ఆందోళనకు గురి అవుతున్నారు. చేనేత సహకార సంఘాలకు, చేనేత కార్మికులకు లింక్ పెట్టడం ద్వారా ఈ పథకం అమలు జరగకుండా ఉండే ప్రయత్నం జరుగుతోంది. వాస్తవానికి, సహకార సంఘాలు దివాళ తీయడానికి ప్రభుత్వ విధానాలే కారణమని మనవి చేస్తున్నాను. చేనేత సహకార సంఘాలకు ఆప్కో నుండి సకాలంలో డబ్బు రాదు. ఆ సంఘాలకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు సకాలంలో విడుదల చేయరు. ఈ విధంగా సకాలంలో సంఘాలకు డబ్బు రాకపోవడం వల్ల వడ్డీలకు వడ్డీలు పెరిగి మొత్తానికే దివాళ తీశాయి. బోగస్ సంఘాలుంటే విచారణ జరిపి కట్టడి చేయండి. వాస్తవంగా ప్రభుత్వ విధానాల ఫలితంగా ఆప్కో తగిన సమయంలో డబ్బులు చెల్లించకపోవడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. కాబట్టి ఆ స్కీమ్‌ను తక్షణమే అమలు పరచడానకి తగిన ప్రయత్నం చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

మత్స్య కార్మికుల సహకార సంఘాలకు కూడా గత సంవత్సరం బడ్జెట్‌లో రూ.70 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం రూ. 32 కోట్లు మాత్రమే కేటాయించారు. గొర్రెల కాపరుల సంఘాలకు రూ. 426 కోట్లు గత సంవత్సరం బడ్జెట్‌లో కేటాయిస్తే ఈసారి రూ.200 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. ఈ విధంగా వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం అందచేసే నిధులలో కోత విధించారు. పరిస్థితి ఈ విధంగా ఉంటే తీవ్ర నష్టం జరిగే ప్రమాదముంది.

అధ్యక్షా, విద్యకు, వైద్యానికి ఉన్నంతలో నిధులు కేటాయించడమనేది జరిగింది. ఫీజుల రీఇంబర్స్‌మెంట్‌కు సంబంధించిన విషయంలో చాలా లోపాలు ఉన్నాయి. వాటిని అధ్యయనం చేసి లోప రహితంగా చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

వైద్యానికి సంబంధించి, ఆరోగ్యశ్రీ పథకం వల్ల ప్రజలకు ఉపయోగపడుతున్న మాట వాస్తవమే కాని దానిలో ఉన్న లోపాల గురించి గౌరవ సభ్యులు చాలా సార్లు ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. కార్పోరేట్ హాస్పటల్స్ వాళ్లు చాలా సందర్భాలలో ప్రభుత్వం నుండి డబ్బులు సకాలంలో రావని, మరేవో కారణాలతో చాలా మందిని అడ్మిట్ చేసుకోవడం లేదు. వెనుకకు పంపిస్తున్నారు. వాళ్లందరు మరల గాంధీ ఆసుపత్రికో, ఉస్మానియా ఆసుపత్రికో నిమ్స్‌కో వెళ్లడం జరుగుతోంది. నిమ్స్ కన్నా ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులు బెటర్‌గా ఉన్నాయి. నిమ్స్‌లో రాజీవ్

ఆరోగ్యశ్రీ అంత సంతృప్తికరంగా లేదు. కాబట్టి, సమగ్రమైన అధ్యయనం చేసి ప్రజలందరికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

MR CHAIRMAN: You are pleading the case of the Corporator.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, అలాంటి సూచనలు గతంలో చేశాం. ప్రభుత్వ అసుపత్రుల విషయంలో మార్పు రావడం లేదు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రభుత్వ అసుపత్రులకు అప్పచెప్పితే తగిన విధంగా లాభం చేకూరే అవకాశం ఉంది. కార్పోరేట్ ఆసుపత్రుల వాళ్లు ప్రభుత్వం నుండి సకాలంలో బిల్లులు శాంక్షన్ కావనుకుంటే పేషంట్లను అడ్మిట్ చేసుకోవడం లేదు.

అదే విధంగా, ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి వస్తే బడ్జెట్‌లో చాలా దారుణంగా తగ్గించారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 1800 కోట్లు మాత్రమే కేటాయించారు. లక్ష్యం ఎక్కువగా ఉంది. బడ్జెట్ తక్కువగా ఉంది. దీనిలో కూడా అవినీతి, అక్రమాలు అనేకం జరుగుతున్నాయి కాబట్టి వాటిని సరిచేసి తగినంత బడ్జెట్ కేటాయించడం ద్వారా అనుకొన్న సమయానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నిత్యావసువుల ధరల విషయంలో నిన్నటి రోజున గౌ. సభ్యులు శ్రీ పాలడగు వెంక ట్రారావు గారు మాట్లాడుతూ చాలా దారుణంగా ఉందన్నారు. ధరల విషయంలో మరొక రోజు ప్రత్యేక చర్చ ఉన్నది కాబట్టి దీని మీద ఎక్కువగా మాట్లాడదలచుకోలేదు. ఫ్యూచర్ ట్రేడింగ్ విధానం, అక్రమ నిల్వలు పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శాంతి భద్రతల విషయానికి వస్తే అవి అంత సంతృప్తికరంగా లేవు. ఇటీవల కాలంలో మహిళలపైన అత్యాచారాలు, హత్యలు ఎక్కువ అవుతున్నాయి. గౌ. శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు హోమ్ మినిస్టర్ అయినందున రాష్ట్రంలోని మహిళలకు న్యాయం జరుగుతుందనుకొన్నారు. న్యాయం జరగాలని కోరుకోవడం కూడా సహజం. కాని దురదృష్టం ఏమిటంటే, ఇటీవల కాలంలో మహిళలకు సంబంధించి 9 సంఘటనలు జరిగాయి. అవి" మరల మహిళపై యాసిడ్ దాడి, గొంతు కోసిన ఉన్మాది, చార్మినార్ పై నుండి యువతిని క్రిందకు నెట్టివేసిన కీచకుడు, రక్షక భటులే భక్షక భటులైన వేళ, అమ్మకానికి పసికందు, చిన్నారిపై అత్యాచారం, గర్భిణీపై గ్యాంగ్ రేప్, యువతిని మోసం చేసిన సబ్-ఇన్‌స్పెక్టర్" మొదలైనవి జరిగాయి కాబట్టి శాంతి భద్రతల విషయంలో ఇంకా పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

MR CHAIRMAN: You are not winding-up Sitaramulu garu.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, బడ్జెట్ మీద మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఇది చాలా పెద్ద బడ్జెట్. బహుశా గతంలోను, ఈసారి కూడా వరుసగా రెండు సార్లు ఇంత పెద్ద బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌కే దక్కుతుంది. మన వార్షిక తలసరి ఆదాయం కూడా రూ.39590 లకు పెరిగింది. ఇది, జాతీయ తలసరి ఆదాయం రూ. 37490 ల కంటె ఎక్కువగా ఉంది. కాని, అదే సందర్భంలో ఇంత పెద్ద ఆదాయాన్ని ఎలా సమీకరించుకోగలమన్నది మన ముందున్న ప్రశ్న. ఈ సందర్భంగా అహ్లూవాలియా గారు అన్నట్లు "ఆర్థిక

రంగంలో అభివృద్ధి, నమ్మకం అనేది కొబ్బరి చెట్టు లాగా చాలా నెమ్మదిగా పెరుగుతుంది. కాని దాని మీద నమ్మకం పోవడం, పతనం కావడం మాత్రం కొబ్బరికాయ లాగా చాలా వేగంగా కిందకు పడిపోతుంది". ఆ రూపంగా చూచినట్లయితే ఏ రంగాల్లో కూడా అనుకున్నంత అభివృద్ధి జరగడం లేదు. వ్యవసాయ రంగం అభివృద్ధి రేటు చాలా పడిపోయింది. అలాగే, రిజిస్ట్రేషన్ల నుండి వచ్చే ఆదాయం, పన్నేతర ఆదాయం కూడా చాలా పడిపోయింది. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నాటికి ఇప్పటికి పోల్చి చూసినా ఆదాయంలో చాలా తేడా కనబడుతోంది. మొదటి రెండు నెలలలో వచ్చిన ఆదాయం, మనం అంచనా వేసిన ఆదాయంతో పోల్చి చూసినా కూడా చాలా పెద్ద ఎత్తున తేడాలు కనిపిస్తున్న పరిస్థితులలో రోశయ్య గారు చాలా ధైర్యంగా ఇంత పెద్ద మొత్తంతో కూడిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టడాన్ని మేము నిజంగా అభినందిస్తున్నాం. అయితే, అదే సమయంలో ఇది ఎలా సాధ్యమౌతుందని కూడా అనుమానిస్తున్నాం. ఆర్థిక మాంద్యం వచ్చిన కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఏమి చేయాలనే చర్చ జరుగుతోంది. మనం ఒక ఆర్థిక రంగాన్ని నమూనాగా ఎంచుకున్నాం. కాని ఈ నమూనాలో ఉన్న మంచి చెడుల గురించి మాట్లాడుకోవడానికి ఆర్థిక మాంద్యం మనకు ఒక పెద్ద అవకాశాన్ని ఇచ్చింది. దీనికి పరిష్కారంగా కీన్స్ చాలా వ్యంగంగా గోతులు తవ్వండి, గోతులు పూడ్చండని అంటారు. అంటే, ప్రజలకు ఏదో ఒక పనిని కల్పించి ఆ పనికి తగ్గ ఉపాధిని ఇవ్వడం ద్వారా వాళ్ల కొనుగోలు శక్తిని పెంచుకోవడానికి అవకాశం ఇస్తే తప్ప లాభం చేకూరదనేది ఆయన ఉద్దేశ్యం. అలాగే, ఉపాధి రంగాన్ని పెద్ద ఎత్తున విస్తరింపచేయాలి. ఆదాయ వనరులను, ఆస్తులను పెద్ద ఎత్తున పెంచాలి. ప్రజలకు కావలసిన కనీస అవసరాల కల్పనలో ప్రభుత్వం పెద్ద ఎత్తున జోక్యం కల్పించుకోవాలనేది ఆర్థిక మాంద్యం మనకు నేర్పినటువంటి పాఠాలు. దీనికి అనుగుణంగా, అట్టడుగున ఉన్న ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏమి చేయాలనేది సమస్య. సంపద పెరిగితే దానంతట అదే అభివృద్ధి పెరుగుతుందనేది వాస్తవం కాదనే విషయం ఆర్థిక మాంద్యం తరువాత మనకు చాలా స్పష్టంగా అర్థమైంది. ప్రపంచంలో ప్రఖ్యాతి గాంచిన 10 మంది బిలినియర్లలో 4 గురు భారతదేశంలోనే ఉన్నారు. 4 గురు ఉన్నంత మాత్రానా మనమేమి శ్రీలంక కంటె హెచ్‌డిఐ లో ముందుగా లేము. హెచ్‌డిఐ లో మనం ప్రపంచంలో 132 వ ర్యాంకులో ఉంటే శ్రీలంక 104 వ ర్యాంకులో ఉంది. ఈ మధ్య కాలంలో ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం 75 శాతం భారతీయులు పేదలేనని పేర్కొనడం జరిగింది. అందువల్ల గాల్‌బ్రైత్ చెప్పినట్లుగా "Horse and Crow economy" మనకు సరిపోదు. ఇది ఆయన కొంత సెటైరిక్‌గా చెప్పాడు. అశ్వ వాయు ఆర్థిక వ్యవస్థ పద్దతి మనకు సరిపోదు. గుర్రానికి ఎక్కువ మేత పెడితే ఆటోమేటిక్‌గా కాకి కూడా తింటుంది. అది విసర్జించిన సందర్భంలో ఆ రూపంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ చలామణి కాదు అనేది తేలింది.

మ.12.40

శ్రీ అమర్త్యసేన్ కూడా భారతదేశానికి సంబంధించి అండర్ మెజరబుల్ అచ్యుమెంట్స్ గురించి చెప్పడం జరిగింది. ది హిందు వార్తాపత్రికలో ఈ మధ్యన ఆంధ్రదేశంలో చెంచుల గురించి ఒక కథనం వచ్చింది. నాలుగు రోజులపాటు ఎవరికీ తెలియకుండా ఆ అడవులలోకి వెళ్లి నేను చూచి రావడం జరిగింది. ఈ రోజు ఆంధ్రదేశంలో ఉన్న సామాజిక వర్గాలన్నీ పెరుగుతున్నాయి కానీ తగ్గడం లేదు. కానీ, 41 వేలు ఉన్న చెంచులజనాభా మాత్రం నశించిపోయే పరిస్థితి ఉంది. ఇది చాలా బాధాకరమైన పరిస్థితి. నేను అక్కడ ఉన్న హెల్త్ ఆఫీసర్లతో మాట్లాడిన తరువాత చాలా దిగ్భ్రాంతికి లోనయ్యాను. వాళ్లకు సారాయి తాగడం తప్ప అన్నం తినే అలవాటు లేకపోవడం వల్ల సంతానోత్పత్తి శక్తి కూడా పడిపోయి వారి జనాభా తగ్గిపోతోంది. మనమేదన్నా వారికి చెయ్యాలనిపించినప్పుడు అన్నం పెడితే చాలనిపించింది. నీళ్లు తిండి తప్ప వాళ్లేమీ అడగడం లేదు. అక్కడఉపాధిహామీ పథకం అమలవడంలేదు. 108 సర్వీసులు వారికి చేరే విధానం లేదు. 30కిలోమీటర్ల దూరంలో వాళ్ల నివాసాలు ఉన్నాయి. వారు చాలా దయనీయ స్థితిలో ఉన్నారు కాబట్టి చెంచులకు సంబంధించి ఒక ప్రత్యేక

పాకేజీని బడ్జెట్‌లో ప్రకటిస్తే బాగుంటుంది. గవర్నరుగారు ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించినప్పుడు ఒక మాటన్నారు - " మాట్లాడని, మాటల్లో చెప్పలేని వారి తరఫున నిజమైన ప్రాతినిధ్యం వహించే బాధ్యత మన మీద ఉంది. " చెంచులు మాట్లాడలేని వాళ్లు, మాటల్లో చెప్పలేని వారు. వారి గురించి పట్టించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ రోజు పిల్లల చదువుకు సంబంధించి చాలా ఆశ్చర్యకరంగా ఉంది. పేద పిల్లలు చదువుకోసం పడే తపన, వారిలో పోటీపడే తత్త్వం చూస్తే వారి యొక్క తపన మీద ఎడ్యుకేషన్ ఆధారపడి ఉన్నది. సంక్షేమ హాస్టళ్లకు మమ్మల్ని వెళ్లి చూసి రమ్మన్నారు ఒక్కసారి వెళ్లి చూస్తే మళ్లీ వెళ్లాలంటే భయమేస్తోంది. ఎందుకంటే గతంలో చెప్పినవి ఎంతవరకు చేశారని వాళ్లు అడిగితే మేమేం సమాధానం చెప్పాలి? రూ. 2250 కోట్ల నుండి రూ. 1580కోట్లకు ఎస్సీ సంక్షేమానికి కేటాయించిన నిధులు తగ్గిపోయాయి. ఎనిమిది లక్షలమంది పిల్లలు హాస్టళ్లలో గురుకుల పాఠశాలల్లో చదువుతున్నారు. వాళ్ల చదువు మీద, వాళ్ల తిండి గురించి అభివృద్ధి గురించి ఎంత ఎక్కువ ఖర్చుపెడితే దేశాభివృద్ధికి అంత మేలు చేసినవారం అవుతాము. దురదృష్టవశాత్తు మనం 20,25కోట్లకు మించి హాస్టల్ భవనాలు కట్టడానికి నిధులు కేటాయించలేకపోయాం. ప్రజాప్రతినిధులుగా ఎలా వాళ్ల దగ్గరకు వెళ్లి ముఖం చూపించుకోగలం? పబ్లిక్, ప్రైవేటు పార్టిసిపేషన్‌తో పెద్ద పెద్ద భవంతులు కడతామంటున్నారు. వాటిని మేము స్వాగతిస్తాము, మాకేమీ అభ్యంతరం లేదు. ఆ రూపంలో సమీకృత హాస్టళ్లు తీసుకువస్తే, ఇటువంటి వాటిని ప్రోత్సహిస్తే ఈ ఆర్థిక మాంద్యం కాలంలో కొంత ఊరట కలుగుతుంది. గురుకులాల విషయానికి వస్తే ఈ మధ్య తిరుపతిలో నేను ఒక అధ్యయనం చేశాను. మోనోపలీ సంస్థగా పేరొందిన నారాయణ విద్యా సంస్థలలో ఇంటర్మీడియట్‌లో వాళ్ల సంస్థలన్నీ కలిపితే 64% మాత్రమే రిజల్టు వచ్చింది. అదే ప్రభుత్వ గురుకులాలలో92% రిజల్ట్స్ రావడం జరిగింది. ఇది ఎంత గొప్ప విషయం. గురుకులాల నుండి 12 మంది ఐఐటిలకు ఎంపిక కావడం జరిగింది. మన గురుకుల పాఠశాలలు అంత అద్భుతంగా పని చేస్తున్నాయి. దయచేసి వాటిని మరింత స్ట్రెంగ్తెన్ చేస్తే క్రింది సెక్షన్ పైకి రావడానికి అవకాశముంటుంది. గురుకులాలలోరు.650కోట్లు నిధులతో 5వ తరగతినుండి ఇంటర్మీడియట్ వరకు పెట్టడం ద్వారా పిల్లల సంఖ్యను మరింత పెంచి, అభివృద్ధి చేద్దామని మనం గతంలో అనుకున్నాం . ఈ బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేదని మా బాధ .

రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టిన తరువాత స్కూళ్లల్లో పిల్లల అడ్మిషన్లు, హాజరు కూడా పెద్ద ఎత్తున పెరగడం జరిగింది. ఇది చాలా మంచి పథకం కానీ ఈ రోజు ఆ పథకం క్రింద వాళ్లకు రు.3లకు భోజనమంటే ఒక గుడ్డు ఖరీదు మూడు రూపాయలు ఉంటోంది. ఇక వాళ్లు ఏరకంగా తింటారు? మధ్యాహ్న భోజన పథకం కేవలం అన్నం పెట్టేదేకాదు, పిల్లలకు పౌష్టికాహారం ఇచ్చేది. ఈ విషయంలో మనకు ఆదర్శం తమిళనాడు రాష్ట్రం.

ఆరోగ్యవిషయంలో భారతదేశ సగటుతో పోలిస్తేఈనాడు మనరాష్ట్రం ఎక్కడ ఉంది? ఐఎమ్ఆర్ రేటు 53. కానీ ఎన్ఆర్‌హెచ్ఎమ్ లెక్క చెబుతున్నది వెయ్యిమందికి 25 మాత్రమే ప్రసవ సమయంలో చనిపోవాలని ఒక లక్ష్యమైతే మన దగ్గర 53మంది చనిపోతున్నారు. ఎన్ఆర్‌హెచ్ఎం లక్ష్యం 2010 కి 95 ఉండాలి. రాష్ట్రంలో ఆసుపత్రి ప్రసవాలు 64% వాస్తవమా కాదా? బిడ్డ మూడు సంవత్సరాలలోపే మెదడు పెరుగుతుంది, తరువాత శరీరం పెరుగుతున్నదనేది వాస్తవం. కానీ ఆంధ్రదేశంలో 37 శాతం మంది పిల్లలు బరువు తక్కువగాఉంటున్నారనేది వాస్తవమా? కాదా? బడికి రాకముందు ఆంధ్రదేశంలో పౌష్టికాహారం లోపంతో 54 శాతం మంది ఉన్నారనేది వాస్తవం. రక్త హీనతతో బాధపడే పిల్లల సంఖ్య 79 శాతం ఉన్నది. దీనికి ప్రధాన కారణం హెల్త్ విషయంలో పబ్లిక్

ఎక్స్‌పెండిచర్ పెరగకపోవడం. అమెరికా లాంటి దేశాలలో కూడా పబ్లిక్ ఎక్స్‌పెండిచర్ 6.9 శాతముంటే ప్రైవేట్ ఎక్స్‌పెండిచర్ 8.5 శాతం. కానీ ఇండియాలో పబ్లిక్ ఎక్స్‌పెండిచర్ 0.9 శాతముంటే ప్రైవేట్ ఎక్స్‌పెండిచర్ 4.1 ఉంది. దీని పై మనం శ్రద్ధ చూపించవలసిన అవసరం ఉంది.

ఉపాధిహామీ పథకం బాగా అమలు చేసిన చిత్తూరు జిల్లాకు నేను ప్రత్యక్షంగా వెళ్లి చూడడం జరిగింది. అక్కడ సి.ఎల్.డి.పి.ని, ఉపాధిహామీ పథకాన్ని రెండింటిని కలిపి ల్యాండ్ డెవలప్ చేసి స్వంత ఆస్తులు వాళ్లకు అందే విధంగా వరస పెట్టి ముగ్గురు కలెక్టర్లు కూడా బ్రహ్మాండంగా పనిచేశారు. వాటి అభివృద్ధికి సంబంధించి ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపులలో చాలా తక్కువ ఉంది. ఈ విధంగా చేస్తే అట్టడుగు వర్గం పైకి రావడమనేది సాధ్యం కాదు.

ఎడ్యుకేషన్ రంగంలో మనం చాలా వెనుక ఉన్నాము. మన దగ్గర ఒకటోతరగతి చదువుతున్నపిల్లలు పదవతరగతికి వచ్చేసరికి 64 శాతం డ్రాపవుట్ అవుతున్నారు. ఈ 36 శాతం మంది పిల్లలకే కదా మనం ఏం చేసినా దక్కేది. ప్లస్‌టూ ని తీసుకువచ్చి హైస్కూల్స్‌లో పెట్టారు. అందువల్ల చాలామంది పిల్లలు ప్లస్ టూకి కంటిన్యూ అవుతారు. ఇది చాలా మంచి పరిణామం. మంచి ప్రయత్నం. 'సక్సెస్" స్కూల్స్ అన్నారు, కోటి రూపాయలు ఇస్తామన్నారు. ఈ మధ్యన హైస్కూల్స్‌లో టీచర్లను అపాయింట్ చేసుకున్నారు.

మ. 12.50

కానీ ఆ రూపంలో మన హైస్కూల్స్ అభివృద్ధి చెందకపోతే ఎట్లా? సక్సెస్ స్కూల్స్ అన్నారు, నిధులు కోటి రూపాయల వంతున ఇస్తామని అన్నారు, అద్భుతంగా అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. మేము కూడా ఆశపెట్టుకున్నాం. రాష్ట్రంలో ప్రభుత్వం ఈ మధ్యన ఉపాధ్యాయులను విపరీతంగా నియమించారు. అనంతపురం జిల్లాలోని మదనపల్లెను ఈమధ్యన నేను సందర్శించాను. అక్కడ ఒక స్కూల్‌కు వెళితే, అందులో 84 మంది ఉపాధ్యాయులు వున్నారు. అసలు చెప్పాలంటే ఒక మండలంలో కూడా అంత మంది ఉపాధ్యాయులుండరు. అంత మంది ఉపాధ్యాయుల నియామకాన్ని చూసి స్కూల్‌కు వెళ్లిన మా కళ్లు బైర్లు కమ్మినాయి. నిజంగా ఇది జరిగిందా అనేటటువంటి అద్భుతంగా వుంది. మాకే అనుమానం కల్గింది. ఆ విషయంలో నూటికి నూరు పాళ్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. ప్రత్యేకించి వ్యక్తిగతంగా నాకు చాలా సంతోషం కల్గినది. ఈరోజు ఏ హైస్కూల్‌కు వెళ్లినా ఉపాధ్యాయులు వున్నారు.

(సభలో ట్రెజరీ వైపు సభ్యుల నుండి చప్పట్లు వినిపించాయి.)

కానీ, మా రోజుల్లో టీచర్ల కొరత విషయంలో ఎంతో బాధపడ్డాం. మాకు సంబంధించిన నెల్లూరు జిల్లాలో గత పదహేనేళ్ల నుంచి జిల్లా మొత్తంలోని 74 హైస్కూళ్లల్లో లెక్కల సబ్జెక్టుకు సంబంధించిన ఉపాధ్యాయుడు లేకుండానే కాలం గడచిపోయింది. ఆ రకంగా గత ప్రభుత్వాలు హైస్కూళ్ల విషయంలో వ్యవహారించి దాదాపు ప్రభుత్వ పాఠశాలను దివాళా తీయించేటటువంటి పరిస్థితికి తీసుకువచ్చాయి. కానీ, ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు ఒక టర్మ్ అయిపోయే చివరి దశలోనైనా సరే రాష్ట్రం మొత్తం స్కూళ్లల్లో అద్భుతంగా ఉపాధ్యాయులను నియమించడమనేటటువంటిది జరిగింది. ఈ విషయంలో మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని మరొకసారి మనసారా అభినందిస్తున్నాం. కానీ ఆ ఉపాధ్యాయులకు స్థాయి పెరగడం ఎట్లా? విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో చదువు రావడం ఎట్లా? ఆ ట్రాన్‌సెషన్ ఎలా జరుగుతుంది. ఆ సక్సెస్ స్కూళ్లకు

మీరు ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టారు. ఆరవ తరగతి మరియు ఏడవ తరగతి వచ్చేసింది. తరగతులు వచ్చినప్పుడు అందుకు సంబంధించి రెండు తరగతి గదులు కావాలి కదా. లేకపోయినట్లైతే ఏమిజరుగుతోందంటే, ఒకే తరగతి గదిలో ఇంగ్లీష్, తెలుగు మీడియంలకు సంబంధించిన విద్యార్థులను ఒకేచోట కూర్చోబెట్టి ఒకే ఉపాధ్యాయుడు తెలుగు మీడియంలో విద్యను బోధించి ఇంగ్లీష్ మీడియంలో సర్దుకోండని చెప్పేటటువంటి పరిస్థితి వస్తోంది. అందువల్ల విద్యార్థులకు చాలా ఇబ్బంది కల్గుతోందనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి మీద్వారా తీసుకువస్తూ, నేను మళ్లీ మరొకసారి చివరగా ప్రభుత్వం దృష్టికి దయవుంచి తీసుకువచ్చేదేమిటంటే, రాష్ట్రంలోని చెంచులు చాలా అద్భుతమైనటువంటి జాతి. బహుశా, భారత దేశంలో మరీ ముఖ్యంగా ఆంధ్ర దేశంలో తెలుగు మాట్లాడుతున్నటువంటి జాతి కూడా అదే. వాళ్లు చాలా గర్వంగా చెప్పుకుంటుంటారు ఏమిటంటే, '' చెంచులక్ష్మి మా ఆడపడచు, యాదగిరి లక్ష్మి నరసింహస్వామి మా అల్లుడు అని చెప్పి గొప్ప, గొప్పగా చెప్పుకుంటున్నారే తప్ప ఆ జాతి, జాతి అంతకంతకు అంతరించిపోయేటటువంటి పరిస్థితి కల్గుతున్నది, కనబడుతున్నది కాబట్టి, ఈ సంవత్సరం బడ్జెట్ ప్రసంగంలో ఒక అవకాశంగా ఆ అంశాన్ని తీసుకుని నేను సభలో ప్రస్తావించడం జరుగుతోంది. దానికి సంబంధించి ఏదైనా వారి కోసం ఒక పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ బడ్జెట్ ప్రకారం, మీరు కోరుకుంటున్న విధంగా నిధులు వచ్చి, మీరు కోరుకున్న విధంగా నిధులను ఖర్చు పెట్టి, మీరు కోరుకున్న విధంగా అభివృద్ధి చెందాలని ఆశిస్తూనే, ఆ అభివృద్ధి ఒక్కటే అభివృద్ధి అనేటటువంటి వైపుననే కాకుండా మిగతా వాటిపైన (చెందాలని) కూడా దృష్టి పెట్టి, చూసుకుని ముఖ్యంగా విద్య, వైద్య, ఆరోగ్య మరియు ఉపాధి రంగాల్లో అభివృద్ధి సాధించే విధంగా ఆ రంగాల్లోని క్రింది సెక్షన్లు పైకి వచ్చేవిధంగా, వాటిని దృష్టిలో పెట్టుకుని కూడా ప్రభుత్వం అవసరమైన మార్పులు తీసుకువస్తుందని, తీసుకువచ్చి అమలుపరుస్తుందని నేను ఆశిస్తూ, బడ్జెట్‌పై ప్రసంగించే అవకాశం నాకు కల్పించినందుకు మీకు సభాముఖంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నా ఈ బడ్జెట్ ప్రసంగాన్ని ముగిస్తూ, శెలవు తీసుకుంటున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: బాలసుబ్రమణ్యంగారు మీరు సభలో బడ్జెట్‌పై బాగా ప్రసంగించారు.

శ్రీ గిడుగు రుద్రరాజు: బాలసుబ్రమణ్యం గారు, మిమ్మల్ని గౌరవ ముఖ్యమంత్రి గారు అభినందిస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్: బాలసుబ్రమణ్యంగారు మీకు గౌరవ ముఖ్యమంత్రి గారి వద్ద నుండి కాంప్లిమెంట్స్. Hon'ble Chief Minister's compliments to you in the House.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం: థ్యాంక్యు సార్.

శ్రీ వి. వసంత కుమార్: సార్, గౌరవ సభ్యులు చాలా కీలకమైనటువంటి అంశాన్ని ప్రస్తావించారు. ప్రత్యేకించి చెంచుల విషయాన్ని. నిజంగా గౌరవ సభ్యున్ని ఈ సందర్భంగా అభినందిస్తున్నాం. అంతరించిపోతున్నటువంటి ఒక జాతి గురించి, సభ్యుడు చెప్పాడు, 41,000 మంది అని. సుమారుగా రాష్ట్రంలో పదివేల చెంచుల కుటుంబాలు వున్నాయి. ప్రత్యేకించి నల్లమల ఫారెస్టు ప్రాంతంలో చెంచు జాతి అనేది కనుమరుగవుతున్నదనే విషయాన్ని ప్రభుత్వం గమనించి, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా వారికి ప్రత్యేకంగా ఒక ప్యాకేజీని టేకప్ చేయడం జరిగింది. వీరి కోసం వంద రోజులు అనే క్యాప్ రిమూవ్ చేస్తూ, వారు ఎంత కాలం పనిచేస్తామంటే అంత కాలం కూడా పనికల్పిస్తామని, రోజుకు వంద రూపాయల చొప్పున వేతనం ఇస్తామని వారికి చెప్పడం జరిగింది. అందు నిమిత్తమై ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక టీమ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. Already a

Special Team is constituted for them. వారితో చర్చిస్తున్నారు. కానీ, విషయమేమిటంటే, చెంచులు వాళ్ల అలవాటు ప్రకారం వాళ్లు చెప్పేదేమిటంటే, '' మమ్మల్ని ముప్పై రోజులు మీరు పనిచేయమంటే మేము పని చేయం, మా అలవాటు ప్రకారం నెలకు పది రోజులు మాత్రమే పని చేస్తాం, మిగిలిన ఇరవై రోజులు మేము అడవుల్లోకి వెళ్లి, జిగురు తదితర కార్యక్రమాలను చేసుకుంటాము"నే విధంగా వారు ప్రభుత్వానికి షరతులు పెట్టారు. సరే వారు చెప్పిన విధంగానే నెలకు కనీసం పది రోజులు పనిచేసినప్పటికి, వారికి ఆ పనిచేసిన పదిరోజులకు ప్రత్యేకించి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల వంతున నగదు వచ్చేవిధంగా ప్యాకేజిని అమలులోకి తీసుకువచ్చి, ప్రతి వారం రూ.250/-ల ప్రకారం ప్రతి చెంచుకు చెల్లించే విధంగా ఇప్పటికే ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. ఇప్పటికి వున్నటువంటి పది వేల చెంచు కుటుంబాల జీవితాలు బాగు పడేలా ప్రభుత్వం చర్యలు ప్రత్యేక ప్యాకే జి ద్వారా తీసుకున్నదని సభకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు ప్రస్తావించినట్టుగా ప్రభుత్వం వారిపై శ్రద్ధకనబరచడంలేదని చెప్పడం సబబు కాదు. మరొక విషయం, let me straighten the record, కమ్యూనిటి ల్యాండ్ డెవెలప్‌మెంట్ ప్రోగ్రామ్ గురించి కూడా సభ్యులు ప్రస్తావించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలో బాగా అమలు జరిగింది. కానీ, ఈ సంవత్సరపు బడ్జెట్‌లో నిధులు తక్కువగా కేటాయించారని వారు ప్రస్తావించడం జరిగింది. ఆ విషయంలో, మీ ద్వారా సభ దృష్టికి తెస్తూ, వారికి తెలియజేయడమేమిటంటే, ఈ సంవత్సరం, we have initiated certain conversions with various other Departments like Forest Department, Horticulture Department, Panchayat Raj Department ఇలా వివిధ శాఖలతో కన్వర్జన్స్ పెట్టి, ఏదైతే నేషనల్ హార్టికల్చర్ మిషన్ నుంచి ఫండ్స్ వస్తున్నాయో, దానితో, ఎన్ఆర్ఇజిఎస్, రూరల్ డెవెలప్‌మెంట్ ఫండ్స్‌ను, కన్వర్ట్ చేసి మీరు చెప్పినటువంటి కమ్యూనిటి ల్యాండ్ డెవెలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను ప్రభుత్వం ఇప్పటికే చేపట్టడం జరిగింది. ఆ ప్రకారంగా ఆర్.ఓ.ఎఫ్.ఆర్.లో దాదాపు పన్నెండు లక్షల ఎకరాల భూమిని ఇవాళ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు initiative తీసుకుని ట్రైబల్స్‌కు కేటాయించారు. ఆ భూముల్ని కూడా ఈ విధంగా కన్వర్ట్ చేసి, ఫారెస్ట్ డిపార్టుమెంటు ద్వారా, హార్టికల్చర్ డిపార్టుమెంటు ద్వారా వారి కొరకు అభివృద్ధి చేసేటటువంటి ప్రోగ్రామ్‌ను ప్రభుత్వం చేపట్టింది. అందులో మీకు ఏమైనా అనుమానాలు వుంటే, దయచేసి వాటిని నేరుగా సంబంధిత శాఖాధికారుల ద్వారా నివృత్తి చేసుకోవచ్చు. ఆ విషయంలో మేము ఎప్పుడైనా అనుమానాల్ని నివృత్తి చేయుట కొరకు సిద్ధంగా వుంటాం. మీరు కేవలం బడ్జెట్‌లో కేటాయించిన అంకెల్ని చూసి ప్రభుత్వం నిధులు కేటాయించలేదని ప్రభుత్వంపై అభియోగాలు మోపడం సమంజసంగా లేదని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మోహన్ రెడ్డి గారు మీరు ప్రొసీజర్‌ను మరచి పోతున్నారు. మీరు చెప్పేది ప్రసంగం చివర్లో చెబుతారు. కానీ మీరు ప్రసంగం ప్రారంభంలోనే చెబుతున్నారు.

(సభలో సభ్యుల నవ్వులు, చప్పట్లు)

శ్రీ బి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, ధన్యవాదాలు ఎందుకు చెబుతున్నానంటే, సభలో ఒక సభ్యుడు వున్నా వారికి అవకాశం దక్కుతుంది కానీ, మేం నలుగురు సభ్యులు వున్నా మాకు ప్రసంగించే అవకాశం దొరకడం లేదు.

మిస్టర్ ఛైర్మన్: వాళ్లు ఏడు మంది సభ్యులు వున్నారు తెలుసా, మీరు ముగ్గురే వున్నారు. కాని, మాట్లాడండి మోహన్ రెడ్డి గారు,

శ్రీ బి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, ఆర్థిక శాఖామంత్రిగారిగా పెద్దలు, శ్రీ కె. రోశయ్య గారు బడ్జెట్‌ను డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి ధైర్య సాహసాలపైన ఆధారపడి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని నేను పూర్తిగా వారిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం అధికారంచేపట్టాక, సమాజంలో అన్ని రకాల వర్గాలకు మేలు జరుగుతోంది.

మిస్టర్ ఛైర్మన్: మోహన్ రెడ్డి గారు, మీ ప్రసంగం పూర్తయ్యే దాకా సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు వుంటారు. నీ ప్రాబ్లమ్ అదే కదా. నేను హామీ ఇస్తున్నాను. కానివ్వండి, మాట్లాడండి.

(సభలో నవ్వులు)

శ్రీ బి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, నేను ఆ మాట మాట్లాడానా. ముఖ్యంగా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు చాలా సంతోషంగా, ఆనందంగా వుండడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. అందులో ఎటువంటి అనుమానం లేదు. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కావల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందంటే, ఏ విధంగానంటే, నోట్లో ఆహారం పెట్టి, నమిలి తినిపించేది మాత్రమే మిగిలినట్టుగా వుంది. అంటే అన్ని విధాల ప్రజలకు తిండిని నోటి దాక తీసుకుపోయే విధంగా ప్రభుత్వం చేస్తోంది.

(సభలో నవ్వులు)

అంటే, ఈటింగ్, తెలంగాణ భాషకు, ఆంధ్ర భాషకు వ్యత్యాసం వుంటుంది. అయితే, ఇక్కడ అనేక సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నదని నా భావన. ఆ విశ్వాసంతోటే డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మాట వాస్తవం. ప్రజలే కాకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పనిచేస్తూ రిటైర్‌మెంట్ అయిన వారు, అన్ని రకాల ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా ఎన్నికల్లో ఓట్లు వేసి వారిని గెలిపించారు. ఇక్కడ ఒక మార్పును మనం గమనించాలి. గతంలో స్టూడెంట్స్ యూనియన్లు ప్రభుత్వ వైఖరిపై సమ్మెలు చేయడం, ఘర్షణలకు దిగడమనేటటువంటివి జరిగేవి, కానీ, శ్రీ రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తరువాత వారిలో ఒక మార్పు వచ్చింది. అధ్యక్షా, స్టూడెంట్స్‌లో మార్పు రావడమనేది చెప్పుకోదగ్గ గొప్ప విషయం. అందుకు కారణం శ్రీ రాజశేఖరరెడ్డి గారేనని చెప్పక తప్పదు. ఎందుకంటే, స్టూడెంట్స్‌కు స్కాలర్‌షిప్పులు ఇవ్వడం, చదువుకోవడానికి పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయడం, హాస్టళ్లలో సౌకర్యాలను మెరుగుపరచడమనేవి జరుగుతున్నాయి. వారికి ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ జరుగుతోంది. ఏ రకంగా చూసినా కూడా, విద్యార్థులకు కావల్సిన విధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి, సౌకర్యాలు సమకూరుతున్నాయి. నేను గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశాను.

మ.1.00

అదేవిధంగా స్కాలర్‌షిప్పులు ఇవ్వడం, పుస్తకాలు ఉచితంగా ఇవ్వడం, హాస్టళ్ల సౌకర్యాలు మెరుగుపరచడం, ఫీజుల గురించి గానీ మరేరకంగా తీసుకున్నా గతంలో చాలామంది ముఖ్యమంత్రులను చూశాను....

(అంతరాయం)

సభలో ఒక్కొక్కసారి మాట్లాడింది మాట్లాడినట్లుగా మాట్లాడలేము. వారు దానితోనే సంతృప్తి చెందవలసిందే... ఇక ముందుకు పోలేరు. మీరు అలా హ్యాపీగా ఉంటే నాకు సంతోషమనిపిస్తుంది. కారణమేమిటంటే రాజశేఖర్‌రెడ్డిగారి పరిపాలనలో తెలుగుదేశం పార్టీ వారు కూడా సంతోషంగా ఉన్నారంటే... చాలా సంతోషం అనిపిస్తోంది.

(సభలో సభ్యులు హర్షాతిరేకంతో చప్పట్లు కొట్టారు)

బీద ప్రజలకు సంబంధించి బడ్జెటు కొంత తగ్గిందని విమర్శిస్తున్నారు. బడ్జెట్ ఖచ్చితంగా తగ్గుతుంది. ఈ దేశంలోనే కాదు ప్రపంచం అంతా ఆర్థిక మాంద్యంలో ఉండడం వలన బడ్జెట్ తగ్గుతుంది. ఈ పరిస్థితులలో ఎవరూ ఏమీ చేయలేరు. అంతేగాకుండా ముఖ్యమంత్రిగారు పేద ప్రజల పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదువుకోవాలన్న ఉద్దేశ్యంతోనే సక్సెస్ స్కూళ్లు ప్రారంభించడం జరిగింది. దానికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించవలసినటువంటి అవసరం ఉంది. ఈ స్కూళ్ళలో స్కూల్ అసిస్టెంట్ స్థాయిలో మాత్రమే ఉంటారని ప్రభుత్వం ప్రకటన చేయడం జరిగింది. అన్ని స్కూళ్ళలో స్కూల్ అసిస్టెంట్లని నియమించారు. సోదరులు చెప్పినట్లుగా ఆయా సబ్జెక్టులకు సంబంధించి చాలా పాఠశాలలో ఉపాధ్యాయులు లేరు. ఈ రాష్ట్రంలోనే కాదు, దేశంలో, ప్రపంచంలోనే ఒక సంవత్సరంలో 35 వేల ప్రమోషన్లు ఒక డిపార్టుమెంట్‌లో ఇచ్చిన చరిత్ర ఎక్కడా లేదు.

(సభలో సభ్యులు ఆనందాతిరేకంలో బల్లలు చరిచారు.)

35 వేల ప్రమోషన్లకు మేము కాంప్రమైజ్ అయ్యాము. ఏకీకృత సర్వీసుల విషయంలో కూడా అంతే జరిగింది. ఒక అడుగు వెనక్కి వేశామంటే ఫెయిలయినట్లు కాదు. పెద్ద పులి పంజా విసిరేటప్పుడు ఒక అడుగు వెనక్కి వేసిందంటే... రెండవసారి చాలా వేగంగా ముందడుగు వేస్తుంది.

(సభలో సభ్యుల నవ్వులు)

రాజశేఖర్ రెడ్డిగారు ఏకీకృత సర్వీసు రూల్సు కొంచెం లేటయినా తరువాత గ్యారంటీగా తీసుకువస్తారన్న విశ్వాసంతో ఉన్నామని చెప్పడమే నా ఉద్దేశ్యం. స్కూళ్లలో అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు ఉండడమనేది చాలా గొప్ప విషయం అని చెప్పదలచుకున్నాను. పిఇటి పండితుల విషయంలో పరిపూర్ణంగా జరగలేదు. వారిని కూడా అడ్జస్ట్ చేసి, సక్సెస్ స్కూళ్ళలో స్కూల్ అసిస్టెంట్లుగా 6,500 స్కూళ్ళలో కనుక వేసినట్లయితే ఆ స్కూళ్లు పర్మినెంట్‌గా ఒక స్థాయికి వస్తాయనే విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. డబ్బుల విషయంలో రావలసినవి ఉన్నాయి, అవి రాలేదు. 6,500 కోట్ల రూపాయలు రావాలి. ఖచ్చితంగా ఏదో ఒక రోజు వస్తాయి. దీనికి సంబంధించి స్కీమ్సు ప్లాన్ తయారు చేసి, సెకండరీ గ్రేడ్ పండితులను, పిఇటి లను తొలగించి వారిని స్కూల్ అసిస్టెంట్ స్థాయిలో నియమించడానికి ప్లాన్ తయారుచేసినట్లయితే, వారు బ్రతకడానికి వీలయ్యే అవకాశం ఉంటుంది. రెండవ విషయం సక్సెస్ స్కూళ్ళకు సంబంధించి ప్లేస్ వగైరా చూపించకపోవడం వల్ల మిక్స్‌డ్ క్లాసులు చాలా చోట్ల నడుస్తున్నాయి. అక్కడ సమస్యలుగా ఉన్నాయన్న విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎడ్యుకేషన్‌కి సంబంధించి 8,413 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఇది తక్కువ అని నేను అనడంలేదు, సమంజసంగా కేటాయించడం జరిగింది. ప్రస్తుత ఆర్థిక క్లిష్ట పరిస్థితులలో కూడా ఎడ్యుకేషన్‌ను వెనుకకు నెట్టకుండా సుమారుగా రూ. 8,000 కు పైగా బడ్జెట్‌లో కేటాయించినందుకు హర్షిస్తున్నాను.

పదిలక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు కార్మికులు పే రివిజన్ కమీషన్ ఎప్పుడు వస్తుందోనని ఆశగా ఎదురు చూస్తున్నారు. ఉద్యోగస్తులు డిఏ అడగకుండా డిమాండ్ చేయకముందే డిఏ ఇవ్వడం, పిఆర్‌సిలో భాగంగా కరువు భత్యం ఇవ్వడం ఇవన్నీ చేశారు కావున మంచి పిఆర్‌సి వస్తుందని ఉద్యోగస్థులందరూ, పదవీ విరమణ చేసిన నాలుగు లక్షల మంది ఉద్యోగులు ఎదురు చూస్తున్నారని మీ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. బడ్జెట్‌లో స్పెసిఫిక్‌గా చూపించకపోయినప్పటికీ పత్రికలలో వచ్చిన వార్తలు ఏమిటంటే తప్పకుండా చూపిస్తాము, దీనిలో ఇస్తే వేరే రకమైన అర్థం వస్తుందని, ఏది ఏమైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేపర్లో చూడడం జరిగింది. కావున పిఆర్‌సికి కూడా బడ్జెట్‌లో సముచితమైన కేటాయింపులు చేస్తే, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కూడా చాలా సంతోషంగా ఉంటుందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఉపాధ్యాయ సంఘాల సంయుక్త సమితి ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన సమావేశం జరిగింది. నేను కూడా ముఖ్యమంత్రిగారిని మీ ద్వారా తిరిగి రెవ్యూ జరిగితే బాగుంటుందని కోరడం జరిగింది. వారు కూడా దయ చూపడం జరిగింది. కొన్ని ఐటమ్స్ పైన అయినా ఉత్తర్వులు ఇస్తే, ఉపాధ్యాయ లోకం కొంత అయినా సంతోషంగా ఉంటుంది. ఎయిడెడ్ స్కూళ్లు, కాలేజీల పరిస్థితి బాగుండలేదు. డబ్బులు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు, నో ఎయిడ్ అని చెప్పి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే బాగుంటుంది. లేకపోతే నిధులు పరిపూర్ణంగా విడుదల చేయుటకు ఒక ప్రణాళిక సిద్ధం చేయవలసిందిగా కోరుతున్నాను. సుమారు50,000 ఉద్యోగాలకు పైగా డిఎస్‌సి అనౌన్స్ చేసి చూపించిన ముఖ్యమంత్రిగారి సాహసానికి ఇది నిదర్శనమని తెలియజేస్తున్నాను.

(సభలో సభ్యుల చప్పట్లు)

ముఖ్యమంత్రిగారు 1982వ సంవత్సరంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసినప్పుడు నేను స్టేట్ ప్రెసిడెంట్‌గా ఉన్నాను. ఆయన ఏదైతే అనుకుంటారో అది చేసి చూపిస్తారని తెలియజేస్తున్నాను. సమష్టి సేద్యం గురించి శ్రీ చేరుపల్లి సీతారాములు ఇష్టం లేకుండా తీసుకోమని పత్రికలలో, సమావేశాలలో అనేక సందర్భాలలో పదే పదే చెబుతున్నారు, అయినా డౌట్ పడుతూనే ఉన్నారు. బలవంతంగా పొలాలు గుంజుకోవడం లేదు, వాళ్ళ హక్కులు తీసుకోవడం లేదు, వారు సమ్మతిస్తేనే చేసి చూపిస్తామని చాలా స్పష్టంగా చెప్పడం జరిగిందన్న విషయాన్ని మేము తెలియ చేస్తున్నాము. దీనివలన బహుళార్థక ప్రయోజనాలు పొందడానికి రైతులకు చాలా అవసరాలు తీరి, లాభం కలుగుతుందనే నమ్మకం మాకు ఉందని చెబుతున్నాను. అదేవిధంగా ఆరోగ్యశ్రీ, 104, 108, వయోవృద్ధులకు పెన్షన్ స్కీములు మొదలైనవి చాలా తీసుకువచ్చి సంక్షేమ పథకాలు ఒక వైపు, అభివృద్ధి మరొక వైపు ప్రవేశపెట్టడం జరిగింది. ఆరోగ్యశ్రీకి సంబంధించి ఆసుపత్రులలో డబ్బులు బకాయిలు ఉన్నాయి ఇప్పించండని అంటున్నారు. ఆరోగ్యశ్రీకి సంబంధిచి బకాయిలు ఇవ్వకపోతే రోగులను చేర్చుకునే పరిస్థితి లేదనే విషయాన్ని కూడా మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. రిటైర్డ్ ఉద్యోగస్థులకు హెల్త్ కార్డులు మంజూరు చేయవలసినవసరం ఉంది. ముఖ్యమంత్రిగారి ఆలోచనలో కూడా ఈ విషయం ఉంది. రీఇంబర్స్‌మెంట్ కొరకు ఖర్చు పెట్టిన డబ్బులు తిరిగి సాధించడం కొరకు ఎవరైనా వెళ్ళాలంటే చాలా కష్టం, ఇబ్బందిఅవుతోంది. డబ్బులకోసం తిరుగుతుంటే చేయించుకున్న ఆపరేషన్ కుట్లు కూడా ఊడిపోతున్నాయి...

(సభలో సభ్యుల నవ్వులు)

వారు ఖర్చు పెట్టిన డబ్బు తిరిగి రావడానికి ఆఫీసుల మెట్లు ఎక్కుతూ, దిగుతూ ఉన్నారు. కావున ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు మరింత చొరవ తీసుకుని హెల్త్ కార్డులు రిటైరైన వారికి మంజూరు చేస్తే బాగుంటుందని, వారందరూ చాలా సంతోషంగా ఉంటారనే విషయాన్ని కూడా మీ ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

మ.1.10

అదే విధంగా విద్యను ప్రైమరీ, సెకండరీ మరియు ఇంటర్మీడియేట్ అనే మూడు భాగాలుగా చేశారు. అంటే ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం ఏమిటి? ఒకటవ తరగతి నుండి అయిదవ తరగతి విద్య వరకు ఒక మినిస్టర్, ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియేట్ వరకు ఒక మినిస్టర్, హయ్యర్ ఎడ్యుకేషన్‌కు మరో మినిస్టర్‌ను పెట్టారు. ఈ విధమైన విభజన కేవలం మినిస్టర్స్ వరకే పరిమితమా లేకపోతే, వేరే ఉద్దేశ్యం ఏదైనా ఉందా? ఎందుకంటే ఇప్పుడు స్కూల్ ఎడ్యుకేషన్‌ను తీసుకుని వచ్చి ఇంటర్మీడియేట్ బోర్డులో విలీనం చేస్తామంటున్నారు. ఇప్పటికే స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ అనేక సమస్యలతో సతమవుతున్నది. దాన్ని తీసుకుని వచ్చి ఇంటర్మీడియేట్ బోర్డులో కలిపితే సమస్యలు మరింత ఎక్కువవుతాయి. మరో పక్క ఇంటర్మీడియేట్ బోర్డు సిబ్బంది కూడా తాము సెపరేట్‌గా హయ్యర్ ఎడ్యుకేషన్‌లోనే ఉంటామని అంటున్నారు. నేను భారతదేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలు తిరిగాను. మన రాష్ట్రంలో ఉన్న పటిష్టమైన ఇంటర్మీడియేట్ విద్యా వ్యవస్థ వేరే ఏ రాష్ట్రంలోనూ లేదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఇంటర్మీడియేట్ హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ఉంటుందా లేకపోతే స్కూల్ ఎడ్యుకేషన్ దగ్గర ఉంటుందా అనే దానికి మాకేమి అభ్యంతరం లేదు. ఎవరి దగ్గరైనా ఉండనీయండి. కాని ఇంటర్మీడియేట్ విద్యా వ్యవస్థను మాత్రం కాపాడవలసిన అవసరం ఉందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను.

ఇక మధ్యాహ్న భోజన పథకం విషయానికి వస్తే అధ్యక్షా, పాఠశాలలకు భోజనం సరఫరా చేసిన ఏజెన్సీలు సార్ మాకు డబ్బులు ఇప్పించండి, ఇబ్బందులు పడుతున్నాము అని అంటున్నాయి. సుప్రీంకోర్టు ఆదేశించడం వల్ల మనం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పథకం వల్ల విద్యార్థుల హాజరు శాతం పెరిగిందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. అంటే పేద విద్యార్థులను ఈ పథకం ఎంతగా ఆకర్షిస్తున్నదో ఈ హాజరు శాతం బట్టే మనం తెలుసుకోవచ్చు. కాబట్టి, పెరిగిన ధరల ప్రకారం కాస్త డబ్బులు పెంచి, మంజూరు చేస్తే మధ్యాహ్న భోజన పథకం ఇంకా బాగా అమలు జరుగుతుంది. దాని వల్ల పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం మరింత బాగా పెరిగే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను....

(బెల్)

సార్, మీరు బెల్ కొట్టగానే క్రమశిక్షణ గల విద్యార్థిగా నేను నా ఉపన్యాసాన్ని ముగిస్తూ కూర్చొంటున్నాను.

శ్రీమతి సిహెచ్. గంగా భవాని (పశ్చిమగోదావరి): అధ్యక్షా, బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు.

బానిసత్వం పోయి, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ దేశం అభివృద్ధి చెందాలంటే వ్యవసాయంతోపాటు మానవ వనరులకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో మొట్ట మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ రెండు రంగాలకూ సమాన ప్రాధాన్యత కల్పించారు. అందులో భాగంగానే ఆరోజున భాక్రా-నంగల్ ప్రాజక్టును, మన దగ్గర నాగార్జునసాగర్ ప్రాజక్టును నిర్మింపచేసి, ఆనకట్టలే ఆధునిక దేవాలయాలు అనే స్ఫూర్తిని

తీసుకున్నారు. వ్యవసాయంతోపాటు, దేశం వైజ్ఞానికంగా అభివృద్ధి సాధించినపుడే నిజమైన అభివృద్ధి సాధించినట్లవుతుందనే సదుద్దేశ్యంతో ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ ఐఐటిలను స్థాపించి సాంకేతిక విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. అందుకే Father of the Nation మహాత్మా గాంధీ అయితే, Founder of the Nation మన జవహర్‌లాల్ నెహ్రూగారు అయ్యారు. అందుకే ఆయన స్ఫూర్తిని తీసుకుని మన ప్రియతమ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు ఆంధ్ర దేశం అభివృద్ధి చెందాలంటే వ్యవసాయాభివృద్ధికి కీలకమైన సాగునీరుకు కూడా ఆయన సమాన ప్రాధాన్యత కల్పించారు.

అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో నాకు అత్యంత ఇష్టమైన అంశాలు పలు ఉన్నాయి. ముఖ్యంగా వ్యవసాయం, విద్య, మహిళా సాధికారతలకు ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రాధాన్యతకు గాను సభా ముఖంగా వారిని మన:స్ఫూర్తిగా అభినందించకుండా ఉండలేకపోతున్నాను. ఎందుకంటే మనందరికీ తెలుసు. నాగరికత అనేది నదీ తీర ప్రాంతాల్లోనే అభివృద్ధి చెందుతుందని. సింధు నాగరికత కాని ఇంకొక నాగరికత కాని నదీ తీరాల్లోనే అభివృద్ధి చెందింది. ఎందుకంటే నీరు ఉన్న చోటే పచ్చదనం ఉండి, ఆ ప్రాంతమంతా సస్యశ్యామలం అవుతుంది. ఎక్కడయితే పచ్చదనం ఉంటుందో, అక్కడి ప్రజలు చాలా శాంతికాముకులుగా ఉంటూ, చక్కని జీవన విధానం కొనసాగిస్తారు. రాజశేఖర్‌రెడ్డిగారు తమ పాదయాత్రలో భాగంగా గోదావరి జిల్లాలో పర్యటిస్తున్నప్పుడు వృధాగా పోతున్న నీటిని చూసి ఇక ఏ మాత్రం సాగునీరు సాగర సంగమం కాకూడదు, మనం రక్షించుకోవాలి, ఒక్క ఎక్కరం కూడా బీడు కాకూడదు, బీడు భూమినంతా సస్యశ్యామలం చేయాలనే సదుద్దేశ్యంతో, అందరికీ ఆహార ధాన్యాలు సమృద్ధిగా అందించాలనే సదుద్దేశ్యంతో జలయజ్ఞం అనే గొప్ప కార్యక్రమాన్ని తలపెట్టారు. జలయజ్ఞం అనే పదం ఇప్పటి వరకు డిక్షనరీలో లేదు. అయితే కేవలం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారి వల్లనే ఈనాడు ఆ పదం డిక్షనరీలో చేరింది. సాధారణంగా ఎన్నో యజ్ఞాలు ఉంటాయి. కాని జలయజ్ఞం అనేది కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే అమలవుతోంది. వారు సభలో ఉన్నారు కాబట్టి వారి ముఖస్తుతి గురించి నేను మాట్లాడడం లేదు. నా మనసులోని మాటలు చెపుతున్నాను. గతంలో పువ్వాడ నాగేశ్వరరావుగారు ముఖ్యమంత్రిగారి గురించి మాట్లాడుతూ ఆయన ధైర్యాన్ని మెచ్చుకున్నారు. 81 నీటిపారుదల ప్రాజక్టుల నిర్మాణాన్ని ఒకేసారి సంకల్పించడం పట్ల ఆయన ధైర్యాన్ని మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నానని ఆయన అన్నారు. ఆ సందర్భంగా నేను అసంకల్పితంగానే where there is a will, there is a way అని అన్నాను. అలా అనాలని నేను అనుకోలేదు. కాని కేవలం యాధృచ్ఛికంగా చిత్తశుద్ధితో అన్న మాటలు అవి. ఇది పొగడ్త కాదు. ఎందుకు చెపుతున్నాను అంటే నేను గోదావరి జిల్లా అమ్మాయిని. కాటన్ దొర వల్ల ఇతర జిల్లాలు కన్నా మా ఉభయ గోదావరి జిల్లాలు వ్యవసాయపరంగా ఎంతో అభివృద్ధి చెందాయి. బాగా నాగరికత పెరిగింది. అందుకే మేమంతా ఎంతో బాగున్నాము. సంతోషంగా ఉన్నాము. ఆ విధంగానే రాష్ట్రంలో ప్రతి ఒక్క ప్రాంత ప్రజలు బాగుపడాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు ఒకేసారి 81 నీటిపారుదల ప్రాజకుల్ట నిర్మాణాన్ని చేపట్టారు. అందులో 12 పూర్తయ్యాయి. దాదాపు 21 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చింది. వారి స్వప్నం కనుక పూర్తిగా సాకారం అయితే, దాదాపు కోటి, ముప్పై ఎనిమిది లక్షల ఎకరాలు సాగులోకి వస్తుంది. దాని వల్ల రాష్ట్రం మొత్తం సమానంగా అభివృద్ధి చెందుతుంది. గత అయిదు సంవత్సరాల్లో అంటే 2004-09 సంవత్సరాల్లో ఆహార ధాన్యాల ఉత్పత్తి జాతీయ స్థాయిలో 1.9 శాతం ఉంటే, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 8.99 శాతం వృద్ధి సాధించింది. దానికి కారణం పూర్తయిన 12 ప్రాజక్టులే. వ్యవసాయ రంగం విషయానికి వస్తే, మన రాష్ట్రం ఇతర రాష్ట్రాల కంటే అగ్రగామిగా ఉంది. అంతేకాకుండా, పారిశ్రామికంగా కూడా మన రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించింది. నేను డిస్కవరీ ఛానల్ చూస్తుంటాను. పాశ్చాత్య దేశాల్లో ఆరు నెలలు మంచు గడ్డ ఉంటుంది. జంతువులకు తినడానికి ఏమీ ఉండదు. అంటే ప్రతికూల వాతావరణ పరిస్థితులుంటాయి. కాని ఇక్కడ మనకు మంచి శీతోష్ణస్థితి, మంచి వాతావరణం ఉంది. కాబట్టి పొలాలకు మంచి

సాగునీరు దొరికితే, వ్యవసాయ భూముల్లో మంచి పంటలు పండుతాయి, భవిష్యత్తులో మనకు ఆహార కొరత ఏర్పడదు. ఇక్కడ వ్యవసాయ రంగ నిపుణులు ప్రొ.రావుగారు కూడా ఉన్నారు. భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు జరగడమే కాదు, ప్రపంచ వ్యాప్తంగా తీవ్రమైన ఆహార కొరత ఏర్పడుతుంది, ఆహారం కోసం ఎన్నో అఘాయిత్యాలు జరిగే ప్రమాదం ఉంది. కాబట్టి భవిష్యత్తులో ప్రజల ఆహార అవసరాలను దృష్టిలో ఉంచుకునే మన ముఖ్యమంత్రిగారు నీటిపారుదల ప్రాజక్టులకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ, జలయజ్ఞం కార్యక్రమం చేపట్టారు. అది పూర్తయిన నాడు ఆంధ్రప్రదేశ్ ధాన్యాగారంగా మారడం వాస్తవం. ఈ ప్రయత్నంలో వారు సఫలీకృతులు కాగలరనే పరిపూర్ణమైన నమ్మకం నాకు ఉంది. నేను ఇందాకే స్టాటిస్టిక్స్ చెప్పాను. దేశానికి కావలసిన ఆహార అవసరాల్ని తీర్చడమే కాదు, ప్రపంచ దేశాలకు కూడా ఆహార పదార్థాలను సరఫరా చేసే స్థితికి మన రాష్ట్రం చేరుకుంటుంది. అందులో ఎటువంటి సందేహం లేదు.

అయితే ముఖ్యమంత్రిగారు ఒక్క వ్యవసాయ రంగానికే అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, మిగతా రంగాలను నిర్లక్ష్యం చేయలేదు. ప్రజాస్వామ్య ఫలాలు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి అందించాలనే ఉద్దేశ్యంతో మిగతా రంగాలకు కూడా సమాన ప్రాధాన్యత ఇచ్చారు. మరీ ముఖ్యంగా ఆర్థిక ఫలాలు అందినపుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని ఆయన భావించి, దానికనుగుణంగానే ఈ బడ్జెట్‌లో ఏ ఒక్క రంగాన్ని అశ్రద్ధ చేయకుండా అని రంగాలకు సముచిత ప్రాధాన్యం కల్పించారు. వ్యవసాయదారులు ఈ బడ్జెట్‌ను చూసి ఏమనుకుంటున్నారంటే -- మాకు రుణాలు ఇచ్చారు, సబ్సిడీలు ఇచ్చారు, ఇది కేవలం వ్యవసాయదారుల బడ్జెట్ అని అనుకునే విధంగా ఉందని. అదే విధంగా పావలా వడ్డీకి మహిళా గ్రూపులకు రుణాలివ్వడం, 60 సంవత్సరాలు దాటిన వృద్ధ మహిళలకు నెలకు రూ.500 చొప్పున పెన్షన్ ఇవ్వడం, వికలాంగులకు పెన్షన్ ఇవ్వడం చూసి, మహిళలు ఇది తమ బడ్జెట్ అని అనుకుంటున్నారు. యువత అనుకుంటున్నారు--రాజీవ్ టెక్నాలజీ మిషన్ ద్వారా మంచి క్వాలిటీ గల విద్యను అందించి, తమకు ఉద్యోగావకాశలు కల్పిస్తున్న బడ్జెట్ ఇది అని. రాష్ట్రాభివృద్ధికి కీలకపాత్ర వహించే మానవ వనరుల అభివృద్ధికి కూడా వారు సమాన ప్రాధాన్యత కల్పిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా ఇంటర్మీడియేట్ స్థాయిలోనే నానో టెక్నాలజీ విద్యను అందిస్తూ, సాంకేతిక విద్యకు కూడా పెద్ద పీట వేస్తున్నందుకు నిజంగా గౌ.ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు అభినందనీయులు.

అదే విధంగా రెండు రూ.లకు కిలో బియ్యం పథకానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ, రూ. 3500 కోట్లు కేటాయించారు.

మ. 1.20

ఒకసారి పోతనామాత్యుడు జన్మరాహిత్యం కోసం తపిస్తూ, ఏమీ చేయలేక ఉన్నపుడు రాముడు కలలోకి వచ్చి చెబుతాడు. నువ్వు నా గురించి రాయి, జన్మసాఫల్యం కలుగుతుంది అని చెబితే, అపుడు పోతన అంటాడు,

పలికెడిది భాగవతమట,
పలికించెడి వాడు రామభద్రుండట నే
పలికిన భవహరమగునట,
పలికెద వేరొండుగాథ పలుకగనేలా

జన్మసాఫల్యానికి పోతన ఆ విధంగా రాశారు . చాలా గొప్ప కవి, భక్తుడు . జన్మరాహిత్యా నికి నేను అనేది అన్నమో రామచంద్రా అని బాధపడే వ్యక్తి, ముందు శ్రీరామచంద్రుడు కూడా అన్నము రూపంలోనే వస్తాడు రామ రామ అంటే మోక్షం రాదు. ఆకలితో వున్న ఆత్మారాముడికి పట్టెడన్నం పెడితే మోక్షం వస్తుందని, జన్మసాపల్యం అవుతుందని నేను అన్వయించుకుని, ఈ నాయకుడు చేసినదానిని, ఈ బడ్జెటు చేసినదానిని ప్రజలు మెచ్చుకున్నారు, ఆశీర్వదించారు . కాబట్టి ఆ పద్యం చెప్పవలసి వచ్చింది . ఎందుకంటే ప్రతి ఒక్క జన్మ సాపల్యానికి మానవునికి .............

మిస్టర్ ఛైర్మన్ : శ్రీనాధుడు కూడా ఒక పద్యం ఆమెపై చెప్పాడు .

శ్రీమతి సిహెచ్. గంగాభవాని : మీకు కూడా ఆ పద్యం వచ్చు అధ్యక్షా, మీరు చెప్పండి .

మిస్టర్ ఛైర్మన్ : శ్రీనాధుడు పల్నాడులో పర్యటన చేస్తుంటే, అందులో ఎండాకాలం . నీరు దొరకలేదు . చేదాడు బావి అంటారు కదా, పల్నాడుబావి . అక్కడ నుండి నీళ్లు రాలేదు . ఏ ఇంటికి పోయినా నీళ్లు దొరకలేదు. అప్పుడు అన్నాడు,

‘ సిరిగల వానికి చెల్లును
తరుణులు పదియారువేలు తగపెండ్లాడన్,
తిరిపెమున కిద్దరాండ్రా
పరమేశా గంగ విడువు పార్వతి చాలున్’

శ్రీమతి సిహెచ్. గంగాభవాని : సభ చాలా ఆహ్లాదకరంగా వుంది. అందరిలో కూడా కవిహృదయం ఉంది . ఇది చాలాచక్కగా ఉంది . నిన్ననే ట్రైనింగ్ క్లాసులో మాజీస్పీకరుగారు అన్నారు . సభ గంభీరంగా, బరువుగా ఉన్నపుడు ఆహ్లాదకరమైన వాతావరణంలోకి తీసుకుని రావాలని అన్నారు . చాలా చక్కటి వాతావరణంలోకి వచ్చారు . ధన్యవాదాలు . ప్రపంచమంతా ఆర్థికమాంద్యంలో అల్లాడుతున్నా కూడా మన వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి చక్కటి నాయకత్వానికి తోడు, ఆర్థిక మంత్రివర్యులు, అపరచాణుక్యులు లాంటివారు, ఇద్దరూ చక్కగా యోచించుకుని చక్కటి బడ్జెటు, ఏ ఒక్కరికీ లోటులేకుండా ఉన్నదాంట్లో అందరికీ సర్ది చక్కగా ఈ బడ్జెటును రూపొందించారు . మహిళల పెన్షన్లకు సంబంధించి , గతంలో ఉన్న సంక్షేమ కార్యక్రమాలకు ఏ మాత్రం విఘాతం కలుగకుండా అన్నింటినీ కొనసాగించుతూ ఈ బడ్జెటును రూపొందించడం చాలా అభినందనీయం . సమాజంలో వృద్ధులు, వికలాంగులు, మైనారిటిలు, ఎస్‌సి, ఎస్‌టి, యువత తో పాటు అందరికీ కావలసిన ఆరోగ్యవంతమైన సమాజం సమకూర్చాలి . అటువంటి సమాజం కూర్చడం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా అమలుచేసిన ఈ ముఖ్యమంత్రిగారు నిజంగా అభినందనీయులు . ఆకలితో వున్నవారికి ఏవిధంగానయితే అన్నం రూపంలో భగవంతుడు కనిపిస్తాడో, యోగులకు మోక్షమే , కైవల్యమే ఎయిమ్‌గా ఉంటుంది . షికాగోలో స్వామి వివేకానంద మాట్లాడుతూ, నా దేశంలో కుక్క కూడా పస్తు ఉండకూడదు, దానికోసం నేను ఎన్ని జన్మలైనా ఎత్తుతాను అంటారు . అంటే మహాత్ముల హృదయం ఎంత విశాలంగా ఉంటుందో దీనిని బట్టి అర్థం అవుతుంది . వారు మోక్షాన్ని కూడా త్యాగం చేస్తారు . ఇంచుమించు మహాత్మాగాంధీ కూడా అలాంటి కొటేషన్ చేశారు . నాకు మోక్షంగానీ, కైవల్యం గానీ అక్కరలేదు . నా దేశంలోని ప్రజలను, పీడితులను ఆదుకోవడం నా ధ్యేయం

అంటారు. బడుగు బలహీనవర్గాలకు పీడితులకు అన్నార్తులకు అందరికీ అనుకూలమైన బడ్జెటు ఇచ్చుకుంటూ, స్వతంత్రఫలాలు అందరికీ అనుభవైకయోగ్యం కావాలని అందరూ అందుకుంటేనే ప్రజాస్వామ్యానికి నిజమైన నిర్వచనమవుతుందనే ఉద్దేశ్యంతో ఈ బడ్జెట్ ప్రవేశపెట్టారు . మహిళలకు పెద్దపీటవేసినందుకు ధన్యవాదాలు పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు, సబ్సిడీలు, గ్రామీణ మహిళలకే కాకుండా, పట్టణప్రాంతాలలోని మహిళలకు కూడా పావలా వడ్డీకే రుణాలను పంచుతున్నారు. ఆర్థికాభివృద్ధి సాధించితేనే మహిళకు సమాజంలో గౌరవం, గౌరవం ఉన్నపుడే రాజకీయంగా ఆమెకు గుర్తింపు వస్తుంది . లక్ష్మీదేవికి డబ్బు ఉంది కాబట్టే విష్ణుమూర్తి ఆమెను గుండెలలో పెట్టుకున్నాడు ఆమెకు డబ్బు లేకపోతే ఎవరూ పట్టించుకోరు . ఈ రోజు రాష్ట్రంలో వున్న ప్రతి ఆడపడుచును వారి భర్త గుండెలో పెట్టుకోవాలని మా ప్రియతమ ముఖ్యమంత్రిగారు పావలా వడ్డీకి రుణాలు ఇచ్చారు . రేపు శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం కాబట్టి లక్ష్మి గురించి చెప్పుకోవలసి వచ్చింది . కాబట్టి ఈ శ్రావణ శుక్రవారం రాష్ట్ర మహిళలందరూ, చక్కగా పసుపుకుంకాలతో, బంగారు ఆభరణాలతో తులతూగుతూ వైఎస్ గారిని అన్నదాతా సుఖీభవ, ఆడపడుచుల పాలిట ఆత్మబాంధవా సుఖీభవ అని దీవిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. నేను అతిశయోక్తి చెప్పడంలేదు . ముఖప్రీతికి కూడా మాట్లాడలేదు . నా మనోభావాలు మీకు చెప్పాను . ఈ అవకాశం నాకు కల్పించినందుకు మీ అందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .

MR.CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 10.00 a.m.

(The House then adjourned at 1.25 p.m. to meet again at 10.00 a.m., on Friday the 31st July, 2009)